Issued on 3-11-'59

Volume. IV

No. 5

13th March, 1959.
(Friday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House ...	461-466
Budget for 1959-60—Voting of Demands for Grants Demand No IV—Forest Department—Rs. 1,08,36,000 Demand No. XX—Agriculture—Rs 3,03,56,700 Demand No. XXXVIII—Capital outlay on Forests —Rs. 21,70,000 Demand No. XLI—Capital outlay on schemes of Agricultural Improvements and Research—Rs. 58,15,500 Demand No. XLVIII—Capital outlay on schemes of Government Trading—Rs 6,66,41,700 —Continued ...	467-492
Business of the House	492
Budget for 1959-60—Voting of Demands for Grants Demand No IV—Forest Department—Rs 1,08,36 000 Demand No. XX—Agriculture—Rs 3 03,56,7000 Demand No. XXXVIII—Capital outlay on Forests —Rs 21,70,000 Demand No. XLI—Capital outlay on schemes of Agricultural Improvements and Research—Rs. 58,15,500 Demand No. XLVIII—Capital outlay on schemes of Government Trading— Rs 6,66.41,700 —Passed ...	492-542
Demand No VII—Sales Tax Administration —Rs. 46,14,800 Demand No. VIII—Other Taxes and Dutes Administration—Rs. 67,94,900 Demand No. XXXIV—Miscellaneous—Rs. 1,87,38,200 Demand No. XLIX—Loans and Advances by the Government—Rs. 8,40,12,000 —Discussion not concluded ..	542-555

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES
[Part II – Proceedings other than Questions and Answers]
OFFICIAL REPORT

Forty-fourth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 13th March, 1959

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

*శ్రీ ఆర్. నారాయణరెడ్డి (బోన్‌గిర్) : ప్రశ్నలకు జవాబులు సకాలంలో రావటంలేదు. గత సంవత్సరం యిచ్చిన ప్రశ్నలకుగూడా సమాధానం రాలేదు. మన రూల్స్‌లోని 46 వ రూలు [5] యిట్లా ఉంది—

Rule 46. Notice of questions: Unless the Speaker otherwise directs, members shall give notice of their questions, starred or unstarred, 28 days before the day or date on which they want the answer. Within 5 days of the receipt of notice of question in the Assembly Office it shall be admitted and shall be forwarded to the Government and the answers obtained from the Government within 21 days thereafter."

దాదాపు జూలై మాసములో ఈ rule చేయబడింది. అది మన rules లో amend చేశారు. కాని ఇప్పటి-, మాకు తెలిసినంతవరకు, ఈ rule అమలు జరపడంలేదు. నిన్ననే ఒక సభ్యుడు మాట్లాడుతూ, దాదాపు ఒక సంవత్సరం క్రింద ఇచ్చిన ప్రశ్నకు ఈనాడు జవాబు వచ్చిందని చెప్పాడు. మీతోకూడా చాలా పర్యాయాలు దీనిని గురించి విజ్ఞప్తి చేశాము. ఇది సభ్యులయొక్క హక్కుల సమస్య. ఇది House కు సంబంధించిన సమస్యకూడా. అందుచేత

దీనిని గురించి తాము శ్రద్ధ తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. అవసరమైతే, దీని తరువాత ఎట్లా మనవి చేయవలసివస్తే అనవిచేస్తాను.

Mr. Speaker: I draw the attention of hon. the Chief Minister and the other Ministers that the position is as follows:

Number of questions pending with the departments for more than 21 days: 435.

This is against Rules. I do not know what you will suggest and what action I should take. Because it is the responsibility of the hon. Ministers to get the answers within 21 days, they have to take all the necessary steps. Here are 435 questions. Of course there may be a number of questions pending with the departments for less than 21 days. That is different. 435 questions are still pending with the departments for more than 21 days. So the Rule is more neglected than observed. It looks like that and I draw the attention of the hon. Ministers.

* ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. సంజీవరెడ్డి): 435 ప్రశ్నలు pending లో ఉన్నాయనిచెప్పారు. నిజంగా అది విచారకరమైనవిషయం. అది surprising గా లేవదీశారు కాబట్టి, నిజంగా ఎన్ని ప్రశ్నలు వచ్చినాయో కూడ చెప్పలేకుండా ఉన్నారు. ఏమైనా నా portfolio కు సంబంధించినంతవరకు ఈ మధ్యనే ఆ questions వచ్చాయి. "The material is being collected and it will be placed on the Table of the House" అని answer వాసి నా దగ్గరకు పంపిస్తే అది సరియైన answer కాదని వానిని return చేశాను. కాని, 21 రోజులలోనే పంపాలంటే, ఇక మీదట 10 రోజులలో పంపమని చెప్పుతాను. పది రోజులలోనే పంపిస్తాము. కాని ఒట్టిపంటి జవాబే వస్తుంది. It does not serve any useful purpose of the hon. Members. They will not be satisfied with such answers. జిల్లాలకు పంపించి information తెప్పించుకోవడంలో delays అవుతున్నాయి. ఇతర departments నుంచి, జిల్లాలనుంచి information తెప్పించుకోవలసి ఉన్నప్పుడు ఈ రకంగా 21 రోజులలోనే అంటే, అంతలోపల కొన్ని రావచ్చు. కొన్ని రాకపోవచ్చు. కాని ఈ rule satisfy చేసేదానికొరకు, ఈ విధమైన answers ఇవ్వమంటే ఇస్తాము. "The material is being collected and it will be placed on the Table of the House." అని చెప్పడం చాలా సులభము. ఆ విధంగా అయితే, 21 రోజులలో స్పష్టంగా పంపగలము. ఆ files పై విధమైన answers తో నా దగ్గరకు వచ్చినప్పుడు నేనే వాటిని

వెనుకకు పంపాను. "It is no answer at all Please collect statistics immediately and put up" అని వ్రాసి నేను వాటిని వెనుకకు పంపాను ఎందువల్లనంటే, ఉటువంటి answers ఎల్ల గౌరవ సభ్యులకు ఏమీ ప్రయోజనంలేదు. అయినా 21 రోజులలోనే పంపాలని గౌరవసభ్యులయొక్క desire అయితే, అదే మీ ఆజ్ఞ అయితే, ఆ విధంగానే చేస్తాము. We will certainly satisfy the rules.

But I get some answers of which I am myself not satisfied. Even then I could have answered them on the due date. But I thought I could give some information even if it is delayed by 10 or 15 days. Sir, if it is your desire and the desire of the House, hereafter we will make it a rule that what-ever is the reply, it must be put up in 15 days and I shall follow the Rule of 21 days strictly to the letter of the Law, Sir.

* శ్రీ ఆర్. నారాయణరెడ్డి : అధ్యక్షా. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ విషయం గురించి సెలవిచ్చారు. 21 రోజులలో అనే rule మీరు admit చేసినతరువాత, 21రోజులు వారికి అవకాశంఉంటుంది. Concerned offices కు పంపించి తెప్పించుకొనేందుకు ఆ 21 రోజులు చాలదనేది ముఖ్యమంత్రి గారి వాదన అనుకొంటాను కాని లోక్‌సభసభ్యుడు ప్రశ్నపంపే పదిరోజుల తరువాత చానిని అడిగే అవకాశమున్నది.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి : Let us not speak with authority about Lok Sabha I know, Sir, what it is వాళ్లు అక్కడి నుంచి States కు వ్రాసి information తెప్పించుకోవలసియుంటుంది మేము కలెక్టర్లకు వ్రాసి తెప్పించుకొన్నట్లు వాళ్లు states నుంచి తెప్పించుకోవలసియుంటుంది వాళ్ళు మిమ్మిలను అడిగితే, మేము మళ్లీ Engineers నో, మరెవరినో అడగ వలసియుంటుంది ఇదంతా పదిరోజులలో జరుగుతుంది, పదిరోజులలో answer చేస్తారంటే, I don't think it can be done అక్కడే departments లో available గా ఉన్న information అయితే, పదిరోజులలో చెప్పవచ్చు కాని

Suppose somebody asks "How many projects have been constructed? What is the amount spent on medium schemes in India?" Do you think that any Minister in Delhi can answer unless they get information from the States? They will have to write to us, we will have to write to our Engineers and the Engineers will have to pass on the information to us and we send them to Delhi. I do not know, sir, if all these things could be done in 10 days. In some cases the questions the answers for which can be got here, are being

answered immediately. We are not anxious to delay. There is no objection to our answering within time. We are anxious to answer them within time But only in certain cases where we will have to get the information from the districts, the answers are being delayed. If it is the desire of the hon. Leader of the Opposition, I am prepared to answer .

Sri R. Narayan Reddy : Sir, I have been a Member of the Parliament for five years and I have seen how questions in Lok Sabha are answered. If you want, I will quote their Rule itself, Sir.

Mr. Speaker : I know. Please sit down. My Ruling is that the hon. Ministers have to answer—let them give any answer—within 21 days. I cannot examine each and every question. If it is the hon. Ministers' personal doing, I can understand. But it is the departments' doing. The departments are accustomed to many old methods. Therefore I cannot examine each question. Instead of that, the safest thing is that the hon. Ministers may give any answer they get. Then the hon. Members will also feel and say, "What is this bad answer." Then you will take more vigourous steps. Therefore, what I want is that some answer should be given within 21 days and then you can force the departments that they have not sufficiently answered. That is better. Therefore, within 21 days let some answer be given.

Sri N. Sanjeeva Reddy : I can accept it, Sir.

* *Dr. M. Chenna Reddy (Vikarabad—General) :* Mr. Speaker, Sir, I have nothing to say about your final Ruling. But I would submit one thing. In the Rules Committee, when this time limit of 21 days was considered, we felt that it should be quite sufficient for the Government and the departments concerned to get the full information. I would not be very happy nor the House would be very happy if it would mean that as the hon. Chief Minister has tried to explain, any information would be given. I would say that full information should be given. I am afraid the position explained by the hon. Chief Minister regarding Parliament is not correct, because it is not every question that they refer to States. They are umpteen of departments where the States do not come into the picture there.

In 10 days answers are definitely supplied. I would submit through you, sir, that the answers should give specific and complete information and the departments should take note of it.

Mr. Speaker : My Ruling stands as it is. The hon. Ministers also will not feel happy if the answers are incomplete. Therefore, let us get some intimation. Then we shall get accustomed and in course of time, as hon. Dr. Chenna Reddy says we will get full answers.

Sri R. B. Ramakrishna Raju: (Vadamalpet) May I know, sir, if your office is sending the questions in five days to the Government as per Rules?

Mr. Speaker Oh, yes. I am sending them myself in two hours (Applause). I do not keep any paper with me for a long time because it is a nuisance to me.

శ్రీ ఆర్ నారాయణరెడ్డి . అధ్యక్షా, కోక్‌సభ గురించి 1, 2, విషయాలు మనవిచేస్తాను.

Mr. Speaker: Excuse me. Please sit down. We shall not go on unnecessarily into any controversial thing.

మొత్తం అందరు agree అయినాము 21 రోజులలో answar కావాలని. కాని సగం జవాబు చెప్పాలంటే మంత్రులకు ఇష్టంలేదని అంటున్నారు. అయినా వాళ్ళుకూడా ప్రయత్నం చేస్తారు వీలైనంతవరకు 21 రోజులలోనే full informations ఇవ్వడానికి. కొన్నాళ్ళకు అదంతా అలవాటైపోతుంది

The Ministers are co-operating with us They are sympathetic and the hon Chief Minister also is particular. అలే యింకా డిపార్టుమెంట్సు accustom కావాలి. వచ్చిన జవాబులు యిక్కడకు పంపిస్తుంటే అలవాటు అవుతుంది. మంత్రులుకూడా డిపార్టుమెంట్సువారిని యిలా పంపించారేమని కసురుకుంటే యింకా త్వరగా వస్తుంటాయి.

We shall look into it shortly. Let us not go into the Lok Sabha rules now.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : రెండు సంవత్సరములనుంచి యీ విషయమై ఆందోళన చేస్తూ మీకు మనవిచేస్తున్నాము. ఇంతవరకు యీ సమస్య పరిష్కారము కాలేదు. ముందయినా పరిష్కారము అవుతుందని ఆశించవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : Yes. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినది ఏమంటే చాలా వేల ప్రశ్నలలో జవాబులు రావలసినవి కొద్దిగా ఉన్నవి; అవి వారు

కూడ ఎాస్తున్నారని సమాధానమిలు వస్తున్నపని చెప్పినారు అయితే వచ్చి నంతవరకు పంపమని అడిగారు. అప్పుడు మనము చెప్పినట్లు పరిష్కారము అవుతుందని ఆశించవచ్చును నేను రూలింగ్ యిచ్చాను It stands

Mr. Speaker : I have to announce to the House the decisions of the Business Advisory Committee which met on the 12th March, 1959.

(i) There will be an evening session on the 20th March, instead of on the 13th, to discuss the General Sales Tax Bill.

(ii) The Committee also decided to have evening session on the 19th March to transact the following business :

a. Amendments to the Andhra Pradesh Regional Committee Order, 1958 to be adopted by the House on a motion to be moved by the hon. Leader of the House; and

b. Amendments given by Sri P. Narasinga Rao to the Hyderabad Gram Panchayats (Constitution and Conduct of Elections) Rules, 1958.

(iii) Regarding the point of obtaining the permission of the hon. Speaker or the hon. Chairman for execution of warrants of arrest against members of State Legislature within the precincts of the House, the Committee agreed to the suggestion of the Chairman to allow the hon. Leader of the house to draft the relevant Rule or Rules and place the same before the next meeting of the Committee.

(iv) Regarding printed forms of notices for questions (Starred, Unstarred, Short Notice), Adjournment motions, half-hour discussions, short discussions, Calling attention, amendments to Bills, Cut motions as in vogue in the Lok Sabha Secretariat to be adopted, the Committee agreed that orders might be given for printing the forms on the basis of Lok Sabha procedure.

BUDGET FOR 1959-60
VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. IV—Forest Department
Rs. 1,08,36,000

Demand No. XX—Agricultue Rs. 3,03,56,700

Demand No. XXXVIII—Capital Outlay on Forests
Rs. 21,70,000

Demand No. XLI—Capital Outlay on schemes of Agricultural Improvements and Research
Rs 58,15,500

Demand No. XLVIII—Capital Outlay on schemes of Government Trading Rs. 6,66,41,700

*శ్రీ యస్. రాజేశ్వరరావు (ములుగు): అధ్యక్షా, ఈ ఫారెస్టు డిపార్టుమెంటులోని ఉద్యోగులయొక్క లంచగొండితనంవల్ల, అటవీప్రాంతంలో ఉండే రైతుల వ్యవసాయము సరైనపైపులో జరుగుటలేదు. అనేక ఆటంకాలు కల్పిస్తుంటారు చౌకీదార్లు, పారేదార్లు, నాగలికట్టే రైతు వద్ద కుంచెడు వడ్లుపంటకు, సంవత్సరానికి 8%లు చొప్పున వాగలికి తీసుకుంటారు. ఆరైతుల వద్ద కూపులులేక రిజర్వు ఫారెస్టుకో, పట్టేదారు ఫారెస్టుకో వెళ్ళి దుంప, కోల, వస్తువులు తెచ్చుకొని వడ్డవాని యింటివద్ద పనిచేయించుకునే క్రమములో చౌకీదారు, పారేదారువచ్చి జప్తుచేస్తారు. వాటిని పది 15 రోజులు యిప్పరు. రైతులు బ్రతిమిలాడి డబ్బు ముట్టచెప్పినతరువాత అనుమతిస్తారు. ఆవిధంగా 10, 15 రోజులు పని ఆగిపోవుటవల్ల సరైనపైపులో వ్యవసాయము చేయలేక పోతున్నారు. కోయరైతులు కూలి చేసుకునేదానిలో నాల్గవవంతు ఫారెస్టు ఉద్యోగులకు పెడుతున్నారా అని అనుమానం ఉన్నది

కోయరైతులు అడవికిపోయి తేనె తెచ్చుకొన్నా, పందిరివేసుకొన్నా పన్నుకట్టాలి. వ్యవసాయపు పనిముట్లు తెచ్చుకున్నా గడ్డ, పండ్లు తెచ్చుకున్నా వారికి డబ్బు యివ్వవలసి వస్తోంది. అడవిప్రాంతంలో ప్రతినెల దొరాచేస్తే చౌకిదారు వెనకాల పది పదిహేనుమంది కావిళ్లుపేసుకొని కోళ్ళు, నులకుండలు, బియ్యం, ఎన్నోవస్తువులు మోసుకువస్తారు. చిన్నరైతులమీద ఫారెస్టు ఉద్యోగులు యీవిధంగా చాడిచేస్తుంటారు పెద్దవారు వ్యవసాయమునకుసంబంధించిన పనిముట్లు తెచ్చుకొన్నా, అడవికొట్టుకు అమ్ముకున్నా వారిని ఏమీచేయరు. ఉద్యోగమునుంచి తొలగిస్తాము అంటే వారికి భయపడి ఏమీచేయరు చిన్న చారుమాత్రం పొయ్యిలోకి కట్టెలు తెచ్చుకున్నా వారిని వదిలిపెట్టరు.

మానుకోట తాలూకాలో కోమటిపల్లె అగ్రహారము ఉన్నది. అక్కడ అగ్రహారీకులవద్ద లంబాడీరైతులు—50, 60 కుటుంబాలు 30, 40 సంవత్సర

ములక్రిందట భూములు కొన్నారు. లోటులు వేసుకొని, ఇండ్లు కట్టుకొని వేస్తున్నారు 1950 లో ఆ అగ్రహారాన్ని కొల్చారు ఆ టైములో ఈ ఫారెస్టు వారు ఆ రైతుల భూములను రిజర్వు ఫారెస్టులో కలుపుకుంటామని భయపెడితే, ఆ రేంజి ఆఫీసరుకు వారు ప్రతిసంవత్సరం మూడు నాలుగు వందలు యిచ్చుకుంటూ వస్తున్నారు. వాలుగయిదు సంవత్సరాలు యిచ్చిన తరువాత ప్రతిసంవత్సరం అడిగితే యివ్వనందున, యీ రెండు సంవత్సరాలనుంచి వాం మీద పెనాల్టులు వేశారు. ఆభూములను కలుపుకున్నట్లు ఎవిడెన్సు సృష్టించి తీసుకుంటున్నారు. రెండుమూడు సంవత్సరములనుంచి జరుగుతోంది.

పొగాకు పంటవల్ల కేంద్రానికి చాల లాభము ఉన్నది పొగాకుబారన్ను ఉన్న ప్రాంతములో కూలీ దగ్గరగాడుండక, చాలదూరముగా ఉన్నవి. దగ్గర ఉన్న పట్టా అడవులనుంచిగాని, రిజర్వు ఫారెస్టునుంచిగాని కట్టెలు తెస్తే ఎరింపి ఫారెస్టుఉద్యోగులు ఒక్క బారన్‌కు రు 200-లు సంవత్సరానికి తీసుకొంటు న్నారు. ఈడబ్బు తీసుకొన్నప్పటికీ బ్యారెన్ కాలుతున్నప్పుడు జప్తు చేసి ఉంచి నందువల్ల పొగాకు నాశనమైన ఘటనలు ఎన్నో ఉన్నవి. ఫారెస్టు ఉద్యోగులు యీవిధముగ చేయకుండా బ్యారెన్ను దగ్గరఉన్న పరియాల కూలీలనుతీసి, రైతులకు కొంత తక్కువరేటులకు కట్టెలను సప్లైచేస్తానని మీద్వారా మంత్రి గారికి తెలుపుతున్నాను.

40, 50 సంవత్సరముల క్రిందట ఏర్పాటుచేసిన ఫారెస్టు డివిజన్లు ఉన్నవి. నా నియోజక వర్గములో మూడు జిల్లాలకు సంబంధించిన డివిజన్లు ఉన్నవి. నేను రైతుల కష్టసుఖాలు రిప్రజెంట్ చేయాలంటే ఖమ్మం, వరంగల్, కరీంనగర్—మూడు జిల్లాలకు పోవాలి. కలెక్టర్లు, సూపర్‌వైజర్లు, రేంజి ఆఫీసర్లు రోజూ చేసే అన్యాయాల గురించి డివిజన్ ఆఫీసరు వద్దకు పోయి రైతులు చెప్పుకోవాలంటే 100, 120 మైళ్ళు దూరం పోవాలి. ఇప్పుడు రెవిన్యూ డివిజన్లు పెట్టారు ఆఫీసులు ఎట్లా ఉన్నవో, అట్లు ఫారెస్టు డివిజన్లు, రేంజి ఆఫీసులు మారిస్తే, చిన్నరైతులు వెళ్ళి కష్టసుఖాలు తెలుపుకొనుటకు అందుబాటులో ఉంటాయని మనవి చేస్తున్నాను.

సోషల్ సర్వీసు డిపార్టుమెంటువారు కోయలకు, వేద ప్రజానీకానికి మనిషికి నాలుగెకరాలు, ఐదెకరాలు చొప్పున పట్టా ద్వారా, ఫారెస్టు డిపార్టుమెంట్‌వారు ఆ భూమిని అడవిలో కలుపుకొంటున్నారు. రెవిన్యూ డిపార్టుమెంట్‌వారు వారివద్దనుండి ఆ భూమిపై మూలగుజారీ వసూలు చేస్తున్నారు. కాని వారికి దున్నుకోటానికి భూమి లేదు. ఆ భూమి మైసూరాలో ఉన్నది. అటు ఫారెస్టు డిపార్టుమెంట్‌వారు ఆ భూమి దున్ననివ్వరు. ఉదా హరణకు చాలంపట్టు అనే గ్రామంలో రామప్ప దేవాలయానికి సంబంధించి

భూమి ఉంది అది కోయలకు ఇచ్చారు దాని విషయంలో వాళ్ళు అనేక పర్యాయాలు మంత్రులకు ఎరఖాస్తులు ఇచ్చినప్పటికి ఇంతవరకు పరిష్కరింపబడలేదు మా తాలూకాలో ఎన్నో గ్రామాలలో కోయలకి, చెంచులకు భూమి లేకుండా అడవిలో ఆ భూమిని కలుపుకొన్నారు. వారి భూములు వారికి ఇప్పించటానికి ప్రభుత్వం వెంటనే ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. తమ పంటలు కాపాడుకొనుటకు ఎవరైనా తుపాకీ లైసెన్సులు కావాలని ఆప్లికేషన్ పెట్టుకొంటే, వారికి తుపాకీ లైసెన్సులు ఇవ్వరు. ఊరికే అడవిలో విచ్చలవిడిగా షికారు చేసుకొనేవారికి తేలిగా లైసెన్సులు దొరుకుతాయి. పెద్ద భూస్వాములకు తుపాకీ లైసెన్సులు దొరుకుతాయి. అడవిలో షికారుచేసి, జంతువులను చంపి, ఆ మాంసమును హైదరాబాదులో అమ్ముకొనేవారికి లైసెన్సులు దొరుకుతాయి కానీ పేదరైతులు తమపంటలు కాపాడుకొనుటకు తుపాకీ లైసెన్సులు అడిగితే ఇవ్వరు. పేదరైతులు అడవిలో పెద్దపులి తినిపారేసిన మాంసాన్ని తెచ్చుకొంటే, ఫారెస్టు, రెంజ్ ఆఫీసర్లు వారింటబడి "ఆ మాంసం ఎందుకు తెచ్చావ"ని బెదిరించి, వారిదగ్గరనుండి గొఱ్ఱెలు వగైరా లాగుకుపోతూ ఉన్నారు. ప్రతి సంవత్సరం కాంట్రాక్టర్లతో ఒక చెకింగ్ పార్టీ వస్తుంది. వారు పెద్దవాళ్ళ ఇళ్ళకు పోరు. పేదవాళ్లు ఎవరైనా పందిరిగుంజలు తెచ్చుకొంటేనో, చెక్కడుపప్పు తెచ్చుకొంటేనో, వాటికి పంచనామా చేస్తారు. ఒకటి రెండు సంవత్సరాల తర్వాత వాళ్ళమీద 60, 70 రూపాయలు జుల్మానా వేస్తారు. వారు తమ ఆవులను ఎద్దులను అమ్మి అడబ్బు ఇస్తే, వారివైన పంచనామా చేయరు. వారు డబ్బు ఇవ్వకపోతే పంచనామా చేస్తారు అక్కడి చౌకీదార్లు నానాటికిన్ను వసూలుచేస్తారు. వాళ్ళు లంచం తీసుకొంటారు. తరువాత పంచనామా జరిపితే వారు డబ్బు తీసుకొన్నట్లు బయటపడుతుంది. అందుకని, రెండుమూడు సంవత్సరాల తర్వాత, ఆ చౌకీదార్ ట్రాన్స్‌ఫర్ అయిన తర్వాత, దానిని పంచనామా చేస్తారు. ఆ కీపరు, రేంజ్ ఆఫీసర్ ట్రాన్స్‌ఫర్ అయిన తర్వాత, పంచనామా చేస్తారు

*శ్రీ పి. రామస్వామినాయుడు (బాలాజిపేట) : అధ్యక్షా, వ్యవసాయ శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి పద్దును సమర్థిస్తూ, ఒకటి రెండు విషయములలో తగుపాటి సూచనలు నేను చేయదలచుకొన్నాను. వ్యవసాయము చాలా ప్రాముఖ్యత వహించినదని నిన్న మంత్రిగారు తను ఉపన్యాసములో చెప్పివున్నారు. వ్యవసాయము చాలా బ్రహ్మాండమైనదని చెప్పిఉన్నారు. అసలు, ఈ వ్యవసాయశాఖకు ఎంత విత్తాన్ని వినియోగించినను చాలదని చెప్పవలసివున్నది. ఇది అపారపాఠావారమైన విషయము. ఇది అనేక శాఖోప శాఖలకు చెందిన విషయము. ప్రపంచానికి, విశేషించి మనదేశానికి ప్రాణాధార

మైనటువంటి ఆహారమునకు సంబంధించినటువంటి ఈ వ్యవసాయశాఖకు ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికి చాలదని చెప్పవలసివున్నది. ఇటులు ఇందుకు కేటాయించిన మూడుకోట్ల రూపాయల మొత్తము అత్యల్పమని నేను మనవి చేయుచున్నాను. వ్యవసాయములో జరుగుతున్న అభివృద్ధికరమైన మార్పులకు సంబంధించిన విషయాలు పల్లెలలో, మారుమూల ప్రదేశములలో గల రైతులకు సరిగా అందటలేదని నొక్కిచెప్పక తప్పదు. వ్యవసాయశాఖలో సిబ్బంది చాలా అల్పంగా ఉన్నది. ఉన్నటువంటి అవకాశములను బట్టి ఉన్నటువంటి పరిమితమైన అవధులలో సిబ్బందిని ఎక్కువగా వేసి పరిశోధన చేస్తున్నటువంటి వ్యవసాయ పద్ధతులను గ్రామీణప్రజలకు తెలియజేయవలసి ఉన్నది. ప్రజలకు వ్యవసాయములో మీసుకురాతగ్గ అభివృద్ధికరమైన పద్ధతులు తెలియజేయుటకు సరిగా వ్యవహారము జరగటము లేదని నేను మనవిచేస్తున్నాను. వారు అనేక విషయాలలో తరిఫీదు పొందవలసి ఉన్నది. విషయవిజ్ఞానము తెలుసుకోవలసి ఉన్నది. ఈ విజ్ఞానము రైతులకు అందుబాటులో లేకపోవటానికి కారణము సరైన, సక్రమమైన, సంపూర్ణమైన సిబ్బంది లేకపోవటమేనని మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు సాధ్యమైనంతవరకు ఈ వ్యవసాయశాఖకు పెంచు మొత్తము వినియోగించి, పరిశోధనాశాస్త్రాన్ని, విజ్ఞానశాస్త్రాన్ని, నూతన పద్ధతులను రైతులకు తెలియజెప్పుటకు తీవ్రంగా కృషి చేయవలయునని మనవి చేయుచున్నాను. ఎప్పుడును వ్యవసాయదారు డనేవాడు, తనయొక్క పరిశ్రమను అభివృద్ధి చేయుటకు ప్రయత్నము చేస్తూ ఉంటాడు. ఐదువేల సంవత్సరముల క్రిందట వేములవాడ భీమకవి అనే ఆయన ఒక సంస్కృతగ్రంథములో ఈ వ్యవసాయదారుని కృషిప్రశంస గావించెను. ఈ వ్యవసాయమును గురించి, యీ వ్యవసాయదారునియొక్క ఉదాత్తత గురించి, ఆధిక్యత గురించిన్నీ బాగుగా చెప్పివున్నాడు. వ్యవసాయదారుడు ఒక సృష్టికర్తలాంటివాడు. వ్యవసాయము గురించి ఆ కవి ఈ విధముగా చెప్పివున్నాడు. ఆద్యవృత్తిః కృషిరూనం - ప్రపంచములో మొట్టమొదట వచ్చిన వృత్తి వ్యవసాయము; ప్రపంచ సృష్టిలో మొదటి వృత్తి వ్యవసాయము; అని చెప్పివున్నారు. సాపి దేవైః ప్రకీర్తితా - దీనిని దేవతలుకూడ ఎంతగానో కొనియాడివున్నారు. అన్ని వృత్తులలోకి ఇది మొదటి వృత్తి. ఋషయోపి బహుమన్యంతే - ఋషులుకూడ దీన్నెంతో బహూకరించారు. ఇటువంటి వృత్తిని ప్రభుత్వం కూడ పూర్వకాలమునుండి ఎంతో మన్నించి, ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించి, రైతులోకానికి, వ్యవసాయిక విషయానికి ఎక్కువ అయినటువంటి సహాయసంపత్తి కలిగించారు. ఎందుకంటే, వ్యవసాయదారుడు ఒక సృష్టికర్తలాంటివాడు.

పొలమునుబట్టి పైరుపై బోవఁ
దున్ని యనేక సస్య జా
తులఁ దగ నాటి వాని సతిదోహద
మొప్పఁగఁజెంపుఁజేసి ఫ
ల్గులము సమస్తలోకులకుదారత
సిద్ధముఁ జేర్మిమై కృషీ
వలుఁడు ధరించులోక మధివంద్యుఁడు
వా నొకసృష్టికర్తయై—

ఒకసృష్టికర్తతో సమానమైనటువంటివాడు వ్యవసాయదారుడు. ఇంకెటువంటివాడంటే—

తనపొలమందు గేవల ముదారతఁ
గీడ్వడ కెండయేనిఁ బెం
పొనరిన పంటచేలగని యబ్బు కృషీనలు
కన్న నే ఘనుం
డనుభవశాలి హర్ష విషయంబున
సస్యరమాకృపాకటా
క్ష నిరుపమానతేజుఁ డతిశాంతుఁడు
వానొకసృష్టికర్తయై—
సకలపదార్థమండిత విశాలజగ
ద్రచనాప్రవీణయౌ
ప్రకృతి నలంకరించుబహుభంగుల
నింపగుభంగినెప్డుఁ గ
ర్షకుఁడు నిరంతరోజ్వలసదాహ్లాదజాతి
విశేష సస్యసృ
ష్టి కలన నీశ్వరుకా బ్రతిఘటించెడు
వాఁడునుబోలె నేర్పుమై—

ఇట్టివాడు వ్యవసాయదారుడు. అట్టివానికి ప్రభుత్వము సహాయము చేయక తీరదు. ప్రపంచములో ఉన్నటువంటి వృత్తులన్నింటిలోకంటె కూడ వ్యవసాయము చాలా ముఖ్యమైన వృత్తి.

కూడుగుడ్డయు మానవకోటికెపుడు
గూర్చుచున్ సుఖమెన్నఁడు గోరుకొనక
శాంతి జీవించు కావు విశ్వంభరుండు
జన్మభన మాతనికి సారసత్వగుణము—

అంటే పుట్టుతోనే అగడు నాత్వికి సంపన్ను . . ఇతర పార్టీలలో ఆందోళనలు, సమ్మెలు చేస్తారు గాని, రైతు ఎన్ని ష్టాలుపడ్డా పోరాంచును. అతనికి పోరాంచే గుణమున్నప్పటికీ ఇంకొకటి లేదు.

అధికాహోరోత్పత్తి కావాలని చెపుతున్నారు. రైతాడు ఉన్నటువంటి పంట పని ప్రజానీకానికి పరిపోషిడంలేదు. అధికంగా ఉత్పత్తిచేయిడం అవసరం. ఉత్పత్తిచేసేవాడు వ్యవసాయదారుడు. అతనికి ఇనటువంటి సహకారం చేయడం ప్రభుత్వం యొక్క కర్తవ్యధర్మం అని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈనాడు పరిశీలిస్తున్నటువంటి విత్తులు, ఎరువులు అందరికి సమానంగా సర్దుబాటు కావడంలేదు. అమ్మోనియం సల్ఫేటు, ఫాస్ఫేటు, ఎగుమతులు మొదలైనవి అందరికీ అందుబాటులో లేవు. ఎవరు యిప్పుడు వస్తున్నటువంటి కోటాను ఎక్కువగా తెప్పించి, వారిలోవారికి సర్దుబాటుచేసి ఎక్కువ పంట పండించడానికి అవకాశం కలిగించక తీరదని మనవిచేస్తున్నాను.

పల్లెలలో పశుసంపద వ్యవసాయానికి ముఖ్యమవసరం. పశుసంపదను పెంపొందించాలి. పశువుల ఆస్పత్రి 200 గ్రామాలకు కలిపి ఎక్కడో ఒకచోట మాత్రమే కాసెంటర్‌లో ఉంటుంది. వేలకొలది పశువులు అనేక వ్యాధులతోనో పల్లెటూళ్ళల్లో చచ్చిపోతున్నాయి. రైతుకు చాల నష్టం కలుగుతున్నది. 10, 15 పల్లెటూళ్ళకు కలిపి పశువైద్యశాలను పెట్టినట్లయితే గ్రామాలలో రైతులకు ఎంతో ఉపకారం చేసినవారు అవుతారని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

చెరుకు రైతులకు కల్పవృక్షం వంటిది. అన్ని పంటల కంటె చెరుకుపంట వల్ల రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చి ఆర్థిక దుస్థితిని తొలగించి, జీవన ప్రమాణాన్ని పెంపొందించేదిగా ఉంటుంది అందువలన చెరుకు పంటదారులకు తగిన సౌకర్యాలు కలిగించడం అవసరం. బీహారు, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలోని మెట్టప్రదేశాలలో నదులు కాలువలు లేనిచోట నూతికి 1500, 2000 ఖర్చుపెట్టి నూతులు త్రవ్వించి, 500 అడుగుల లోతువరకు Bore wells తీయించి 25 లక్షలు 30 లక్షలు ఒక్కొక్క ప్రాంతానికి ఖర్చుపెట్టి వారు చేస్తున్నారు అలాగే మన ఆంధ్రదేశంలో శ్రీకాకుళం జిల్లాలో మెట్ట తాలూకాలలో చెరుకు ఫాక్టరీదగ్గర యిటువంటి సౌకర్యాలు కలిగించేటట్లయితే కొన్నివేల ఎకరాలచెరకు పంటపండి అభివృద్ధికరంగా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. Sugar factories ఉన్న ప్రాంతానికి reservation అనేది ఒకటి ఉంది. అది ఎప్పుడో చెరుకు పండే season లోనే కాకుండా ఏ ఏ factoryకి ఎంత reservation చేస్తారో ఎంతస్థలాన్ని నిర్దేశంచేస్తారోముందుగానే ప్రభుత్వం వారు ప్రకటించడం చాలఅవసరం. Sugar Factories Control Act అనేది రెండు ఏళ్ళనుంచి ఆలోచనలోఉన్నది. అది యింకా నిర్ణయంలోకి రాలేదు.

రైతులకు చాలకష్టంగాఉన్నది. పెరుకు పంటదారుల సహకార్యాలు చాల దండి పోతున్నాయి. కనుక ఆ Act ను త్వరలోనే అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయవలెనని మంత్రిగారిని హెచ్చరిస్తున్నాను.

ఇంకొక విశేషం, రైతులు ఆందోళన చేయలేరు. మంత్రిగారు అప్పుడప్పుడు అంటూ ఉంటారు. "రైతులు ఆందోళన చేసేటటువంటి స్వభావం కలవారు కారు" అని. రైతే గనుక ఆందోళనచేసి తిరుగుబాటు చేసినట్లయితే ప్రభుత్వం ఆగదు.

సీ. సకల ప్రకృతి జనసహితంబుగా నేమి
చునుదోయి కొక మూల నొదిగు రాజు
గాదెయుబెట్టి నొకయుత్తదె కోటి
నీరార చుడియు పణిగ్వారుండు
యజన హోమాధ్యయనాదుల కెల్ల లో
పము పుట్ట మతి చెడు బ్రాహ్మణుండు
తిన కట్ట లేక యెండిన బొట్ట రూపరి
మేరునై దుఃఖంబు మ్రింగు ప్రజలు

గీ. సర్వలోకాభివంద్య ప్రశస్త సార
సాధు పథవర్తి కర్షక చక్రవర్తి
గోపరామర్శతాసూత్ర కొదువపెట్టు
యొక్క యామమ్ము కృషికర్మ ముడిగెనేని.

ఒక్క జాము నాగలి విడిచిపెట్టి కృషి ప్రశంస మానివేసి వ్యవసాయం చేయకపోతే ప్రపంచమే తలక్రిందులైపోతుంది. కనుక ఆందోళన అవసరం లేదు వారికి. ప్రభుత్వమే కనిపెట్టాలి. ప్రజలే కనిపెట్టాలి మేముచేసిన సూచనలను ప్రభుత్వంవారు విశేషించి వ్యవసాయ శాఖామాత్యులు మన్నించి ఆ ప్రకారం చేయాలని ప్రార్థిస్తున్నాము.

*శ్రీ పి. ఎన్. అప్పారావు (పాలకొండ) : అధ్యక్షా, వ్యవసాయశాఖ మంత్రిగారు తెచ్చినట్టి demand ను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. కాని ఆ demand కు వారు కేటాయించిన మొత్తం చాలదని మనవిచేస్తున్నాను. ప్రపంచానికంతకు కావలసినది ఆహారం. ఆ పంటలన్నీకూడ agriculture లో ఉన్నాయి. దానికి ఈ స్వల్ప మొత్తం చాలదని మనవిచేస్తున్నాను. అందరికీ కావలసింది ఆహారం. ఆ ఆహారాన్ని పండించేది రైతు. రైతులోకంనుంచి వచ్చినటువంటి తిమ్మారెడ్డిగారు ఈనాడు వ్యవసాయ మంత్రిగా ఉన్నారంటే అది రైతులంతా గర్వించదగిన విషయం. రైతులమీద అన్ని విధాలైన పన్నులు విధిస్తున్నారు. వారు యిచ్చుకుంటున్నారు. గాని రైతులకు Govern-

ment చేసే సదుపాయం ఏమీ కల్పించడంలేదు. రేట్లన్ని పెంచుతున్నారు. నిన్నటికు రూపాయి కట్టరుసేశిస్తు ఇప్పుడు 5, 6 రూపాయలకు పెరిగిపోయింది. పర్మాలనుంచి యిక్కడికి వచ్చిన తరువాత రూపాయికి రూపాయి ఏడేది రూపాయిన్నర కూడ పడ్డది. కాని రైతులకు సదుపాయాలు ఏమీలేవు. Manures ను ఎరేటుమీద వారికి supply చేస్తున్నారు? రైతులకు యిచ్చే ధాన్యం ధర ఎంత? ఇప్పటికైనా స్థిరంగా ధరను నిర్ణయించారా? ఫలానా రేటు అని నిరవధరచి శిస్తువేస్తే కట్టుకోడానికి రైతు సిద్ధంగా ఉంటాడు. శ్రీకాకుళంజిల్లాలో 19 రూపాయలు ఉన్న బస్తాధర 28 రూపాయలకు పెరిగిపోయింది 50 వేల రూపాయల procurement చేస్తారు. 50 లక్షల టన్నుల ధాన్యం శ్రీకాకుళం జిల్లానుంచి వెడుతుందనేసరికి 19 నుంచి 28 రూపాయలకు ధర పెరిగింది. ఇంకా procure చేయనేదు పన్నులు ఒక విధంగా కాదు, 4 నిధాల వసూలు చేస్తున్నారు. రైతు కొనే వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇదివరకు 12 రూపాయలకు, 13 రూపాయలకు దొరికిన చండి కమ్మి black market లో నూరు రూపాయలకు కొనుక్కుంటున్నాడు అమ్మోనియం బస్తా 39 రూపాయల చిల్లరకు యిస్తున్నారు. ఆ బస్తాకు ఎంత తగ్గించుకొని యిస్తున్నారు? 10 రూపాయలైనా తగ్గించి యివ్వండి. రైల్వే ఉద్యోగస్తులకు Government కొంత డబ్బు పెట్టుకొని ఏ విధంగా తగ్గించి యిస్తున్నారో అదే ప్రకారంగా రైతుకు manures విషయంలో 25% లగ్గించి యిస్తే పొచ్చుపంట పండించడానికి అవకాశం ఉంటుంది. రైతుకు Government చేసే ఉపకారం ఏమీ కన్పించలేదు. ప్రభుత్వానికి Loan కావాలంటే ఎవరు యిస్తున్నారు? రైతే యిస్తున్నాడు. పండించుకోవలసింది రైతే. అధికంగా పన్నులు కట్టవలసింది రైతే అటువంటి రైతులకు పూర్తి సదుపాయాలు కలుగజేయవలసిందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళంజిల్లాలో మార్కెటింగ్ కమిటీలు పెట్టారు. విశాఖపట్టణం జిల్లాలో ఒక కమిటీ ఉన్నది. మా శ్రీకాకుళంజిల్లాలో నేకు పొచ్చు పండిస్తూ ఉంటారు. Jute Committee లు అని పెట్టారు. ఆకమిటీలో 7 నయాపైసలు అని మీరు pass చేస్తున్నారు. 4 నయాపైసలు వారు వసూలు చేస్తున్నారు. దీనిని తగ్గించండిఅని కోరితే ఆఅధికారం కలెక్టరుకు యిచ్చామన్నారు. ఆకలెక్టరు హైదరాబాద్ ఆయన. ఈశిస్తులు, ఈసేకులు, ఈ report లు ఆయనకు తెలియవు. Marketing Committee Director ఉన్నాడు. ఆయనమకూడ కనుక్కొని ప్రక్కజిల్లాలో ఏప్రకారంగా ఉన్నదో మిగ తాజిల్లాలలోకూడ అదే ప్రకారం చేయాలి. శ్రీకాకుళం జిల్లా మార్కెటింగ్ కమిటీలో కూడ ఆప్రకారమే చేయవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను.

Veterinary Hospitals ఉన్నాయి. ఒకసారం తాలూకా head quarters hospital లో నైనా compulsory గా ఒక వెటరినరీ హాస్పిటల్ ఉండేటట్లు చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మిగతా area లలో touring doctors ను పెడితే పెట్టవచ్చుగాని ప్రతిహాస్పిటల్ head quarters లోను కదలకుండా ఒక veterinary doctor ఉండేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను. వారికి tours లేకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. Grow more food అన్నారు; rabby cropping అన్నారు. జూన్ నుండి జూన్ వరకు పండే పంటలన్నింటికీ ఒకే రేటు అంటున్నారు. Second crop అంటే అర్థమేమిటి? దానికెంత ప్రాముఖ్యమివ్వగలిగియున్నది? రైతు second crop లో పండిస్తున్నాడంటే– అతని కెంత ఉత్సాహాన్నివ్వాలి? First crop కు Second crop కు ఎంత తేడావుండో గమనించాలి. Third crop లో కూడా పండించడానికి అవకాశముంది. ప్రభుత్వం యిచ్చే ఉత్సాహమంతా యివన్నీ ఆధారపడివుంటుంది. ఏకరంగా ఎన్నిపంటలు పండినప్పటికి ఎగ్రి నుండి జూన్‌కు ఒకే లెక్కలోకి వస్తుంది. కాని అది first క్రాపా? Second క్రాపా? ఏ వెరైటీ? India మొత్తంపై ఏ variety వస్తుందో statistics గమనించాలని కోరుతున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ పద్దును బలపరుస్తున్నాను. నాకు అవకాశము నిచ్చినందుకు తనకు నమస్కరిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ డి. హనుమంతరావు (జగిత్యాల) : అధ్యక్షా, ఈరోజు మనము వ్యవసాయశాఖకు సంబంధించిన పద్దుపై చర్చిస్తున్నాము. నిన్ననే రెవిన్యూ శాఖ మంత్రిగారు 'భూమి, భూస్వామ్యము' నకు సంబంధించిన వివరాలు సూత్రప్రాయంగా, సుదీర్ఘంగా తెలియజేశారు. వారి ఉపన్యాసములో భూసంస్కరణలకు సంబంధించిన వివరాలు, Co-operative Joint Farming కు సంబంధించిన వివరాలు కూడా తెలియజేశారు. వారు తెలియజేసిన సిద్ధాంతాలను యీ హౌస్‌లో ఎవరూ వ్యతిరేకించరని నేను మనవి చేస్తున్నాను

మిస్టర్ స్పీకర్ : కొందరు వుంటారు, చాలామంది లేరు.

శ్రీ డి హనుమంతరావు : ఆదర్శాలు చూచుటకు చాలా ఆకర్షణీయంగానే ఉంటాయి. ఆచరణలో అవి ఏవిధముగా అమలు జరుగుతున్నవో చూడవలసి ఉంది. గత పదకొండు సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వం తాము చేసిన వాగ్దానాలను ఎంతవరకు నెరవేర్చింది, తమముందుంచుకున్న ధ్యేయాలను ఎంతవరకు అమలు జరిపింది పరిశీలిస్తే మనకు చాలా నిరుత్సాహం, నిస్పృహ కలుగుతుంది. ప్రత్యేకంగా—ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత భూసంస్కరణలకు సంబంధించి మన ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందో, ఏ శాసనాలను

అమలుపరచిందో ఒకసారి సింహావలోకనం చేసినట్లయితే మనకు నిస్పృహే మిగులుతుంది 'భూమి భుస్వామి' సంబంధాలు అసందిగ్ధ పరిస్థితిలో ఉన్నవి

వ్యవసాయ శాఖకు సంబంధించిన పద్దుపై ముగించేటప్పుడు—ప్రభుత్వ పాలసీలు, శాసనాలు యితర వివరాలలోకి పోయినపుడు మనకు ఎంత కలవరం కలుగుతుందని మనవి చేస్తున్నాను

భూమికి సంబంధించి ప్రభుత్వం తీసుకొనే పాలసీలు ఎంతవరకు ఒక స్థిరరూపందాల్చాయో, ఎంతవరకు భూసంస్కరణలకు సంబంధించి ఒకనిర్ణయం తీసుకొనబడిందో, Co-operative Joint Farming గురించి ఒక నిర్దుష్టమైన అభిప్రాయం ప్రభుత్వం కలిగించుకొన్నదో అంతవరకు వ్యవసాయోత్పత్తి పెరగదనో, అభివృద్ధి ఉండదని మీద్వారా ప్రభుత్వమునకు తెలియజేస్తున్నాను.

Research కు సంబంధించిన extension work లోను, fertilisers, irrigation మొదలైన విషయాలను గురించి ఆలోచించినప్పుడు—regular budget provision ప్రకారం వాటిలో మనకెన్నో lapses కనబడతాయి. ఎన్ని lapses వున్నాయో categorical గా ఒక statement తయారుచేసి పెట్టడానికి అవకాశం లేదు. ప్రతి పద్దులోను చాలా lapses ఉన్నాయి. ఈ విధంగా lapses పర్చడానికి కారణ మేమిటో చెప్పడానికి యిప్పుడు అవకాశం లేదు. మంత్రిగారు తమ ఉపన్యాసములో ఆ వివరాలేమీ తెలియజేయలేదు.

1958-59, 1959-60 సంవత్సరములలో రైతులకు allot చేసిన, చేయవలసిన ఫెర్టిలైజర్స్, ఆయిల్ ఇంజన్స్, ఇంప్లిమెంట్సు మొదలైన వాటిని గురించి మంత్రిగారు తమ ఉపన్యాసములో ఏమీ తెలియజేయలేదు. ఇందులో కూడా lapse ఎందుకు జరుగుతున్నది? ఇది economy drive అగునా? ఈ విషయాలు వివరం చేయాలి. 1959-60 సంవత్సరములోనయినా కనీసం యిటువంటి lapses లేకుండా allotment క్రమంగా అందజేసేందుకు సిబ్బందికి ప్రోత్సాహం కల్పించాలని కోరుతున్నాను.

తక్కావి అప్పులు యివ్వడములోను, sinking-wells కొరకు subsidy ఇవ్వడములోనూ ప్రభుత్వం పాక్షిక దృక్పథంతో వ్యవహరిస్తున్నది అధికార పార్టీకి సంబంధించిన వారికి, పార్టీలో active గా పనిచేస్తున్నవారికే యీ సౌకర్యములు కల్పించడం జరుగుతున్నది. అటువంటి పాక్షికదృష్టితో గాక అవసరమైనవారికి ఆయా సౌకర్యములు కలిగించవలెనని — వీటలకు ఈ సౌకర్యములు అందుబాటులోనికి తెచ్చుటకు ప్రయత్నించవలెనని మీ ద్వారా ప్రభుత్వమునకు మనవిచేస్తున్నాను.

అధికోత్పత్తికి సంబంధించిన ఎవరాలలో prices structure గురించి మంత్రిగారేమీ తెలియబరచలేదు. ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని కనీస ధర నిర్ణయానికి సంబంధించి కేంద్రంగాని, రాష్ట్రంగాని ఎటువంటి చర్య తీసుకోలేదు. మాను పండించే భాగ్యానికి యింత ధర దొరుకుతుంది అనే ధర్మాటు మన మెంతవరకు చేయమో, అంతవరకు రైతుకు ఉత్పత్తిపై ఉత్సాహముండదు. కనుక వాతావరణ సూచన ఎలా తెలియబరచబడుతుందో అదేవిధముగా పచ్చేపంటకు ధరలు ఏ విధంగా ఉంటాయో విత్తనాలు పెట్టకపూర్వమే నిర్ణయించే పద్ధతి ప్రవేశపెట్టులకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచిస్తున్నాను.

Food prices కు సంబంధించి State Trading Corporation ద్వారా మధ్య దళారీలకు అవకాశంలేకుండా ఉత్పత్తిదారుకు లాభం కలిగించవలెనని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి సంబంధించిన వివరాలు మంత్రిగారు తమ ఉపన్యాసములో తెలుపలేదు. ఈవిషయమలో కేంద్ర ప్రభుత్వమువారు మన రాష్ట్రప్రభుత్వమును సలహా యివ్వమని అడిగినట్లు వింటున్నాం అయితే State Trading Corporation కు సంబంధించిన వివరాలేమీ తెలియజేయ లేదుగనుక యీ సందర్భంలో దానినిగురించి యింకేమి చెప్పడానికి వీలులేక పోయున్నది State Trading Corporation ను గురించి ఆలోచించినప్పుడు కంట్రోలు కాలం గుర్తుకువస్తున్నది. కంట్రోలుకాలంలో ఉత్పత్తిదారుకు కొనుగోలుదారుకు అనేకమైన యిబ్బందులు కలిగినవి. వాటిని, అప్పుడు బ్లాకు మార్కెటు ఏవిధంగా జరిగిందీ మరచిపోలేము. కంట్రోలుపద్ధతిని పడగొట్టడానికి మనకు కొంతకాలం పట్టింది. కంట్రోలు విధముగనే యీ State Trading విధానమునుకూడ మనం అమలుజరుపుకొనబోతున్నామా? ఇదివరకు వలెనే బ్లాకుమార్కెట్, అవినీతి మరల పెరుగుతుందా ? అని అనుమానంవుంది. ఈఅనుమానం కలుగకుండుటకుగాను State Trading Corporation కు సంబంధించిన వివరాలను త్వరలోనే మంత్రిగారు ప్రకటిస్తారని నేను ఆశిస్తున్నాను.

ఉత్పత్తిదారు అయిన రైతు లాభపడే విధముగా ధరల నిర్ణయం జరగాలి.

అటవీశాఖకు సంబంధించిన వివరాలు మంత్రిగారు యిచ్చిన Statementలో చాలా క్లుప్తముగా వున్నాయి. దానికి సంబంధించిన రెండు ముఖ్య విషయాలు మంత్రిగారిదృష్టికి తీసుకురాదలచుకున్నాను.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత జాగీర్లు, జమీందారీలు, ఎస్టేటుల ఎబాలిషన్ అయిన తరువాత దాదాపు 7 వేల చదరపు మైళ్ళ అడవిభూమి రిజర్వు

ఫారెస్టుశాఖకి తీసుకోవలసింది అని, దానికి సంబంధించిన సెటిల్మెంటు, సర్వే demarcation మున్నగు కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నట్లు మంత్రిగారు వారి ఉపన్యాసంలోను, వారిచ్చిన statement లోను తెలియచేశారు. కాని, తెలంగాణాకు సంబంధించినంతవరకు జాగీర్ల ఎబాలిషన్ అయిన తరువాత రిజర్వు ఫారెస్టు ఏరియాలోకి తీసుకోవడంలో చాల ఆలస్యం జరుగుతోంది. ఇది చాల శోచనీయంగా ఉన్నది. సూచించబడిన maps స్థానికంగా ఉన్న పరిస్థితులకు, ప్రదేశాలకు భిన్నంగా ఉన్నవి. కాబట్టి correction కొరకు ప్రత్యేకంగా ఒక procedure ఏర్పాటుచేయవలసి ఉంటుంది ప్రత్యేకంగా ఉన్న grazing lands reserve forest లో include చేయబడ్డవి Maps ను బట్టి మాత్రమే స్థానికంగా రిజర్వు ఏరియాలో ఉంటుంది Maps లో బంచరాయి, grazing lands అని ఉంటుంది తెలంగాణాకు సంబంధించి ఉన్న maps శాస్త్రీయంగా లేక, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా లేవు. ఈ ఏరియాలను రిజర్వు ఫారెస్టులోకి చేర్చుటలోనిదానిలో ఆలస్యం జరుగుతోంది రిజర్వు ఫారెస్టు ఏరియాను declare చేయడంలో Forest Settlement Officer కు పెద్ద establishment ఉన్నది. దానికోసం సంవత్సరానికి 20, 30 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది ఆ శాఖద్వారా జరుగవలసిన పనులు చురుకుగా జరగడం లేదు. తెలంగాణాలో Divisional Forest Officer ద్వారానే settlement survey మున్నగు పనులన్నీ తొందరగా చేయించే ప్రయత్నం జరుగుతోంది D. A. O. కు ఇతర కార్యక్రమాలు ఉంటాయికనుక, ఆయనకి గల regular duties మాత్రమే కాక, రిజర్వుఫారెస్టు ఏరియాను చేర్చుకొనేపనికూడ ఎప్పగించినందువల్ల సమయం వినియోగించలేకపోతున్నాడు. కాబట్టి ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటుచేసి ఆయాప్రాంతాలను రిజర్వు ఫారెస్టులో చేర్చుకొనేటట్లు చేయాలని కోరుతున్నాను.

బేరూనికి సంబంధించిన అడవులపై నిఘూ కాని, అధికారంకాని రెవిన్యూ డిపార్టుమెంటుకు ఇవ్వబడినది. రెవిన్యూ డిపార్టుమెంటువారు సక్రమంగా చేయడంలేదు. గోడారులు కిట్టెలు కొట్టుకుపోతుంటే ఫారెస్టు డిపార్టుమెంటు వారు "ఇది రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించినదికనుక మేము ఏమీ చేయలేము" అంటున్నారు. ఈ ద్వంద్వవిధానం బాగాలేదు. కాబట్టి reserve forest areas ను మాత్రమే కాకుండా, forest-areas అన్నింటినీ ఫారెస్టు డిపార్టుమెంటు స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను.

ఫారెస్ట్‌లాండ్స్ అన్నీ సేద్యముకు పట్టాలమీద ఇవ్వాలనే విషయంలో చాలా ఆందోళన, ఒత్తిడి ఉన్నదనే విషయంలో ఒకవిషయం మనవిచేస్తాను. జాగీరుదారుల రాజ్యంలోనే కొన్ని భూములు విక్రయం చేసుకొన్నట్లు, పోయి

గాలు కల్పించుకొని దస్తాచేజులు, stamps పెట్టకో ప్రభుత్వంనుంచి compensation కావాలని అనేక కేసులు డిపార్టుమెంటులో ఉన్నాయి. వాటి నన్నింటినీ పరిశీలించేటప్పుడు ఈ విషయం గమనించాలని మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడైనా, compensation గా forest లేకుండా cash రూపంలోనే ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. భూమిగాని, భూమిపైన forest valuation చేయించి గాని ఇవ్వకుండా cash రూపంలోనే ఇప్పించడానికి ప్రభుత్వంకోవాలని కోరుతూ నేను వెలువ డి కొంటున్నాను.

* శ్రీ కె జనార్దనరెడ్డి (నాగరకర్నూల్-జనరల్): అధ్యక్షా, వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నిన్న ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. వారు క్లుప్తంగా ఉపన్యసించారు. ఆ ఉపన్యాసం చాల పెద్ద గలది, బరువుగలది కూడ. వారిచ్చిన note కూడ నేను చదివినాను. దాన్ని బట్టి వారు వ్యవసాయశాఖలో చాల శ్రద్ధతీసుకొని, భారతదేశంలో అందులో మన ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయాన్నభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తూ సక్రమంగా చేస్తున్నారని తెలుస్తోంది. వారి అధ్వర్యంలో మన ఆంధ్రప్రదేశ్ రెండ్రి రోజుల లోనే చాల అభివృద్ధికి వస్తుందని ఆశిస్తున్నాను. మన దేశం వ్యవసాయ దేశం. మన plan కూడ వ్యవసాయానికి సంబధించినదే. వ్యవసాయం లేనిదే మన ప్లానే లేదు. వ్యవసాయానికి, మన ప్లానుకు దగ్గరసంబంధం ఉన్నది, కాని మనం వ్యవసాయానికి ఇవ్వవలసినంత ప్రాముఖ్యత ఇవ్వడంలేదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మన standard of life raise కావాలంటే, ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే, దేశం బాగుపడాలంటే కూడ దేశంలోని వ్యవసాయం ముఖ్యంగా బాగుపడాలి. ఈనాడు మన దేశంలో నూటికి 82 మంది వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నారు. వ్యవసాయానికి సంబంధించిన వ్యవహారాలమీదను, వృత్తులమీదను చాలమంది ఆధారపడి ఉన్నారు. కాబట్టి యీనాడు మన దేశంలో వ్యవసాయానికి ప్రాముఖ్యత నిచ్చి, అభివృద్ధికి తెచ్చినట్లయితే plan కూడ జయప్రదంగా జరుగుతుంది. మనం తలపెట్టిన సోషలిస్టు సమాజాన్ని ఏర్పరుచుకోడానికి వీలవుతుందని కూడ మనవిచేస్తున్నాను. మన plan కూడ వ్యవసాయంపైన అధారపడి ఉన్నది. ఇప్పుడు general budget పైన కూడ కొన్ని విషయాలు చేర్చదలచుకున్నాను. శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు అతిజాగ్రతతో balanced budget ను ప్రవేశపెట్టారు. దీనినిబట్టి వారు కూడ శ్రద్ధతోనే budget ను control చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. కాని ఒక్క విషయం గమనించవలసియున్నది. ప్రతి సంవత్సరం కూడ మన బడ్జట్ - ఆదాయం, ఖర్చు కూడ పెరుగుతూ వస్తున్నది.

1957-58 లో 62½ కోట్లు ఆదాయం ఉంటే, 52½ కోట్లు ఖర్చుచేసినాము. 1958-59 లో 68 కోట్లు ఆదాయం ఉంటే 64½ కోట్లు ఖర్చుచేశాము. ఈసంవత్సరం ఆదాయం 77 కోట్లు ఉన్నది. ప్రతి సంవత్సరంకూడ ఆదాయం పెరుగుతూనే ఉన్నది ఖర్చుమాత్రం తక్కువ అవుతున్నది.

మిస్టర్ స్పీకర్ : నేను allow చేయను. ఇప్పుడు మీరు చెప్పే విషయాలన్నింటికీ ఆ మంత్రిగారు సమాధానం చెప్పరు. నేను వారిని పిలవడంలేదు. రాబట్టి ఫారెస్ట్, అగ్రికల్చర్ కు సంబంధించి మాత్రమే మాట్లాడండి వాటిమీద interest లేకపోతే ఇంకొక subject మీద మాట్లాడండి

శ్రీ కె. జనార్దనరెడ్డి : నేను మీ ఆజ్ఞను పాలిస్తాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ఆవిషయాలన్నీ చెబితే ఆవాబిచ్చేవారు లేరు అందువల్ల వద్దని చెబుతున్నాను.

శ్రీ కె. జనార్దనరెడ్డి . మన బడ్జటులో వస్తున్న short-fall అంతా ముఖ్యంగా agricultural sector లోను, దానికి సంబంధించిన sector లోను ఉన్నదని నేను చెప్పదలచుకున్నాను. కాని, ఇప్పుడు మీ ఆజ్ఞను పాలించి ఇంకొక విషయానికి వెడుతున్నాను.

Plan లో short-fall ఎందుకు ఉన్నది అంటే foreign exchange లేదు. Technicians తక్కువగ ఉన్నారని అంటున్నారు. అయినే foreign exchange కొన్నివిషయాలలో కావాలి. అది లేకపోతే మన plan ను జరుపుకోలేము. కాని వ్యవసాయశాఖలో minor irrigation కు గాని, బావులు త్రవ్వడానికిగాని technicians అవసరంలేదు. Foreign exchange అవసరంలేదు. Technicians, foreign exchange లేనందువల్ల మిగులుతున్న డబ్బు వ్యవసాయశాఖలో minor irrigation కు— కుంటలకు, బావులకు ఖర్చు చేసినట్లయితే బాగుంటుంది. ఆంధ్రప్రదేశ్ పంటలవిషయంలో surplus area ఇక్కడ 6 లక్షల టన్నుల surplus ఉన్నది. కాని, మనం ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌ను మాత్రమే దృష్టిలో పెట్టుకోవడంలేదు. మన దృష్టిలో మనదేశంకూడ ఉన్నది. Food-grains లో ఉండే short-fall ను minor irrigation facilities ఎక్కువచేయడం ద్వారా తీర్చి దేశానికి సహాయపడ గలుగుతాము. ప్రపంచంలోకల్లా వ్యవసాయానికి ప్రసిద్ధి చెందినది మనదేశం. ఈనాడు బయటనుంచి 175 కోట్ల రూపాయల ఆహారపదార్థాలను తెప్పించుకొంటున్నాము. 1958లో జనవరి నుంచి డిసెంబరు ఆఖరు వరకు 4 లక్షల టన్నుల బియ్యం తెప్పించుకున్నాము. 23 లక్షల టన్నుల గోధుమలు తెప్పించుకున్నాము. దీనినిబట్టి మనం వ్యవసాయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోడంలేదు.

ఇతర దేశాలకంటే మనదేశంలో ఎకరానికి ఎక్కువపంట పండుతున్నది. జపాన్ మున్నగు దేశాలలో మనదేశంలో ఒక ఎకరానికి పండేదానికంటే 6 రెట్లు ఎక్కువ పండుతున్నది. మనం ఎకరానికి ఒక పుట్టి పండిస్తే, ఇతర దేశాలలో 6 పుట్లు పండిస్తున్నారు. మనకు జపాన్‌కు ఎంతో తేడా ఉన్నది. ఈనాడు మన వ్యవసాయంలో revolutionary changes రావలసియున్నవి. రివల్యూషనరీ పద్ధతులు రావాలి ఈనాడు వ్యవసాయపంటలను war-footing పైకి తీసుకోవలసిన అవసరం వస్తున్నది.

ఈనాడు ప్రభుత్వం వ్యవసాయకారులకు ఎంతో సహాయపడుతున్నది. కాని ఒక విధముగా neglect చేయడముకూడ జరుగుతున్నది. ఈ రోజున N. G. Os. ఉపాధ్యాయులు, కార్మికులు తమకు వచ్చే వేతనములు చాలక పోవడమువల్ల strike చేయడము చూస్తున్నాము. ఈ strikes వల్ల ప్రభుత్వం భయపడదు కాని, వీటివల్ల ప్రజలలో ఆందోళన మాత్రము బయలు దెరుతున్నది. ఇదేమాదిరి వ్యవసాయదారులలో కూడ strikes బయలుదేరితే దేశములోని ప్రజలకు ఆహారధాన్యాదులు లభించడము ఎట్లు అనే సమస్య వస్తుంది. పోను పోను వ్యవసాయదారులలో కూడ ఐకమత్యము ఏర్పడి, strikes బయలుదేరితే, అప్పుడు దేశములో కల్లోలము తప్పక ఏర్పడుతుంది. చివరికి దానిని పరిష్కరించడము కూడ ప్రభుత్వానికి దుర్లభముగ ఉండగలదు. కాబట్టి అట్టి strikes కు అవకాశము లేకుండా ప్రభుత్వము కృషి చేయవలసి ఉన్నది. ప్రజలకు తిండికొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. వ్యవసాయదార్లవల్లనే ప్రజలు బ్రతకగలుగుతున్నా రనేది ప్రభుత్వము గుర్తించాలి. వ్యవసాయదారుడు పొలములో పంట వేసి, రాత్రింబగళ్లు ఎండ అనక, వాన అనక కష్టించి పంటపండించి ఇంటికి చేర్చుకున్నదాకా నిద్రించడు: భార్యా పిల్లలను ఇంటివద్ద విడిచిపెట్టి, పొలములోని పంట కాపాడుకుని ఇంటికి తెస్తున్నాడు అంత శ్రద్ధతో పండించిన పంటవల్లనే ప్రజలు జీవించగలుగుతున్నారు. వ్యవయదారుడు పంట పండించకపోతే, ప్రజలకు తిండి ఎక్కడిది? కాబట్టి వాళ్ళు strike చేయకుండా. వారిని ఏ విధముగాను neglect చేయకుండా ప్రభుత్వం చూడాలి. దేశానికి ఎంతో మేలు చేస్తున్నాడు. ప్రజలను బ్రతికిస్తున్నాడు. దేశసేవ అని అంటే, నిజమైనసేవ వ్యవసాయదారునిదే అని చెప్పవచ్చు. Teachers N. G. Os. కార్మికులు వగైరాలు strike చేస్తున్నారంటేనే ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది. వారి కోర్కెలను తీర్చటానికి ప్రభుత్వము ఎంతో శ్రద్ధగా కృషి చేస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో వ్యవసాయదారుడు strike చేయకుండా వారికి తగు సౌకర్యాలు కలుగజేయటానికి ప్రభుత్వము ఎన్నో విధములుగ కృషి చేయాలని అంటున్నాను. ప్రభుత్వము

వ్యవసాయము విషయములో సీలింగును వేర్పాటు చేయబోతున్నామని చెబుతున్నారు. సీలింగు అవసరమే కాని, యిది ఎవరి విషయములో పెట్టాలి అనేది ప్రభుత్వం ముఖ్యంగా గుర్తించాలి. కరోబులతో చాలామంది భూస్వాములు పెద్ద పెద్ద రెండువేల ఎకరములుకలవారు ఉంటున్నారు. అలాంటివారు కొంత భూమి దున్నకనే పడిచి వుంటున్నారు. అలాంటి పెద్ద పెద్ద భూస్వాముల విషయములో సీలింగు పెట్టితే అర్థము ఉన్నది కాని, చిన్న చిన్న భూఖండములు కలవారికి యీ సీలింగు పనికిరాదు. సాగుయోగ్య భూభాగములకు వచ్చే పంటమీద ఆదాయము చాలా ఎన్నో బాధలు పడుతున్నారు. వాళ్ళు అప్పు చేసి పంటలు పండిస్తున్నారు. ఆదాయం చాలక పండగ పంటను బాలములోనే అమ్మివేసేవారు ఎంత మంది ఉంటున్నారన్న సంగతి ప్రభుత్వం గుర్తించిందా లేదని అడుగుతున్నాను. ప్రభుత్వం వ్యవసాయదార్లు విషయములో ఆదాయము పకు సీలింగు పెట్టదలచినప్పుడు సేద్యములో ఇతర విధములుగ అంటే వర్తకము ఫ్యాక్టరీ ద్వారా వచ్చే ఆదాయములమీద సీలింగు పెట్టాలని ఎందుకు ఆలోచించడము లేదో అర్థము కాకుండము లేదు. దేశములో బీడుగా ఉంచిన భూములను దున్ని వ్యవసాయము చేసేటట్లుగా ప్రభుత్వము చర్యలు తీసుకుంటే ప్రతి వ్యవసాయదారుని వచ్చే ఆదాయము మీద సీలింగు పెట్టినంత ఫలితము కలుగుతుందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఆదాయముమీద సీలింగు పెట్టవలసి వస్తే, అన్నివిధములైన ఆదాయములమీద సీలింగు పెట్టాలిగాని, ఒక్క వ్యవసాయాదాయము మీదనే సీలింగుపెట్టడము అన్యాయము. ఒక్క వ్యవసాయాదాయము మీదనే సీలింగు పెట్టడమువల్ల ఎంతో ఆకర్షణ బయలు దేరుతున్నది. వర్తకులు లక్షలకులక్షలు, కోట్లకుకోట్లు డబ్బు సంపాదించి, బంగారు తొగుటుయ్యాలలో ఊగుతూ, 80 అంతస్థులుగల మేడలలో కూర్చుని అనుభవిస్తున్నారు. అలాంటివారి ఆదాయముమీద సీలింగు ఎందువల్ల పరుడుగా వేర్పాటు చేయకూడదు? కేవలము వ్యవసాయముమీద ఆధారపడి జీవించేవాడిమీదనే ఎందువల్ల వేర్పాటు చేస్తున్నారు? ఈ విషయమునుగురించి వారు ఆకర్షణచేస్తారంటే న్యాయమేనని గుర్తించవలసి ఉంటుంది. వ్యవసాయాదాయముమీద సీలింగు పెట్టకము మానివేసి, యింకను దానిని అభివృద్ధికి తేవటానికి ప్రభుత్వము కృషిచేస్తే, మనదేశములో ఆహారకొరత ఉండదు. ప్రజలు ఆర్థికంగా లాభమును పొందగలరు. వ్యవసాయమును అభివృద్ధికి తేవాలంటే ముందు minor irrigation schemes ను take up చేయాలి. వ్యవసాయమునకు కావలసినంత ఎరువును ఉత్పత్తి చేయటానికి కృషిచేయాలి. మన దేశములో కలకత్తాలోను, New Delhi లోను, ఇక్కడ హైదరాబాదులోను మూడు Regional Committees ను వేర్పాటుచేశారు. అక్కడ వారుచేసిన తీర్మానాలను ఎంతవరకు, అమలు జరిపియున్నారో తెలియలేదు. ఆతీర్మానాలు

లోని సూచనలను అమలు చరిపినచ్చినట్లే, minor irrigation schemes ద్వారా వ్యవసాయముకు సౌకర్యములు ఏర్పడుతాయి. ఆహార ధాన్యాదులపంట ఎంతో అభివృద్ధి చెందుతుంది. వ్యవసాయాభివృద్ధికోరకు నేను ఒక సూచన చేస్తున్నాను. ప్రతిజిల్లాలోనున్న ప్రతి తాలూకాలోను mobile units ను ఏర్పాటుచేయాలి. తాలూకా అంతటను పర్యటనచేసి ఎక్కడెక్కడ చెరువులను మరమ్మతు చేయవలసిఉంటుందో, అవి అప్పటికిప్పుడు బాగుచేయించినచ్చినట్లైతే పంటలకు తగినంతనీరు లభిస్తుంది. ఈ irrigation సౌకర్యాలు ఏర్పాటు చేయటానికి కలెక్టర్లకు అనుమతినివ్వాలి. దీనికి అయ్యేఖర్చు ఆయా రైతులవద్దనుంచి వసూలుచేయాలి చెరువులకు feeder channels ను ఏర్పాటుచేయాలి. మన దేశములో ఎరువులు ప్రస్తుతము సింద్రిఫ్యాక్టరీనుంచి తయారై వస్తున్నవి. వాని మనదేశమునకు చాలినంతఎరువు రష్యాయి బాహడములేదు. అనుక మరొక factory private sector లోనో, public sector లోనో ఏర్పాటు కాబోతున్నదని మన ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఇది సంతోషించదగ్గ విషయము ఈ factory ఏర్పాటుకు తగినధనము మన రెలంగాణాకు ఉన్న 11 కోట్ల securities ఉపయోగిస్తే మంచిదని సూచిస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎమ్. నాగిరెడ్డి (మాచర్ల): అధ్యక్షా, ఈనాటి ప్రధానమైనటువంటి యీ డిమాండును మన వ్యవసాయశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టియున్నారు. ఈ డిమాండును గురించి మాకు సష్టంచేసిన నోటులో గ్రామీణ ప్రాంతాలతో నూటికి 82.6 మంది జనాభా మనదేశములో వ్యవసాయము మీద ఆధారపడి జీవిస్తున్నారని మంత్రిగారు తెలియజేశారు. ఇలాంటి సందర్భములో వ్యవసాయికంగా అభివృద్ధికి దేవలసిన పరిస్థితులు, బాధ్యత ప్రభుత్వముమీద ఎంతవరకు ఉన్నవో, వేరే చెప్పనక్కరలేదు. Second Five Year Plan provision క్రింద వ్యవసాయాభివృద్ధి కొరకు కేటాయించిన సొమ్మును కేవలము అందుకొరకే ఖర్చుచేయడము జరుగుతున్నదా అనేది మనము పరిశీలించాలి. దానికి వివరములు మనవద్ద ఉన్నంతవరకు పరిశీలించి చూస్తే, రూ. 8,985 లక్షలు బడ్జట్టులో కేటాయించబడినది. ఈ ప్రణాళిక అమలులోనికి వచ్చి యిప్పటికి మూడుసంవత్సరము లయినది. ఈ సొమ్ములో యింతవరకు కేటాయించిన రూ. 2,108 లక్షలకుగాను, రూ. 1,197 లక్షలు మాత్రమే ఖర్చుచేసినట్లు కనబడుతున్నది. అంటే ఈ రూ. 8,985 లక్షలకుగాను అందులోనుంచి 25% మాత్రమే ఖర్చుచేసి యున్నాము. దీనిబట్టి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా, ఈ సొమ్ము అంతారూ ఖర్చు అవుతుందా అని నాకు అనుమానము కలుగుతున్నది. మిగిలిన 75% సొమ్ము యీ మిగతా

రెండు సంవత్సరములలో ఖర్చు చేయగలరన్న నమ్మకము నాకు కలుగుటలేదు దీనినిబట్టి యీ పద్దు క్రింది ప్లాను కార్యక్రమములు విఫలమైపోవునేమని భావించవచ్చు. ఈ కారణముచేతనే వ్యవసాయాభివృద్ధి కుంటుపడుతున్నదని చెప్పవచ్చు. Research Station ద్వారా, Agricultural Education ద్వారా, Fertilizers ద్వారా, Plant protection ద్వారా, Irrigation Facilities ద్వారా వ్యవసాయమును అభివృద్ధి చేయాలనుకుంటున్నామని మంత్రిగారే చెప్పారు. Agricultural Research Stations మన రాష్ట్రములో 59 మాత్రమే ఉన్నవని యీ నోటులో చెప్పబడి యున్నది రాష్ట్రములో పలుచోట్ల పలువిధములైన soils ఉంటున్నవి. ఆయా ప్రాంతాలలో ఉన్న soils ను బట్టి seeds ను ఉపయోగించాలేగాని ఎక్కడో తయారైన seeds ను తెచ్చి వాడడం వల్ల సైర్లు సరిగా పెరగడములేదు. పర్జన్యధారలు, వాతావరణము, soil మీద పంట ఆధారపడి ఉంటుంది. దానికి తగిన చోటు ఉపయోగించి, విత్తన ములను వినియోగించాలిగాని, ఎచోట ఉత్పత్తి అయిన విత్తనములు మరొక చోట ఉపయోగించవు. అ మువల్లనే పంటలు దెబ్బతినటానికి కారణమగు తున్నది కనీసము ఒక్కొక్క తాలూకాలో ఉత్పత్తిఅయిన విత్తనములనైనా ఆయా తాలూకాలలో ఉపయోగించేటట్లు చూడాలని అంటున్నాను. ఆ ఇచ్చే విత్తనములు, ఎరువులు అయినా రైతులకు సకాలములో అందక బాధ పడుచున్నారు అలాంటప్పుడు పంటలు సరిగా పండించాలని ఆంటే, ఏవిధముగా సాధ్యమవుతుం దనుకుంటున్నారు? Agricultural Education విషయమునుచూస్తే మనకు తగినంతమంది Agricultural Graduates లేరని మంత్రిగారే చెబుతున్నారు. మనకు తగినంతమంది కావాలంటే, యింకా కొన్ని సంవత్సరములు పట్టుతుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో 119 మంది లయారవుతున్నారని మంత్రిగారు చెప్పారు. ఇంకను ఎక్కువమందిని తయారుచేయటానికి ప్రభుత్వానికి ఉంటున్న ఇబ్బంది ఏమిటి? కనీసము తగినంతమంది fieldmen ను అయినా తయారు చేయటానికి కృషిచేయడము మంచిది. వారిద్వారా రైతులకు అవసరమైన సలహాలు ఇవ్వటానికి లోడ్పడ గలరు. వ్యవసాయతరుణము చాటించి, ఎప్పుడో ఎక్కడనో తయారైన విత్త నములు ఆయాప్రాంతాలకు తగనటువంటివి సప్లయిచేసి, పంటలు పండించమని చెబితే లాభములేదు. ఈవిధముగ చేయడమువల్ల కొన్నిచోట్ల విత్తనములు చెరిగి, పెరగకుండా పోతున్నది. ఈ విత్తనములు తీసుకునిపోయి రైతులను ఉపయోగించమని చెబితే, అవి సరిగాపెరగవు, మాకు వద్దుఅని చెబుతున్నారు. ఈ విధముగ చేయడమువల్ల రైతులమ నిరుత్సాహపరచడమే అవుతున్నది. ఏఏ ప్రాంతాలకుచెందిన రైతుల సలహామీద ఆయాచోట్లకు అవసరమైన విత్త నములు సప్లయిచేస్తే, వారు ఉపయోగిస్తారు. ఇక Fertilisers విషయము

చూస్తే, చెప్పినేంక్కర్లేదు ఎరువులు ప్రభుత్వంవారు సప్లయి చేస్తున్నారని చెప్పడమేగాని, అవి ఎక్కువగ Black Market లోనికి పోతున్నవి. రైతులు హెచ్చుఖరీదుపెట్టి కొనుక్కోవలసి వస్తున్నది. రైతులు కొనలేకపోతున్నారు. ఈ ఎరువులను Co-operative Societies ద్వారానో పంచాయతీ బోర్డుల ద్వారానో, గ్రామాలలోఉండే Credit Societies ద్వారానో, సప్లయి చేసే బదులు, black marketing కు అవకాశము ఇస్తున్నారు. కొంతమంది mixtures తయారు చేస్తామని చెప్పటానికి కంపెనీలకు ప్రభుత్వంవారు తయారు చేయటానికి అనుమతి ఇస్తున్నారు వాళ్ళు తయారుచేయడములోకి ఇందులో వాళ్ళ యిష్టమువచ్చినట్లుగా మన్ను, సున్నాయము అంతారమిపి తయారు చేస్తున్నారు. ఆవిధముగ తయారుచేసిన mixtures వలన వచ్చే ఎరువులు సరిగాఉపయోగ పడడములేదు. పంటలు పాడైపోతున్నవి. ఈ mixtures తయారీలో చాలా దగా కనబడుచున్నది. Parry & Co. అని Shawallis Company అని, ఇలాంటి కంపెనీల ద్వారా యీ mixtures, ఎరువులు తయారు చేయించేబదులు ప్రభుత్వమే తయారుచేయించి సప్లయిచేయించడము మంచిది. ఆకంపెనీలు వారివారి లాభాలకోరకు ఎన్నో విధములుగా, అవసరమైన percentage లో తయారుచేయకుండా, ఏదో తయారుచేశామని చెబితే, దానిని ప్రభుత్వము అంగీకరించి సప్లయి చేయిస్తున్నారు. దీనివల్ల కంపెనీలు బాగుపడుతున్నవి. అధిక లాభములు దోచుకుంటున్నారు. రైతులు నష్టపడుతున్నారు. రైతులకు వేరే గత్యంతరము లేక ఆ ఎరువులనే తీసుకొనిపోయి వాడుకుంటున్నారు. తీరా, అవి పొలములలో వేస్తే, పంటలు పండడము పండకపోవడమికద్దు అది అంతా ఆ రైతు అదృష్టముమీద ఆధారపడియుంటున్నది. కాని నమ్మకము లేని ఎరువుల క్రిందనే భావించవలసి వస్తున్నది. ఈ మధ్య కొన్ని కంపెనీలు తయారై, యీ mixtures ను తయారు చేస్తున్నారు. ఈ కంపెనీలు తమయొక్క లాభములనే ఎక్కువగ చూచుకుంటున్నారు కాని, రైతుల యోగక్షేమములకు తయారు చేస్తున్నట్లు ఎక్కడను కన్పించదు. ఈలాంటి ఎరువులు సప్లయి చేయించేబదులు, యీ mixtures ప్రభుత్వమే తయారు చేయించి సప్లయి చేయడము మంచిది.

Plants కు అనేక రోగాలు pests వస్తుంటాయి. కాని వాటిని నివారించడానికి అవసరమయిన సదుపాయాలు రైతులకు అందుబాటులో లేవు. అందుచేత పంటలు పాడైపోయి వారు చాలా బాధపడుతున్నారు. ఇప్పుడు మంత్రిగారు చెప్పినదానిలో పంచాయితీ బోర్డులకు half-grant basis మీద hand sprayers supply చేస్తామని చెప్పారు, ఇది చాలా ఘంటాపించదగ్గ విషయము. మరొక విశేషమేమంటే, యీ pests నివారణకు బాపట్లలో ఒక శాఖను

వెలకొల్పి ఆ శాఖవారిని రెండుసూడు జిల్లాలను cover చేయమనడమువల్ల వారు సకాలములో వచ్చి spray చేయకపోవడము, అందువల్ల పంటలకు విపరీతమైన నష్టము కలుగడము సంభవించుచున్నది ఇదే కలెక్టరుగారు తమ రిపోర్టులో కూడ తెలియజేసినట్లు కనబడుతున్నది కనీసము మండలాయినా గ్రామ పంచాయితీల ద్వారాను యింకా యితర సొసయిటీల ద్వారాను రైతులకు సికాలంలో అంగ కేస్తే చాలా బాగా వుంటుంది ఈ సంవత్సరము pests వల్ల పంటలకు విపరీత నష్టము కలిగింది. మొన్నను వ్యవసాయశాఖా మంత్రిగారియిన శ్రీ రామ్మారెడ్డిగారు మాట్లాడుతూ భూములు వున్నవారు భూస్వాములని, భూములు లేనివారు పాపములు అని చెప్పడము బాగానే వుంది కాని యీ pests వల్లను విపరీతమయిన మూటలవల్ల భూములు గలవారికి, భూములు లేనివారికి అందరికీ నష్టము సంభవించింది. మా గుంటూరు జిల్లాలో యీ సంవత్సరము మంచి పంట తరుణంలో వర్షములుపడి ప్రపంచంలోకెల్ల ఖ్యాతిపొందిన భారతదేశముయొక్క మొత్తం పంటలో శేవ పంటు పంటయిన వర్జీనియా పొగాకు పంటకు నష్టము సంభవించినది. ఈ వర్జీనియాపొగాకు మన భారత దేశానికి foreign exchange ను సంపాదిస్తున్నది గుంటూరుజిల్లాలో దాదాపు 20 లేక 30 కోట్ల విలువగల వర్జీనియాపొగాకు పూర్తిగా నాశనమయిపోయింది అంతేకాకుండా tobacco కు కావలసిన పొగ్గు ధర ఎన్నడు లేని విధముగా 3 లేక 4 రూపాయలు పెరిగిపోయింది. Fertilisers కూడ ఒక bag కు 20 లేక 30 రూపాయలు పెరిగింది పిటన్నింటిని భరించి పంటవేసినప్పటికి అపంట పాడై పోయింది అందుచేత యీ పొగాకుకు తక్కువ grade వస్తే I L T. D. కంపెనీలు, B. E T. కంపెనీలు వాటిని కొనడములేదు. పొగాకును కంపెనీలకు లీసుకొని వెళ్ళడము, వారు కొనకపోవడమువల్ల దానిని తిరిగి యింటికి చేర్చవలసి వస్తున్నది. ఈమధ్యను రాకపోను వచ్చిన తరుగుకు Excise Department వారు question చేస్తున్నారు. ఇటువంటి బాధలకు రైతులు గురి కావలసి వస్తున్నది. అందుచేత State Trading Corporation ద్వారా తూర్పు యూరప్ దేశాలలోను, రష్యా, చైనాలలోను, పొగాకుకు market కల్పించే యత్నము చేయవలసిన అవసరముంది. I. L. T. D. కంపెనీవారిని ఆపొగాకును తప్పనిసరిగా కొనేటట్లు చేయాలి. ఈసంవత్సరం యీ పంట దెబ్బతిన్నందువల్ల కొన్నికోట్ల రూపాయలు నష్టము వచ్చేటట్లువున్నది. అందుచేత ప్రభుత్వమువారు ఈవిషయమై తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఇక Forest Department ను గురించి కొన్నివిషయాలను ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావలచినాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద పుల్లారెడ్డిగ్రామము మొదలగునవి మునిగి పోతున్నవి. ఫారెస్టు భూములను ఆ గ్రామస్థులకు యివ్వడానికి ప్రభుత్వము అంగీకరించింది ఇప్పటికి 4 సంవత్సరములు అయి పుల్లారెడ్డిగూడెమును

excavations ను తీసుకున్నారు. కంప్లీటుగా కాంట్రాక్టులో భూములు యిస్తామని చెప్పారు ఆ భూములను బాగుచేయడానికి ఎకరానికి 250 రూపాయలు వంతున యిస్తే bull-dozers ను పంపడానికి ప్రభుత్వము నిశ్చయించింది. ఆ గ్రామస్థులు పేదవారు కావడముచేత ఆ విధముగా చెల్లించలేరు. ప్రభుత్వము ఏదైన గ్రాంటు రూపములో కొంత ధనసహాయము చేస్తే తామే ఆ పనిని చేసుకుంటామని ప్రభుత్వానికి రైతులు తెలిపినారు. ఒక్క 40 ఎకరములు మాత్రమే house site కు యిచ్చి మిగతా భూములు ఆ పేరాబాబుమంత్రిగారు పాటకు పెట్టమని అంటున్నారు. ఆ భూములు పాటకుపెట్టితే ఎవ్వరో కలచారు పాడుకుంటారు. మిగతా భూములు cutlivation ను కూడా పనికిరాకుండా పోవడానికి వీలుంది ఈ విషయమున మంత్రిగారిని అడిగితే యిది కంట్రోల్ బోర్డుకు సంబంధించిన విషయమనీ, దానిపై ముఖ్యమంత్రిగారు అజమాయిషీ వహిస్తున్నట్లు తెలిపిచ్చారు. ముఖ్యమంత్రిగారికి కూడ petition పెట్టాము. వాటిని ఈ సంవత్సరానికైనా మంజూరు చేయకపోతే ఆ భూములు పాగా లోనికి రావు. వందలాది, వేలాది రైతులు అనేక యిబ్బందులకు గురికావలసి వస్తుంది కాబట్టి auction పద్ధతిన కాకుండా direct గా ప్రభుత్వమే ఆ భూములను వారికి యివ్వాలని కోరుతున్నాను.

మూడవది Fisheries Department ను గురించి కొన్ని విషయాలను మనవిచేయదలచుకున్నాను చేపలవాళ్ళు వలలువేసుకుని చేపలుపట్టి తమ జీవనమునుగడుపుతున్నారు. వారు పేదవారు కావడముచేత ఒక్క వలను 4 గురు లేక 5 గురు చేపలవాండ్రు వాడుతూ వుంటారు. అంతేకాదు, సముద్రములో వచ్చే ఆటుపోటులలో అనేక రకాలయిన వలలు వాడుతూ వుంటారు. వలలపై పన్నులు వేస్తున్నారు. ఒక చేపలు పట్టేవానిదగ్గర ఎన్ని వలలు వుంటే అన్ని వలలపై కూడ పన్ను కట్టాలంటున్నారు. వలలు నేతకు వారికి నూలుకూడ సరిగ్గా లభించడంలేదు అందుచేత వారు అనేక బాధలు పడుతూ ఉన్నారు. ప్రభుత్వము పన్నులు విపరీతంగా వేస్తోంది. Forest Department, Fisheries Department కూడ వ్యవసాయశాఖ మంత్రిగారివే కాబట్టి మరొక విషయము కూడ నేను ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. నేనింతకుముందు చెప్పినట్లు సముద్రములో ఆటుపోట్లు వస్తువుండడంచేత ఆ నీరు అడవులలోనికి కూడ వస్తూ ఉంటుంది. బెస్తవాళ్ళు అందులో వలలు వేసుకుంటే forest department వారు, వారిని అటకాయిస్తున్నారు. నేను చెప్పినది రేపల్లె తాలూకాలో జరుగుతున్నది. శ్రీ భగవంతరావుగారిదికూడ రేపల్లె. అందుచేత యీ సమస్య వారి దృష్టికికూడ వచ్చి వుంటుంది. మేమీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి గత సంవత్సరము తీసుకొని వచ్చాము. ఈ విషయములో కూడ మంత్రిగారు తగు శ్రద్ధవహించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం-జనరల్) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రవేశ పెట్టిన వ్యవసాయము, అడవులపై పెట్టబడి డిమాండును నేను బలపరుస్తూ ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన ప్రణాళిక యొక్క ముఖ్యోద్దేశము అధికోత్పత్తిని సాధించడము. ఈ అధికోత్పత్తిని మనము సాధించాలంటే గ్రామాలలో కర్షకులుపొందిన రైతులను తయారు చేయాలి. దానికి సంబంధించి రైతులకు ఎప్పటి కప్పుడు ఇచ్చే ఏర్పాట్లను చేయవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత గ్రామాలలో భూములకు soil erosion వస్తూవుంటుంది. అది ఒక పెద్ద problem ఇక వైపు భూసారం కొట్టుకొని పోతూవుంటుంది. Erosion రాకుండా చేయడానికి తరువాత field bunding చేయడానికి కూడ మన ఆర్థికస్థోమతలేని రైతులు ఉన్నారు. ఈ విషయములో ప్రభుత్వము, పంచాయతీలు తగు ప్రోద్బలమిచ్చి bunding మొదలయినవి ప్రభుత్వమే చేయాలని నేను కోరుతున్నాను. తరువాత మనకు దొరుకుతున్న నీటిని పూర్తిగా పోనివ్వకుండా maximum గా utilise చేయడానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. మన రాష్ట్రములో ఉన్న చెరువులను ముందుగా త్రవ్వించి, ఎక్కువ నీటిని నిల్వచేసే పద్ధతులు కల్పించాలి. అందువలన మనకు స్థలము దక్కడమే కాకుండా నీటిని ఎక్కువ కాలము ఉంచడానికి కూడ అవకాశము ఏర్పడుతుంది.

భూమిలో ఎక్కువపంట పండించడానికి ఒక standard ను నిర్ణయించి ఆ standard ప్రకారము పండించాలని రైతులకు ఆదేశించాలి. ఆ standard ను రైతులు maintain చేయకపోతే శిక్షార్హులుగా వారిని పరిగణిస్తే చాలాబాగా ఉంటుందనుకుంటాను. ఇందువల్ల మనము, అధికాహారోత్పత్తిని సాధించడానికి వీలుంటుంది. ఇక manures supply విషయంలో ప్రతి గ్రామపంచాయితీ self-supported గా ఉండాలని నేను కోరుకున్నాను. అదేవిధముగా పెచ్చి ఎరువులు మొదలైనవి వృథా కాకుండా చూచుకోవాలి. గ్రామప్రాంతాలలో forests ను పెంచడానికి ప్రయత్నించాలని నేను కోరుతున్నాను. Green manure కూడా ప్రతిగ్రామములో పండించడానికి అవకాశాలుకల్పించి ప్రోత్సహించినట్లయితే యీ ఎరువులసమస్య కొంతవరకు పరిష్కారము కాగలదు. రైతులకు Agricultural Department వారు మంచి విత్తనములను supply చేసి, వారు ఆ విత్తనాలను ఎక్కువగా పండించేటట్లు చూడాలి. మంచి విత్తనములు రైతులకు సకాలములో అందేటట్లుకూడ చేయాలి. ఈ విత్తనములు Service Co-operatives యింకా Panchayats ద్వారా supply చేయించినచో అవి సకాలములో రైతులకు అట్టుతాయి. వ్యవసాయ పరిశోధనాలుకూడ రైతులకు ముఖ్యముగా బీదరైతాంగానికి అందుబాటులో ఉండేట్లుచూడాలి. భూసార

పరిశోధన (Soil testing) ఉచితముగా చేయడాని ప్రభుత్వము యోచించ డము చాలా ముదావహము. కోడూరువంటి farms ను expand చేయడానికి తగుచర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అదే విధముగా kitchen gardens విషయంలో యింకా ప్రదర్శింపబడినట్లయితే అధికాహారోత్పత్తికి చాలా ఉపయోగకరముగా ఉంటుంది నిన్న మనకు circulate చేసిన note చదివితే వ్యవసాయరంగములో మనము చాలా అభివృద్ధిని సాధించినట్లు తెలియపరచబడినది సభ్యులు ఎన్నోవిమర్శలు చేయవచ్చును. మన వ్యవసాయ శాఖమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు స్వామిలమంత్రో లేక భూస్వాములమంత్రో గాని నాకు తెలిసినంతవరకు ఆయన కాంగ్రెసు మంత్రిగా భావిస్తున్నాను కాంగ్రెసు అమలుపరచమని చెప్పి ఎట్ట resolution ను అయినా అమలు పరచడానికి ఆయన వెనుకంజ వేయరు. నాగపూర్ కాంగ్రెసు నిర్మాణము మనకు చాలా ప్రధానమైనదని చెన్నారెడ్డి గారు చెప్పారు దాని విషయంలో శ్రీ తిమ్మారెడ్డిగారు కూడా తప్పక ప్రభుత్వంతో పాటు ఉంటారు. కాని ఆయనను అపార్థం చేసుకోవడం సబబు కాదని నేను భావిస్తున్నాను. నాబాకుగా ఒక మాటరు పది అర్థాలు వచ్చేటట్లు చెప్పడం ఆయనకు తెలియకపోవచ్చు. "రైతు" అన్న పదానికి ఆయన అర్థం "చిన్న రైతు" అని నేనునుకుంటాను. ఎందుకంటే యిదివరకు ఒకటి, రెండుసార్లు మాటలాడినప్పుడు "ఏమన్నా రైతులు అంటే నీకు యెందుకింత కోపం? చిన్నతనంలో మీ అమ్మ మద్దిగ చేస్తున్నప్పుడు వెన్నతియడం నీకు గుర్తులేదా?" అన్నారు. దానినిబట్టి ఒక చిన్న రైతుకుటుంబమే ఆయన దృష్టిలో ఉందని నేను భావిస్తున్నాను. కాంగ్రెసు ఎప్పుడూ రైతులకు వ్యతిరేకం కాదు. Agrarian Organizational Pattern అనే నిర్మాణంలో నాగపూర్ కాంగ్రెసు సందర్భంలో రైతులకు సక్రమమైన గౌరవమిచ్చారని వుంది. కాబట్టి యీవిషయములో సందేహంలేదు. రైతులకు కాంగ్రెసుపార్టీవారు యెప్పుడూ మిత్రులే గాని శత్రువులు కారని అందరూ తెలుసుకొనవలసినదిగా కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం లెక్కప్రకారం 33% అడవిప్రాంతము ఉండాలి. మనకు 23% వరకే ఉందని అనుకుంటాను. కాబట్టి అడవులు పెంచాలి (afforestation) అని నేను కోరుతున్నాను. తరువాత forest research study విషయములో కూడా మనం శ్రద్ధవహిస్తే large-scale plantations విషయములో cost తగ్గగలదు. మన రాష్ట్రానికి ఒక అటవీ కళాశాలకూడా లేదు. ఒక అటవీ కళాశాల అయినా మనరాష్ట్రానికి కనీసము ఉండాలని నేను కోరుతున్నాము మన వాతావరణమునకు, మన భూమికి తగిన యాంకలిప్టస్ మొదలైనవృక్షాల చెట్లను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. పరిశోధనకు సౌకర్యములను పెంపొం

దించినట్లు ఇతరదేశాలలో అడవులను యేవిధముగా అభివృద్ధి చెందిస్తున్నారో, ఏ విధముగా ఆదాయాన్ని రాబట్టుతున్నారో ముందరైనా విషయాలన్నిటినీ study చేయడానికి కొందరిని ఇతరదేశాలు పంపించి ఆ యితరదేశాల అనుభవాన్ని మనం వినియోగించుకోవలసిన అవసరం ఉంది. తరువాత Andhra Reservation of Forests Act ను తెలంగాణాకు కూడా వర్తింపచేయాలని నేను కోరుతున్నాను. తరువాత departmental extraction of timber and other produce విషయంలో బహుశః యిప్పటికే అటవీశాఖవారు చాల వరకు చేస్తున్నారనుకుంటాను. చాలా సమర్థవంతముగా యీవిషయంలో శ్రద్ధ తీసుకుంటే డిపార్టుమెంటుకు చాలా ఆదాయం రాగలదు. తరువాత మన రాష్ట్రంలో మంచిగంధం ప్లాంట్టరీ ఒకటయినా లేదు. మైసూరులో లాగ మన రాష్ట్రంలో కూడా మంచిగంధం ప్లాంట్టరీని నెలకొల్పితే చాలా బాగుంటుందని భావిస్తున్నాను. బహుశః అగరులోయతో కాఫీ, టీయాసుబు బాగాపండిస్తున్నారనుకుంటాను. దానివల్ల ఆదాయము పెరుగుతుంది కాబట్టి యీ species ని అక్కడ పెట్టాల్సినదని నేను కోరుతున్నాను. Forest national trust విషయంలో ఎగు శ్రద్ధవహించాలి. ఇప్పుడు దానికి కేటాయించిన డబ్బు చాలదనీ, యింకా యెక్కువధనం కేటాయించాలనీ కోరుతున్నాను మందులకు పనికి వచ్చే మూలికలను ఆదివాసులతో సేకరిస్తే బాగుంటుంది. State trading గురించి మాట్లాడిన note లో ప్రస్తావించారు. ఇతర రాష్ట్రాలు- తరుగు రాష్ట్రాలు మన రాష్ట్రంలో open market లో ధాన్యాలను కొనడం మంచిదికాదని, దీనిని మనం అరికట్టాలని ఒకవేళ కేంద్రం ధాన్యసేకరణ చేస్తే కూడా మనరాష్ట్రానికి తగినంత ధాన్యాన్ని ఉంచి మీనటనే మిగతాది తీసుకోవాలనీ, వారి యిష్టం వచ్చినట్లు సేకరిస్తే మన రాష్ట్రానికి యిబ్బందికలుగుతుంది కాబట్టి ఆవిధముగా శ్రద్ధతీసుకోవాలని నేను కోరుతున్నాను.

మంత్రిగారి విషయంలో యెన్నోవిధాలుగా అర్థంచేసుకోవచ్చు. మొన్న కేరళ మంత్రిగారు co-operative farming గురించి ఒక statement యిచ్చారు. కేరళలో co-operative farming failure అని అన్నారు. అదే విషయం ఆయన చెప్పినప్పుడు మంత్రిగారు చెప్పారంటే బహుశః ఆయన వేరే ఉద్దేశంతో చెప్పివుంటారు. దానిలోని యిబ్బందులను గురించి మాత్రమే చెప్పి ఉంటారని అర్థంచేసుకోవచ్చు. దానిలోని లోపములను తొలగించి సక్రమంగా అమలుపరుద్దాం అని చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

*శ్రీ బి. రామానాయుడు (కృంగవరపుకోట-రిజర్వ్డు) : అధ్యక్షా, నేను విశాఖపట్టణంజిల్లా పరిధిన్నే ప్రాంతపువాడను. నా మాతృభాష ఒడ్డము. నాకు తెలుగుభాష కొంచెం కొంచెంగానే తెలుసును. తప్పులుంటే తుమించవలెను.

మిస్టర్ స్పీకర్ ఏమీ తప్పలేదు.

శ్రీ జి. రామునాయుడు : విశాఖపట్టణం జిల్లాలో వ్యవసాయమునకు చెరువులుతప్ప వేరే నీటి ఆధారములు లేవు. అక్కడ వర్షము పడితేనే చెరువు నిండుతుంది. ఎక్కడ వర్షము పడినప్పటికీ కాలువలో నీరు వస్తుంది. కడకోండ డామ్, గంటికొండ డామ్‌లను గురించి ఆంధ్రరాష్ట్ర శాసనసభ, కిందటిసారి ఉండగా ప్రభుత్వమువారికి మనవిచేశాను. ప్రభుత్వమువారు ఆలస్యముచేశారు. విశాఖపట్టణముజిల్లా శృంగవరపుకోట తాలూకా ఎర్రవరము దగ్గర చిలుకల గడ్డకి యిదివరకు ఎస్టేటువారు కాలువ ప్రవ్వించి సున్నంకట్టు కట్టించిఉన్నారు. ఆ కట్టు కొట్టేసినది. ఆ కాలువ ఖండేపల్లి, ముసిడిపల్లి, రాజంపేట, సిరిపురం, ధర్మవరం, గైరమ్మపేట, జామసారం వరకు పారుతూ ఉండేది. అలాగే ఉండిపోయింది. అరకు గవర్నిలో చలిదిగడ్డమీద చిన్నడామ్ కడితే కృష్ణాపురం, కొత్తూరు, మెట్టువలస, పడిగబొంద రైతులకు చాలా సౌకర్యంగా చేయడానికి వీలుంటుందని మనవిచేశాను. ఇంజనీరింగు సూపర్ వైజరు కొలిచినారు, అది శాంక్షను అయినదో లేదో తెలియదు. దిమ్ముకుగడ్డ గురించిటాడా మనవిచేశాను. జలాధారము లేనిదే రైతు ఎంత గొత్తము వేసినా యేమి పండిస్తాడు? దుమ్ముకు కాలవక్రింది సిల్లరపురము, తీగెలమూడ, పనసమాను వలస తాలూకు అయిదారువందల ఎకరాల భూమికిపైగా సాగు చేయడానికి వీలుంటుందని ప్రభుత్వానికి మనవిచేశాను. కరకవలస భూమికి, యిదివరకు కాలువ వుండేది. ఇప్పుడు దానికట్ట పోయింది. అదికూడా మనవిచేశాను. అనంతగిరి, లక్ష్మీపురం రైతులు చిన్నకాలువకు రాయి, రోడ్డుపెసి కట్టుకట్టి భూమి తయారుచేశారు. ఎక్కువడబ్బు ఖర్చుపెట్టి కాలువను వెడల్పు చేయడానికి కొండప్రజలకు డబ్బుసహాయం చాలదు. దానికి ప్రభుత్వంవారు సహాయం చేయాలి. తరువాత పోతులగడ్డ విషయం చెప్పాను.

అక్కడ ఎస్టేట్ తరపున ఉన్నప్పుడు కాఫీ ఎస్టేట్‌వరకు కాలువను ప్రవ్వించారు. కాలువ ఇన్నటికి ఉన్నది. దానికి పాయుదలదగ్గర పిమెంటుకట్టితే ఎగ్దూడ, గుర్దూడ, అర్మల్‌పురం, అనంతగిరి గ్రామాలక్రింది భూములు సాగు అవుతవి అని ప్రభుత్వానికి మనవి చేయుచున్నాను. రైతులు పంట పండించటానికి జలాధారాలు ఉండాలి ఎజ్జుమట్టువలస, రోకుగుర్తి, గడ్డతూము కట్టితే మరి ఐదు, ఆరువంద ల ఎకరాల భూమి బాగుపడుతుంది. ఆ కొండజాతి బీదప్రజలను రక్షించినట్లు అవుతుంది. అరకువ్యాలి, అనంతగిరి, హార్బి విషయము గూడ మనవి చేయుచున్నాను. అక్కడి హార్బి విషయము ప్రేమనుగా క్రొత్తగా అరకువ్యాలి, సింకరగట్ట, మాటగడ, గన్నేలు, తోంతేరి, పెద్దల్లిగూడ, చిన్నల్లిగూడ, కేచపుండ, గుంటసింహ్మా, కొంట్టి, సిర్గములలో

నిరుడు రిజర్వుఫారెస్టులని వేసారు. రైతులు సాగుచేసుకునే భూములు అన్ని ఆ రిజర్వులో పడిపోయినవి. భూములు లేకపోతే రైతులు ఏమి తిండించగలరు? ఏమిచేయగలరు? అంగకోసము, ఆ రైతులకు సరిపోయే భూమిని ఇచ్చి తక్కిన ప్రాంతానికి ప్రభుత్వము రిజర్వు చేసుకోవచ్చును.

ప్రస్తుతము అలుకుంట, చేకుమాను లాంటి చిన్న తోటలు వెసుకుంటు న్నాము అక్కడ ఉన్న కొండజాతి ప్రజలపేర పెట్టిచాకిరి చేయించుకొను మన్నారు. అలా చేయకపోతే పారిపోతారు వసులు వెట్టుగున్నారు. వెట్టిచాకిరి చేయించుకోవడము, పంచము పట్టుకోవడము ప్రభుత్వము వాము చట్టము చేసినారు. వసిలించను, పట్టుచున్నారు. వెట్టిచాకిరి చేయించుకొ చున్నారు. ముఖ్యముగా ఎస్టేసు, ఫారెస్టు డిపార్ట్‌మెంటుల ఉద్యోగుల దబాయింపు ఎక్కువైనది. కాబట్టి దీనిని అరికట్టాలని మనవి చేయుచున్నాను.

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : ఈ వళ ఒక గంట తక్కువ వచ్చింది గనుక రేపు ఒక గంట next Item రు పోనుంది కొంతమంది గౌరవసభ్యులు నెనేటుకు వెడు తున్నాము కాన ఒక గంట పనిచేసినవారికు ఇవ్వించమన్నారు. అందు వల్ల ఈ వేళవచ్చే ఒక గంటచర్చ రేపటికివస్తుంది. అలాగే 14-వ వచ్చే Education Demand 16 న కు డ వస్తుంది.

విద్యాశాఖమంత్రి (శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావు) : అలా జరిగితే రిప్లయి చెప్పడానికి ఇబ్బందిపుతుంది. అందువల్ల ఆంధ్ర ఒకగంట ఎక్కువచేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ . We cannot help. ఒంటిగంటతర్వాత కూర్చోవడము అసంభవము. రాత్రాలంటే సాయంకాలమైనా పెట్టుకొనవచ్చు.

BUDGET FOR 1959-60-VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. IV—Forest Department - Rs. 1,08,36,000

DEMAND No. XX—Agriculture - Rs. 3,03,56,700

DEMAND No. XXXVIII—Capital out lay on Forests - Rs. 21,70,000.

DEMAND No. XLI—Capital out lay on Schemes of Agricultural Improvements and Research - Rs. 58,15,500

DEMAND No. XLVIII—Capital out lay on schemes of Government Trading - Rs. 6,66,41700

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ పి. తిమ్మారెడ్డి): అధ్యక్షా, ఈ వ్యవసాయ డిమాండుమీద గౌరవనీయసభ్యులు చాలా చల్లని వాతావరణములో చక్కని సలహాలు ఇచ్చారు ఒకరిద్దరు మాత్రము వ్యవసాయముమీది, వ్యవసాయ డిమాండుమీది కోపముతో కారుండి బయట రాజకీయకారణాలపై కొంచెము కృతిమించి మాట్లాడిరము జరిగింది. అవిధముగా మాట్లాడినది సరికాదని తానే సలహా ఇచ్చుకొనడమువల్ల అది అంతటితో అయిపోయినది. అంతకు మినహా ఏపక్షమువారు మాట్లాడినా చాలా చక్కని సలహాలు మాట్లాడినారు. Cut Motions లో కూడ మంచిసలహాలువచ్చినవి ప్రజల సౌకర్యముకోసము ఏక్రొత్తచట్టముచేసినా ఎక్రొత్త రూలు పెట్టినా కాలము గడిచినతర్వాత అనుభవము పర్యవసానమీదట కొద్దిమార్పులు వచ్చేదుతవి. అలాంటి మార్పులు గౌరవ సభ్యులనుండిగాని ప్రజలనుండిగాని ప్రభుత్వ దృష్టికి రాగానే వాటిని సరిచేసుకుంటాము. ప్రధానంగా ఈ డిమాండు మీద ఎర్ర ప్రారంభము కాకముందే శ్రీ పి వెంకటేశ్వర్లుగారికి ఎవరైనా మంత్రి రాజీనామా చేస్తున్నారా అని లేసిపోని అనుమానమువచ్చింది

మిస్టర్ స్పీకర్: కాని వారికి మంత్రిపదవిరాదు.

శ్రీ పల్లమరి వెంకటేశ్వర్లు: నేను ఆ విధముగా ఎప్పుడూ చెప్పలేదు, మంత్రిగారు పినకుండా ఇష్టమువచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేను అన్నది విని మాట్లాడుతే ప్రయోజనము ఉంటుంది

Mr. Speaker: Until I ask you, you should not rise

శ్రీ పి. తిమ్మారెడ్డి Land reforms మీది రాజీనామా ఇస్తున్నారాయని శ్రీ కళావెంకటరావుగారిని వారు అడిగారు. ఏమైనా, అలాంటి ఆశలుపెంచవని మాత్రము చెప్పగలను. కాంగ్రెసు ఒక పెద్ద democratic institution. పెద్దలు, పిన్నలుఆలోచించుకొని ఒక విధానాన్ని చెస్తారు. ఆవిధానము యొక్కఆచరణలో ఏమైనా ఇబ్బందులు వుంటే వాటిని గురించి ప్రతి సభ్యుడు చెప్పుతాడు. చర్చ చేస్తాము. ఆర్గనైజేషన్ చర్చ చేస్తాము. అసెంబ్లీ పార్టీచర్చ చేస్తుంది. వాటిని గురించి సూచనలు చేస్తారు. కాని పార్లిట్‌బ్యూరో మోస్తరు కాదు. వారు ఏనిర్ణయం చేసినా నిరుమూనుకొని ఆచరణలో పెట్టవలసినదే మా కాంగ్రెసుది ఆపద్ధతికాదు. అందరి సలహాలను తీసుకుని మేము ఆచరిస్తాము. ఎవరు ఎలాంటి సూచనలు చేసినా వాటిని గురించి మేము ఆలోచించుతామే కాని వాటిని మేము తిరస్కరించము. నాగపూరు రిజల్యూషన్ కాంగ్రెసు వ్యక్తులకేగాక కాంగ్రెసుమీద అభిమానముగలవారందరికి శిరోధార్యమైనటువంటిది అని

చెప్పగలను. కాని ఈ సందర్భములో ఇంకొక విషయాన్ని గూడ మీ దృష్టికి తీసుకొనరాదలచాను. దీనిని ఆసరాగా తీసుకొని కొన్ని పార్టీలవారు భూములు పంచుతామని, కాడి ఎద్దులు ఇస్తామని అమాయక ప్రజలను మోసగించి ఓట్లు సంపాదించారు. ఈ Slogan మరల ఎలక్షన్స్‌లో వినియోగించుటకు పాపము వీలులేకుండ పోయినన్నది. గ్రామసీమల ప్రజల దగ్గరకువెళ్ళి లేనిపోని ఆశలు కల్పించి, భయపెట్టి ఓట్లు సంపాదించుకొనే కాలము పోయింది అని చెప్పగలను. బహుశా నాగపూరు రెబల్యూషన్‌ను సపోర్టు చేస్తామని సహకరిస్తామని మా సలహాలను తీసుకోమని చెప్పుతున్నారు. కాని ఈ మధ్యనే వారి సహాయ సహకారములను తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. కాని కష్టముతో కలిసిన తరువాత ద్రోహము జరుగుచుండేమోనని అనుమానము పెట్టారు. అందువల్ల ఈ సహాయ సహకారాల వెనుక ఏదైనా వుద్దేశము వున్నదా యని నేను అడుగుతున్నాను.

వారి సలహా, సహాయాలకంటే వారు తమ పార్టీని రద్దుచేసుకొని కాంగ్రెసులో చేరితే అందరము కలసి సంతోషంగా పనిచేయటానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. ఉన్నవి, లేనివి చెప్పి ప్రజలను రెచ్చగొట్టటానికి opposition వారికి ఈనాడు సమస్యలు లేకుండాఉన్నాయి. నిన్నటి నుండి జరుగుతున్న చర్చలో చాలామంది సభ్యులు ప్రభుత్వ వ్యవహారాలలో కల్గుతున్న ఇబ్బందులను గురించి తెల్పుతున్నారు. వాటికి సమాధానం చెబుతూ ప్రభుత్వ విధానం ఏమిటో వివరించదలచుకొన్నాను.

శ్రీ రత్నసభాపతి చర్చను ప్రారంభిస్తూ state trading వల్ల వచ్చే లాభంతో plan expenditure కు ముడిపెట్టారా? అని ప్రశ్నించారు. 'ఆలూ లేదు, చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం' అన్న సామెతగా ఉంది. ఇంత వరకు state trading అనేదే లేదు. అది యింకా భారతప్రభుత్వ ఆలోచనలోనే ఉంది. ఆ విషయాన్ని గూర్చి భారతప్రభుత్వం రాష్ట్రీప్రభుత్వాలతో చర్చలను జరుపుతోంది. మన రాష్ట్రంలో మణుగు 19 రు.లు ఆమ్మే బియ్యాన్ని బొంబాయి రాష్ట్రములో 40 రు.లకు అమ్ముతున్నారు. 'మాకు మంచిబియ్యం కావాలి గాని మాకు ధరతో నిమిత్తంలేదు. దానివల్ల మాకు ఏ విధమైన ఇబ్బంది లేదు'ని బొంబాయిలోనివారు తెల్పారు. వాస్తవానికి అక్కడనుంచి వచ్చే లాభం రైతుకు లభించాలి. అందువల్ల రాష్ట్రంలోని consumer కు ఇబ్బంది వచ్చే పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వమే నిల్వచేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

యిక research కు, extention కు, Education కు agricultural demand లో ఎక్కువ డబ్బు కేటాయించలేదని పలువురు సభ్యులు చెప్పారు.

మన రాష్ట్రములో ఉన్న డబ్బంతా ఒక్క వ్యవసాయంమీదనే ఖర్చుపెట్టలేము. ఆదాయం లేకుండా డబ్బును ఖర్చుపెట్టాలంటే అది రాష్ట్రప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి సాధ్యంకాదు. నోట్లు ముద్రవేసే ఉద్దేశం మన ప్రభుత్వానికి లేదు. ఒక్క రూపాయిని ఒక వ్యక్తికి అడాపిలువ, మరోవ్యక్తికి 5-0-0 విలువ అని చెప్పి, వర్గాన్ని బట్టి విలువలు ఏర్పరచే విధానం డెమోక్రటిక్ ప్రభుత్వములో లేదు. కొన్ని కొన్ని దేశాలలో ఒక చెప్పుల జతను ఒక వ్యక్తికి 5-0-0, మరోవ్యక్తికి 3 0-0 లకు అమ్మేవిధానం కూడా ఉన్నది. ఖర్చులకోసం డబ్బును సేకరించవచ్చు. కాని దానిని సామాన్య పౌరునికి సంబంధించిన ధాన్యంపై గాక ఎక్కువగా డబ్బు కలిగి "ఎంత డబ్బయినా సరే మాకు అలా మంచిబియ్యం కావాలి' అనేవారి నుండి తీసికొంటే ఏ ఇబ్బంది ఉండదని మనవిచేస్తున్నాను.

ఎరువులు సరిగా లభ్యంకావటంలేదని black market జరుగుతోందని శ్రీ రత్నసభాపతిగారు, మరికొందరుచెప్పారు. అది వాస్తవమేనని నేను మనవిచేస్తున్నాను. మనకు అవసరమైన ఎరువులో 45% కూడా భారత ప్రభుత్వం మనకు ఇవ్వలేకుండా ఉన్నది. సింద్రిలోను, ఇతరచోట్లను తయారయ్యే ఎరువు మనకు చాలక ఇతరదేశాలనుండి దిగుమతిచేసుకోవలసిన అగత్యం ఏర్పడుతున్నది. ఫారిన్ ఎక్స్చేంజిలో ఎన్నికష్టములుఉన్నప్పటికి దిగుమతిచేసికొనక తప్పటంలేదు. ఆంధ్రప్రదేశ్‌కు కెమికల్ ఫెర్టిలైజర్స్‌యొక్క అవసరం ఎక్కువగా ఉన్నప్పటికి మనకు తగినంత తెచ్చుకోలేకపోతున్నాము. అందుచేత అన్ని పరిశ్రమలకంటే ముందుగా ఎరువుల ఫ్యాక్టరికే ప్రాధాన్యత చూపిస్తామని ఎన్ని చిక్కులున్నా ధనాన్ని ఎలాగైనా సేకరించి తప్పక ఎరువుల ఫ్యాక్టరి నిర్మాణానికి పూనుకొంటామని ముఖ్యమంత్రిగారు ప్రకటించియున్నారు. కాని మనకువచ్చే ఆదాయం వడ్డీలకే చాలకుండా యున్నది. మరోప్రక్క జీతాలు చాలటంలేదనే agitation ఒకటి యున్నది. "హైదరాబాదులో 11 కోట్ల రూపాలు నిలువలో వున్నాయి. వాటిని ఉపయోగించుకోవచ్చు" అని శ్రీ జనార్దనరెడ్డిగారు చెప్పారు. కాని ప్రతి గౌరవ సభ్యుడు "నా నియోజకవర్గంలో 10 లక్షలను వసూలు చేస్తాను. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి ఢిల్లి వెళ్ళి కేంద్రప్రభుత్వముతో చెప్పి మనరాష్ట్రానికి ఎరువుల ఫ్యాక్టరిని తీసుకురావాలి. వాటికి అవసరమైన ధనాన్ని సేకరించే బాధ్యత మాది" అని చెబితే మనకోర్కెలు తీరటానికి అవకాశంఉంటుంది. అవిధంగా చెప్పి, ధనాన్ని సేకరించగల శక్తి ప్రతి శాసన సభ్యునికి ఉంది. ఎవరో కొందరు ఏదో నిందించినంత మాత్రాన ప్రభుత్వంచేసే ప్రయత్నములను విరమించుకోరు. ఈ ప్రభుత్వం సాధించదలచిన పనులను సాధించక మానదు.

Black market గురించి చాలామంది చెప్పారు. Short supply ఉన్నప్పుడు black market కు అవకాశంఉంటుంది. మన సమాజములో

కొందరు ప్రోహులు ఉంటారు. వారు ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పర్చుకొంటారు. కడప, అనంతపురములనుండి అమ్మోనియం సల్ఫేటు గుంటూరుకు వస్తుంది. గుంటూరునుండి కృష్ణకు, కృష్ణానుండి నిజామాబాద్‌కు ఈవిధంగా వెడుతూఉంటుంది. Short supply ఉన్నప్పుడే కొందరు దుర్మార్గులు, స్వార్థపరులు తమప్రయోజనాల కోరకు పాటుపడుతారు. Departments distribute చేసే షెడ్యూల్ పర్సన్స్‌కు ఇబ్బంది కల్గురుందనే ఉద్దేశ్యంతో వ్యాపారస్తులకు యిచ్చామని మనవిచేశాను. వ్యాపారస్తులుమాత్రం సరిగా నిర్వహించటంలేదని తెలుసుకొని co-operative సొసైటీలకు ఇచ్చాము. వారికికూడా కొన్నియిబ్బందులు ఉన్నాయి. డైరెక్టరు రిజిష్ట్రారు, సెక్రటరీ చానిని సక్రమంగా పంపకంచేయలేరు. డివిలలోఉంచి గుమాస్తాలద్వారా అమ్మిస్తారు, అప్పుడు కొందరు చిన్నరైతులు తమకు 10, 15 ఎకరాల భూమిఉన్నట్లు కరణాలవద్ద సర్టిఫికెట్లను తీసికొని వారిద్వారా ఎరువును అధికంగా సంపాదించి, దానిని blackmarket లో ఎక్కువధరకు అమ్ముకొంటున్నారు. దానిని అరికట్టటానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. ఈమధ్య essential commodities క్రింద కేంద్రప్రభుత్వం ఒక actను చేసింది. చానితోనూ కొన్ని ఇబ్బందులుపుంటే మరల ఢిల్లీప్రభుత్వానికిపంపి యింకా ఎక్కువ హక్కులనుఇస్తే ఒకప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి కదలకుండా చేస్తామని వారినికోరాము. బల్లా co-operative సొసైటీలుకాకుండా గ్రామ కోపరేటివ్ సొసైటీలనుకూడా ఏర్పాటుచేయాలని, ఒక్క వాగన్‌కంటే తక్కువకాకుండా ఎక్కువ తెప్పించుకొనే ప్రతిసొసైటికి అవసరమైన ఏర్పాట్లను చేయించటానికి ఈప్రభుత్వం ప్రయత్నాలను చేస్తున్నది. ఏవిధంగా distribute చేస్తే మాల్‌ప్రాక్టిస్ జరుగదో అనుభవంగల సభ్యులు సూచనలిస్తే వాటిని అనుసరించటానికి మేము సిద్ధంగాఉన్నాము. భూమికి పట్టాలుకావాలని ఎవరో దున్నుకొంటున్న భూమినుండి వారిని తొలగించాలనే విషయాలకు ప్రాధాన్యత నివ్వకుండా ఇటువంటి ప్రయోజనకర విషయాలపై మాకు సలహానిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ rulesకు వ్యతిరేకంగా పనులు జరుగుతూంటే వాటిని నివారించటానికి ప్రభుత్వం సిగుచర్యలను తీసుకొంటుంది. కొన్ని కొన్ని సమయాలలో ప్రాసిక్యూట్ చేయవలసి వస్తుంది శిక్షించవలసివస్తుంది. Rulesకు అనుగుణ్యంగా సహాయంచేయటానికి మేము సర్వదా సిద్ధంగా వున్నాము. కాని Police Action time లోనో Communist Action time లోనో కొందరిని అడవులలోనికివెళ్ళి దున్నుకోమని పంపి ఇప్పుడు వారిని అలాగే అక్కడ ఉంచమని కోరితే అది జరగదని ఖచ్చితంగా మనవిచేస్తున్నాను.

అడవులను కాపాడగలిగే ఒక వ్యవస్థ ఉన్నది. ఎక్కడెక్కడ వీళ్లు వెళ్లినా అడవులలో ప్రవేశించి అక్కడ ఉండే చెట్లను నరికి. 1 పంట్లకుంచి కాదు 40 ఎళ్ళనుంచి సాగు చేసుకొంటున్నా వారిని అక్కడినుంచి బయటకు తరుకొని రావలసిన అగత్యం ఉన్నది. విడిచిపెట్టడానికి వీలులేదు. అడవులు ప్రభుత్వ ఆస్తిమాత్రమే కాదు. అడవులు దేశంలో ఉండే ప్రతిఒక్క పౌరుని ఆస్తి... వర్షం కురవకుండా ఉండే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ వారు మాత్రమే కాదు కరువులు వస్తే. అందరూ కరువు పడవలసి వస్తుంది. అందువల్ల అడవులను కాపాడుకోవాలి. అడవుల ప్రాంతములలో ఉన్న ప్రజలు కొన్ని ఇబ్బందులు పడుతున్నారని కొందరు మిత్రులు చెప్పారు. వారు నావద్దకు వచ్చినపుడు ఈ విషయముల గురించి ప్రాసిఇచ్చి ఉన్నట్లైతే తప్పక చర్య తీసుకొని ఉండేవాడను. కొన్నిపనులు స్థానికంగా ఉండే డిమాన్‌స్ట్రేటరులు, రేంజర్లు, డెటర్నరీ డాక్టర్లు చేయవలసి ఉంటుంది మంత్రికి కాగితం ఇచ్చినంతమాత్రాన పనులు కావుకూడా. మంత్రికి ఇచ్చిన కాగితాలు కూడా పరిశీలనార్థం, తగు చర్యలు తీసుకోవడానికి జిల్లాలకు, తాలూకాలకు పంపవలసి ఉంటుంది. ఈ కార్యకలాపాలలో కొన్ని సందర్భాలలో 6 నెలలో, ఒక సంవత్సరమో పట్టవచ్చు. ఈ లోపల మేము కాగితం ఇచ్చి 6 నెలలు అయినది, ఇంకా చర్య తీసుకోలేదని నిందించి ప్రయోజనంలేదు. స్థానికి ఉద్యోగికి ఆ కాగితం ఇచ్చి నాకుకూడా ఒక కాపీ ఇస్తే సౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వం అంటే ఒక్క. మంత్రి మాత్రమే కాదు. సెక్రటరీలు ఉన్నారు, హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నారు. వారే ఈ భారాన్ని వహిస్తున్నది. వారికి కాగితాలు పంపితే తొందరగా పనులు జరుగుతాయి.

హార్టీ కల్చరల్ లోన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారని కొందరు చెప్పారు. ఈ లోన్స్ ఇవ్వడం మొదలుపెట్టిన తరువాత మేము నూటికి పది వంతుల వరకైనా రైతుల డిమాండును మీట్ కాలేకపోరున్నాము. అప్పులు అందరూ కావాలంటారు. చిన్న భూస్వాములు, పెద్ద భూస్వాములు కావాలంటున్నారు. చిన్న భూస్వాముల ఇక్కట్లు ఎక్కువగానే ఉన్నవనుకోండి. అయితే పెద్ద భూస్వాములకు కూడా ఇంకా ఎక్కువగానే ఉన్నాయి కష్టాలు 200 ఎకరములు భూమి ఉంటే ఆయనకు రు. 40 వేలో రు. 50 వేలో అప్పు ఉంటుంది. ఆ అప్పులు తీర్చవలెనంటే భూములు అమ్మిక గర్యంతరం లేదు. ఏదో మర్యాదకో, దర్పానికో లేక ఏదో సాంఘికంగా పెద్దవాడినని అనిపించుకోవడానికో భూములు అమ్మలేకుండా ఉన్నారు. మా రాయలసీమలో సూర్ల ఎకరాల భూమి ఉంటుంది. అనంతపురం జిల్లాలో ఎన్ని ఎకరాలున్నగని కొందరిని అడిగితే 500 ఎకరాలున్నదని అంటారు. దానివైన రు. 600 లు

పన్ను ఉంటుంది కాని వచ్చే ఆదాయం 10 మూటల రాగులు, 15 మూటల వ్వలు. పన్ను కట్టుకోవడమే కష్టంగా ఉంటుంది. భూమి అమ్ముకుంటే వాళ్ళ నాయిన సంపాదించిన భూమిని అమ్ముకున్నాడని అనిపోతారని కొందరు అమ్మ లేక పోయున్నారు. ఏదో కొంతభూమి అమ్మివేసి అప్పులు తీర్చివేయరాదా అని అడిగితే, 'ఆడపిల్లపెళ్ళి చేయవలసి ఉన్నది. ఇప్పుడే అమ్ముకుంటే అమర్యాదగా ఉంటుంది. బిడ్డల పెండ్లిళ్ళు అయినతరువాత అమ్ముతా' ఏని చెప్పేవారు చాలామంది ఉన్నారు అప్పులనేవాటిని ప్రభుత్వం ఇస్తే పెద్ద భూస్వాములకు వ్వాలి, చిన్న భూస్వాములకు కావాలి, దానాలుగా ఇచ్చే అప్పులు కావాలి ఈ దీనం అప్పు ఇచ్చి 5 సంవత్సరాల లరివాలే waive చేయమని చెప్పటానికి వీలు. రైతు అభివృద్ధికి రావలెననే అప్పు ఇస్తున్నాము. ప్రభుత్వం ఇచ్చే అప్పులకులోడు ఆ రైతుకూడా కొంచెం ఖర్చుపెట్టవలసిన అవసరం ఉన్నది ఏ రైతులు ఈ అప్పులనుతీసుకొని అభివృద్ధి చెందుతారో ఆ రైతులకే ఇస్తున్నాము. 1948-52 సంవత్సరములలో ఇచ్చిన new subsidised wells schemes లో రు. 90-94 లక్షల రూపాయలు వసూలుకావలసి ఉన్నది. చాలామంది బీదవారి చేతులలో ఈ అప్పులు నిలచిపోయాయి. బావి త్రవ్వినా రాయి పడడంవల్లా, చాలా లోతు త్రవ్వినా నీరు పడకపోవడంవల్లా నీరు పడినా మట్టా రాయి ఎట్టడానికి డబ్బు లేకనో, రైతు 700, 800 రూపాయలు ఖర్చుపెట్టికూడా, పుస్తెలు అమ్మి ఖర్చుపెట్టినా కూడా — ఇంకా 500, 600 రూపాయలు రావలసివచ్చేటట్లుగా ఉంటే బావి సగంలో ఆపివేసినవాళ్ళవద్దనుంచి కూడా డబ్బు వసూలు చేయవలసివున్నది. ఏ భూమికైతే నీళ్ళు తెచ్చుకోవాలని ఆ రైతు అప్పుతెచ్చుకున్నాడో ఆ భూమినే వేలం వెయవలసిన అగత్యం ఈ దినం ఏర్పడుతున్నది అందువల్ల ఎవరికంటే వారికి అప్పు ఇవ్వలేము. అప్పు ఇచ్చిన తరువాత లది మురిగిపోకుండా ఉండాలని, ఆ రైతు పైకి రావాలని అప్పు ఇస్తున్నాము. శ్రీ పానుమంతరావుగారు మాట్లాడుతూ ఈ అప్పులు రాజకీయ ప్రయోజనాలకు ఇస్తున్నారన్నారు. ఎవరికి ఈ అప్పులు ఈయబడుతున్నాయో విచారించే వీరిక అట్టివారి కున్నదా అని ప్రశ్నిస్తున్నాను వారు వారి రాజకీయ కార్యకలాపాలలో నిమగ్నులై ఉన్నందువల్ల వారికి వ్యవధి ఉండదు గ్రామాల లోని రైతుల కిచ్చే అప్పులు సక్రమంగా ఇస్తున్నారా? ఏదైనా రాజకీయ పక్షపాత బుద్ధితో ఇస్తున్నారా? అనే విషయం విచారించడానికి వారికి వీరిక లేదు. ఇలాంటి అపవాదులు వేసే మనుష్యులకు వీరిక ఉండదు. ఈ అప్పులను తాలూకాలలోని డిమాన్స్ట్రేటర్లు, తహశీల్ దార్లు మొదలైనవారు ఇస్తారు. వారు కొన్ని ప్రయారిటీస్ పెట్టుకొంటున్నారు. కలెక్టర్ మొదలైన అధికారులు అందరు కలసి ఈ అప్పులు సక్రమంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తూ వుంటే, నిందించుటకు ఇంకేమీ అవకాశం లేకుండాపోతే ఏదో ప్రతిపక్షం

కాబట్టి (ఇది ప్రతిపక్షం కాను, పర్సనల్ గా) ఏమన్నా విసరకుంటే బాగుండదనే అభిప్రాయంతో ఇలాంటి నిందలు వేయడం సబబుకాదు. అది సభ్యత కాదనిమాత్రం నువి చేస్తున్నాను

ఫారెస్ట్ లేబర్ కూప్ సొసైటీస్ గురించి (శ్రీ రత్నసభాపతిగారు, ఇంకా కొందరు సభ్యులు చెప్పారు ఇపుడు చాలామంది కోఆపరేషన్, కోఆపరేషన్ అంటున్నారు. Co-operation is a necessity It is through co-operation that this country has to make real progress But I must submit that co-operation is misused in quite a number of places by quite a number of people కోఆపరేషన్ అనే పేరుతో కొన్ని చోట్ల కొన్ని దుర్మార్గాలు జరుగుతున్నాయి ప్రభుత్వాన్ని మభ్యపెట్టడానికి అవకాశాలు దొరుకుతున్నాయి. లోన్లు సులభ్యపెట్టడానికి అవకాశాలు దొరుకుతున్నాయి. మేము కోఆపరేటివ్ సంస్థవారము కాబట్టి మేము ఏ లోపాలు చేసినా మూసిపెట్టండి, బండుగనను పైవ్ చేయండి, ఎమ్యూలను తుమించండి అని చెప్పే పెద్ద లున్నంతవరకు ఆ కోఆపరేషన్ ముందుకు రాదు. ఫారెస్టు కూప్ సొసైటీలు, ఫిషర్‌మన్ సొసైటీలు. ఫ్యూయల్ సొసైటీలు కొన్ని ఉన్నాయి. వీటిలో పనిచేసేవారు ఆ సభ్యులైన ఎ 20, 30, 40 మంది మాత్రమే కాదు వీరి వెనుక ఇతరులు ఉంటున్నారు. ఫలానా సొసైటీ వెనుకతట్టున ఫలానా వ్యక్తులు ఉన్నారని నాకు కొందరు చెబుతూ ఉంటారు. ఈ విధముగా చెప్పినచాగు కూడా కొన్ని సొసైటీల వెనుక ఉన్నారని మరి కొందరు చెబుతున్నారు. కోఆపరేషన్ అనే పేరుతో లాభం సంపాదిద్దామనే వారు చాలా మంది ఉంటున్నారు Co-operation cannot become an all pervading pass for doing any thing. Co-operative Societies పెటుకుంటే, వాటిలో genuine membership ఉంటే వచ్చే లాభాలు వేరే చాళ్ళు అనుభవించే అవకాశం ఉన్నప్పుడు వాళ్ళకు కూడా లోన్లో ఇవ్వడమే కాదు. ఇన్‌స్పెక్టర్ల సహాయం, ఆడిట్ సహాయం తదితర ఎథాల సహాయం చేయడానికి మేము సిద్ధముగా ఉన్నాము. కాని వెనుకతట్టు ఏదో భాగోతం ఉండేటట్లుగా ఉంటే ఆ సొసైటీలకు మాత్రం ప్రభుత్వం సహాయం చేయడానికి సిద్ధముగాలేదు.

కడప జిల్లాలో రెడ్ సాండల్స్ ఉన్నది. చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలలోని శేషాద్రి పర్వతముల మీద ఇది ఉన్నది. దీని ప్రయోజనం మనకు తెలియదు. నిన్న మొన్నటివరకు బొయ్యిలోకి పుల్లలుగా టన్ను 5, 6 రూపాయలకు విక్రయింపబడుతూ ఉండేది. ఈ మధ్య దీనిని సేల్‌కు పెట్టాము. కొంత టన్ను 2,200 రూపాయలవరకూ అమ్మినాము. 10, 15 రోజులు అయినది కన్‌ఫర్మ్ చేసి, పది రూపాయలు అమ్ముతూ ఉండేదానికి 2,200

ఫారెస్టాఫీసరు అమ్మి రాము. ఈ ఎక్సైజ్‌డ్యూటీ చెక్కల ఎగుమతిని కంట్రోలు చేయవలసి ఉన్నది. కొంతకాలం illicit felling నిరోధించాలి. కూప్స్ బాధ్యత విషయంలో శ్రద్ధవహించాలి. Illicit felling చేయించే పెద్దమనుష్యులు ఉన్నప్పుడు కొంతకాలం ఆపివేసినట్లుగా తరుగుపెట్టి కొంత కాలం తరువాత మళ్ళీ మొదలు పెడుతున్నారు. Illicit felling చెస్తున్నారంటే ఈ ప్రభుత్వాన్ని ధిక్కరించినట్లే. కొంతకాలం ఈ విధముగా జరిగి ఉండవచ్చు. అయితే అది ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఈ విధంగా చేసే మహాసాహసులు కొంత మంది ఉన్నారు. వారి పేర్లు కిట్టిపెడతారని మనవిచేస్తున్నాను. ఈ ఎఫ్ట్ చందనంలోని ఓస్సి రకాలకు టన్ను రు. 200 250 లు వస్తుంది. ఈ రెడ్ సాండల్స్‌కు జపాన్‌లో, జర్మనీలో, ఫ్రాన్స్‌లో, యు. కె లో డిమాండ్ ఉన్నది. స్విట్జర్‌లాండ్‌లో డిమాండ్ ఉన్నది. ఈ రెడ్ సాండల్స్‌ను ఫార్మసిటికల్ కాకుండా, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కు కాకుండా ఉపయోగిస్తున్నారు. రంగులు తయారుచేస్తున్నారు. మందులు తయారుచేస్తున్నారు. కాల్‌పియమ్ డెపిషన్‌కు సంబంధించి, డయబిటీస్‌కు సంబంధించిన మందులకు ఇది చాలా అవసరమని కనిపెట్టబడింది. ఆమధ్యకాలంనుంచి ఈ దరం రడాల్ అనే పేరుతో, ఈ రెడ్ సాండర్స్ నుంచి తయారుచేసిన మందు వచ్చింది. ఈ ఎఫ్ట్ చందనంలో మందు ఉన్నది. మోసము ఉన్నది (నవ్వు)

మొన్ననే ఎవరో చెప్పారూ ఉండిరి బెనారస్‌లో మావుకార్లు ఎవరైనా చనిపోతే sandalwood తో దహనం చేస్తారని. మధ్యతరగతివాళ్ళు చనిపోతే ఈ red sanders ను తిసుకొనిపోయి, ఇది చిరుపతి చందనం అని చెప్పి అది దహనానికి ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇంత ఉపయోగముంచే red sanders ను illicit felling కు పీడించిపెట్టేయమని చెప్పడంమట్టుకు తగువైన పనికాదు. దీనిని కొట్టివేసుంటూ అక్కడడుండేవాళ్ళకు employment కల్పించాలంటే, అది వీలులేదు. అక్కడ employment లేకపోతే, మరొకచోట employment చూపించేదానికి అవకాశమున్నది. అంతమాత్రంచేత red sanders విడిచిపెట్టేదానికి వీలులేదని మనవిచేస్తున్నాను.

తరువాత శ్రీ రామచంద్రా రెడ్డిగారు, శ్రీ చిదంబర రెడ్డిగారు నాకు చాలా సలహాలు చెప్పారు. చాలా సంతోషమైంది. అవి చెప్పడంలోకూడా కొంత చురుకుగా చెప్పారు. ఎందుకు చేయలేదు? అన్నారు. చేయలేకుండా పోయినందున బాధ్యత నేను సక్రమంగా, పూర్తిగా నిర్వహించలేకపోయినానని చెప్పుతున్నాను. Chief Minister గారు అంతకంతకూ హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈఅయిదేళ్ళలో వ్యవసాయంలో ఇది చేసినామనేవిధంగా ప్రయత్నా

తీసుకురమ్మని అంటున్నారు. కాని కేంట్లో చిక్కులు విపరీతంగా ఉన్నాయి. కేంద్రప్రభుత్వ సహాయంతో Seed Farms Seed Stores పెట్టమన్నారు. కాని ఈ Seed Farms పెట్టేందుకుగాను land కు acquisition కొరకు పోతే, దానికి పనికివచ్చే భూమి ఎక్కడైనా ఉండి, అది తీసుకొందామంటే, అది వీడవాడిది, అది తీసుకోవద్దు అంటారు. పోనీ పాడుకార్లదేదైనా భూమి తీసుకొందామంటే, అదంతా పనికిరాని భూమిగా ఉంటుంది. పాడుకార్లదగ్గర ఎక్కువ భూమి ఉండినప్పటికీకూడా, అదంతా వాళ్ళ అవ్వాతాతలు చేసిన అప్పులకు కట్టుకొనే భూమిగా ఉంటుంది. పెద్దపెద్దలు అసైన్‌మెంటుకొనే వాళ్ళ దగ్గర విస్తారంగా భూమి ఉంటుందిగాని అదేమో కొండాకులు గడ్డిపెట్టే భూమేగాని, పండే భూమిగా ఉండదు. పనికివచ్చే భూమేమో వీడవారిగా ఉంటుంది పాడుకార్ల భూములు తీసుకొనిప్రయోజనంలేదు. ఈ విధంగా ఉంది పరిస్థితి అందుకనే ఒక ఏర్పాటు చేశాము. రాష్ట్రంలో ఎక్కడ ప్రాజెక్టులు ఉన్నాయో, ఎక్కడ ప్రాజెక్టులు పూర్తిఅవుతాయో అక్కడ పెట్టేటట్లు నెల్లూరుజిల్లాలో రాళ్ళపాడు ప్రాజెక్టుక్రింద 500 ఎకరాలు తీసుకొన్నాము, ఒకే farm పెట్టేదానికిగాను. పశ్చిమగోదావరి జిల్లాలో ఉంగుటూరు దగ్గర 400 ఎకరాలు reclaim చేసిపెట్టాము. కర్నూలుజిల్లాలో అట్లాగే 2, 3 lagoons లో 5, 6 వందల ఎకరాలు తీసుకొన్నాము. అనంతపురంజిల్లాలో ప్రాజెక్టులక్రింద కొన్నిభూములు తీసుకొన్నాము. చిత్తూరుజిల్లాలో కాళహస్తి దగ్గర సిద్దిలగండి అనేచోట కొంచెము తీసుకొన్నాము. నిజామాబాద్‌లో నైజాంసాగర్ క్రింద 800 ఎకరాల plot గా ఒకటి తయారుచేస్తున్నాము. ఇది వ్యవసాయము, అంటే ఇదేమీ రాజకీయాలలో ఉండి మహత్తుకాదు, లేక పోతే factories లో ఈప్రక్కనుంచి దూదిపెడితే ఆప్రక్కనుంచి గడ్డవచ్చినట్లు కాదు ప్రక్కన చేస్తూఉన్నట్లే జరిగిపోయేది కాదు. ఇది వ్యవసాయము. ఒక భూమిని సాగుకు తీసుకురావాలంటే, ఒకసంవత్సరం bull dozer వేసినంత మాత్రానకాదు. Bull dozers వేయాలి. తరువాత ఆ soil ను develop చేయాలంటే, ఒక inorganic manures మాత్రం చాలవు; organic manures కూడా కావాలి. ఈరెండే చాలవు. ఎండకాయాలి, ఎండకానిన తరువాత, వర్షము రావాలి. వర్షమువచ్చిన తరువాత దుక్కి కావాలి. దుక్కి ఉంటేనే సరిపోదు. జాగ్రత్తగా అదునుపొదును చూచి చాంట్లో గింజవేయాలి. తరువాత మొలకలు మొలచినంతమాత్రంతో చాలదు. పసిబిడ్డనైనా ఘనం విడిచిపెట్టిలే, అట్లాఇట్లా తనకలాడుకొని ఊరకే అవుతాడుగాని. పైరువిషయంలో మట్టుకు చానిఫల సాయం ఇంటికివచ్చేవరకు, పసిబిడ్డకంటె ఎక్కువజాగ్రత్తతో పోషించి కాపాడవలసివ అవసరమున్నది. మాట్లాడేది చాలాసులభం. స్వాములు భూస్వాములు అయినంతమాత్రాన తరిస్తేనే వస్తుందా బియ్యము? ఎంతకాలం పండిస్తేవస్తుంది

ఎయ్యము? ఎంత కాలము కష్టపడితే వస్తుంది దియ్యకు? First sortకు second sort కు ఇంతభేద మెందుకు అంటారు? 6½ మూసాలకు పండేది first sort, 8½ మూసాలకు పండేది second sort. వరంగలు సంస్థానపు మూలుబడ్డవడ్లకంటె ముడుమూనాలు అదనంగా ఖర్చు ఉన్నది. అటువంటప్పుడు, ఇది 19 రూపాయలుంటె, అది 19½ రూపాయలుంటె చాలదా అంటారు వాస్తవానికి వాకు విలువ తెలిసినప్పుడు, వైకుంఠానికి మిన వైకుంఠెలుసుకొనే అవకాశం ఉండాలి. దానివిలువ నిర్ణయించేసుకొనేదానికి అవకాశముండాలి. ఈవెళ ఇచ్చేటటువంటి ధర న్యాయమైనధర, గిట్టుబాటు ధర, reasonable prices అని ఏవిధంగా చెప్పగలము? There is no institution, there is nobody to-day to say that a proper examination is being conducted for proper prices. ఢిల్లీలో ఆ విభాగంలతోటు statistical experts తోను మాట్లాడాను తేడగలే దాంట్లో గొన్ని ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. అటువంటి ఇబ్బందులు ఉండేటట్లయితే, ఇది ఇబ్బందికాదా, ఇది అన్యాయం కాదా, ఈ ధరకంటె హెచ్చుతీసుకోవడం అన్యాయం కాదాఅంటె హెచ్చుధర నిర్ణయించటమెంత అవసరమన్నది. మొన్న council లో శ్రీ గురువా రెడ్డిగారు ఓపెపో తెక్కలు తీసుకువచ్చారు. దానినిగురించి నేను చెప్పినతరువాత మళ్ళీ సర్దుకొన్నారు. స్వయంగా ఆపనిచేసిచూస్తే తెలుస్తుందికాని, తెక్కలు చూస్తే ఏమి తెలుస్తుంది. స్వయంగా బురదలో మోకాలులోతు దిగితే, అప్పుడు ఆ కాలు పైకి వెళ్ళతెరుక్కొనేదానికి ఎంత సత్తువ కావలసివస్తుందో తెలుస్తుంది. మధ్యాహ్నం ఎండలో వీపు కాలుతున్నప్పుడు చెమటలుకారుతూ ఆ చెమట నోటిలోకి కారుతున్నప్పుడు ఆచెమట ఎంత రియ్యగాఉంటుందో ఎంత ఉప్పగా ఉంటుందో ఆపనిచేస్తే తెలుస్తుంది.

నెత్తిమీద ఎండపెట్టుకొని పొలానికినడిస్తే తెలుస్తుంది. గొడ్లను దాగా మేపి, ఆగొడ్లమ వద్దం విగబట్టేదానికి ఎంత సత్తువ కావలెనో తెలుస్తుంది. పుస్త కాలు చదవడం సులభమే, నీర్మాణాలుచేయడం సులభమే, ఉపన్యాసాలు చేయడం సులభమే, agitation చేయడం సులభమే, strike లు చేస్తామని బెద రించడం సులభమే. శ్రీ రామస్వామి నాయుడుగారున్నూ శ్రీ P. N. అప్పారావు గారున్నూ చెప్పారు. రైతుకేగనక strike కు అవకాశం ఉండేటట్లు ఉంటే ఆ దినం ఏమి అవుతుందని అన్నారు. శ్రీ రామస్వామి నాయుడుగారు పద్యాలు చెప్పారు. అవి ఈదినమునాటి పద్యాలుకావు. అయిదువేల సంవత్సరముల క్రిందట సంస్కృతములో ఉండేటటువంటివి ఈమధ్యన ఎవరో పండితుడు తెలుగులోవ్రాస్తే, ఈ పండితుడు ఇక్కడ చెప్పాడు. ఉన్నాయి పద్యాలు. చాలాఉన్నాయి. రైతులుకూడా మేలుకొన్నారు. నిద్ర పోదలచుకోలేదు.

కొంతమంది సిద్ధాంతాలు చెప్పుతారు రైతులు నిద్రపోవాలని, నిద్రపోకూడదని చెప్పేదానికి ఉన్నారు చాలామంది ఇప్పుడు.

"నీవు నాగలిపట్టి నేలదున్నకపోతె
రాజాధిరాజులకు రాలదొక గింజైన,
పొలములో రైతుండి పొలికేక పెడుతుంచె
జేభేరి మోతలై జగతి నిండకపోదె
వీరరక్తము పారునా....."

అని రైతులకూడా తెలుసును, తెలుసుకొన్నారు. పల్లెపల్లెలకూడా ఆవిధంగా తెలుసుకొనే కాలము వస్తుంది. ఆకాలమురాకుండా చేయాలని ముందుముందు జాగ్రత్త పడుతున్నారు రాజకీయ పార్టీలవారు...కాని చదువుకొన్న రైతులు మరీపల్లెలకుపోయి వారిపిల్లలకు చదువులెకుండా చేయదలచుకోలేదు. రైతులుగా ఉండేవాళ్ళు రైతులుగానేఉంటూ మిగతా గొప్పవాళ్ళ లెలివితేటలు కూడా గ్రహించుకొంటూ అవి ఆచరణలో పెట్టుకొని వాళ్లకు దెబ్బరాకుండా చూచుకొనేవాళ్ళు కూడా ఉన్నారు. రైతులుకూడా జాగ్రత్తగా ఉన్నారు.

తరువాత శ్రీ రామచంద్రారెడ్డిగారు "nobody to think of ryots" అని అన్నారు ఇంతమంది ఇక్కడ ఉన్నప్పుడు, Whom do you want to think of ryots? నీవు రైతువనేపంగతి నీవు మరచిపోయిఉంచె, M. L. A. అయిన తరువాతనో, లేక మంత్రి అయినతరువాతనో లేకపోతే చదువువచ్చిన తరువాతనో, లేక పట్టణాలలో నివాసం ఏర్పరచుకొన్న తరువాతనో నేను రైతునుకాదు అనుకొంచెమట్టుకు ఆపరిస్థితివస్తుంది. నేను రైతుబిడ్డను అని చెప్పుకొంచే, వీడెవడో గల్లెగమారు అని అనేరోజులు, రైతుఅంచే అవమానంగా చూచేరోజులు 15, 20 ఏళ్ళక్రితం ఉండినవి. కాని ఈదినము నేను రైతును అని చెప్పుకోడానికి గర్వకారణంగా ఉంటున్నది. నేను రైతును అని చెప్పేదానికిచాలామంది ఈరోజు సంతోషిస్తున్నారు. మాతల్లిదండ్రులవృత్తి ఇది. మావృత్తి ఇది అని చెప్పుకోడానికి గర్వపడేటువంటి ఆరైతుకు ఏ డోకా లేదు. లేకపోతే శ్రీ రామచంద్రారెడ్డిగారు ఇంతమందిరైతులు ఇక్కడఉంచె, రైతులుగా ఉన్న శ్రీ మంత్రులుఉండి, భారతరైతాంగము ఈభారత ప్రభుత్వముఅంతా రైతు, రైతు, అని కేకవేస్తూఉంచె కూడా, రైతాంగానికి ఏలాంటిసేవ జరగలేదని తనబాధను వ్యక్తపరచుకొన్నాడేగాని రైతుకు ఏమీ జరుగలేదనికాదు. వారికి అవకాశాలు వచ్చాయి. ముందుకాలంలో ఇక మంచిరోజులు రాబోతున్నాయి. తరువాత prices లేవన్నారు. ఏడాల్డానో, వనస్పతో ఒక అణా ధర పెరిగిందంచే, ఆధరలో ఏఆఫీసరైనా కొనవలసి వచ్చినప్పుడు అతడు ఏరైనా Statistical Department లో నోలేక Reporter గానోఉండినట్లైతే

government oil ధరలు ఎక్కువ అయింది కాబట్టి వెంటనే ప్రభుత్వము తగు నిర్ణయాలు తీసుకోవాలని ప్రాసీడింగ్స్ తయారవుతారు. లాయకు వచ్చేసరికి చాలోచాలదో ఉన్నప్పుడు, గరుకు గడ్డి గానబెట్ట లప్పుకు తీసుకొన్నప్పుడు దానిధర మణుగు 20 రూపాయలుంటే, 26 రూపాయలు ప్రకారం లప్పుపుట్టిస్తే, ఆ ఆఫీసరు ఇంతధర ఎందుకు అయిందని వెంటనే రిపోర్టువ్రాస్తాడు. అదేరకంగా మీ Reporters ఉన్నారు. వాళ్ళు నన్ను అనేకదఫాలు కలుసుకొన్నారు. మొట్టమొదట వెంకోళ్ళ ప్రాంతం, గుణుపూర్ లాంటి towns వాళ్లను వ్యభిచారం, లేకపోతే consumers కు వ్యవసాయం లేక పోతే ప్రతికూలంగానికి సంబంధించిన వ్యక్తులు అని రెండవందలసిన్ను cross-examination చేయడానికి మొదలుపెట్టారు.

ఆరునెలలు, సంవత్సరంతరువాత వారంతా నాహారయినారు. వ్యవసాయానికి సంపూర్ణ సంబంధం ఉన్నదని హైదరాబాదులో ఉన్న ప్రెస్ వాళ్ళకి మనవి చేస్తున్నాను. ఎవరైనా ఎప్పుడు కలుసుకున్నాసరే ప్రశ్నలు అడిగితే వాటికి చెబుతాను. మీవద్ద చెప్పుడునేది ఏంటే చేర్చుకుంటానని చెబుతున్నాను. Non-agriculturists కు సంబంధించి, an amount of education is necessary. పిరికి వాదువు చెప్పవలసి యున్నది. ఎడ్యుకేషను మినిస్టరుగారు వ్యవసాయానికి, రైతులకు సంబంధించి ఎన్నైన పాఠాలు చెప్పాలి. వ్యవసాయం అంటే ఏమిటో, అందులో ఉండే బాధలు, రైతుల కష్టాలు, ఇబ్బందులు. producer, consumer, middleman సంబంధాలు, పంటల ధరలగురించి, వాగ్దానాలు పెట్టినట్టే బాగుంటుందని అనిపిస్తోంది.

Pests and diseases గురించి చెప్పారు. వేరుశనగకు కేంద్రప్రభుత్వం వారు ఎకరానికి రు. 5 లు యిస్తున్నారు. శ్రీ వి. బి. రాజుగారు యిప్పుడు యిక్కడ లేరు. ఆయన ఒక పథకమునకు సలహా యిచ్చారు. Planning, Agriculture లో short-fall ఉంటేట్లయితే, ఆడబ్బును మనం plant protection కు సంబంధించి, అక్కడక్కడ కొన్ని areas తీసుకొని public health basis పైన intensive పనిచేయిస్తే బాగుంటుందన్నారు. దానిని ఆచరణలో పెట్టుటకు ప్రయత్నం చేస్తాము.

అప్పులు దొరకుట కష్టముగా ఉన్నదని చెప్పారు. ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పుడు ఉన్న రూల్సును చేయిపెట్టి మార్చుదామంటే, చేతినే బిగదీస్తాయి ఆ రూల్సు. దానిని సర్దుబాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఉద్యోగస్థులు శ్రద్ధ చేస్తున్నారు. రూల్సును మార్చడానికి, ఫీజును తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము.

[చూర్చు]. బిల్ డోజర్సును గ్రామాలలో ఎక్కువ చార్జీ చేస్తున్నారన్నారు. ఇప్పటికే నష్టముగా ఉన్నది. ఆంధ్రలో సీటిక యొక్క భారములో సగము భరించే రైతులను మామూలు [illegible] consider చేయడానికి వీలుండదు.

శ్రీ చిన్నంబర రెడ్డిగారు యిచ్చినదుతూ డిసర్చ్ స్టేషన్స్ ప్రతి ప్రాంతంలోను ఉండాలన్నారు. ఆసేకరణాలు పైర్లు, ఇబ్బులు ఉన్నవి. కొన్నిపందల డిసర్చ్ స్టేషన్సు కావాలి. జగ్గయ్యపేటలోని పరిస్థితి తిరుపూరులో లేదు; తిరుపూరులో ఉన్నది నూజివీడులో లేదు; నూజివీడులో ఉన్నది గుడివాడలో లేదు; గుడివాడలో ఉన్నది బందరులో లేదు. భూమి వాతావరణం, వర్షము—మారుతుంటాయి. ఎక్కడికక్కడ పరిశోధనా కేంద్రాలు కావాలి. Seed farms వస్తున్నాయి. ప్రతి seed farm దూడ miniature research station కావాలి. ప్రయత్నం చేస్తున్నాము.

రాయలసీమలో Agriculture College కావాలన్నారు. Unofficial గా చాలరోజుల క్రితమే నిర్ణయమైనదనుకుంటాను. హైదరాబాదులో, కాపట్లలో ఉన్న కాలేజీలు చాలుటలేదు. ఇంకొకటి కావాలి. ఎక్కడ పెట్టాలి? ఏ బేసిస్ పైన, నమ్ము విషయాలు. నిర్ణయం చేసుకోవాలి. మూడవ కాలేజి వస్తుంది.

Tube wells సంగతి చెప్పారు. T. C. M. వారు 15 బావులు వేశారు. పెన్నికల్ లో అవకేషన్ మినన్ వారి స్కీముప్రకారం కృష్ణా, గోదావరిబెల్టులో 15 Tube wells వేయాలనుకున్నారు. వారు యిక్కడికి వచ్చినతరువాత శ్రీ వె. వరదసింగరావుగారిని కలసి శ్రీ వెంకట కృష్ణయ్యగారిని, డైరెక్టరును పిలిపించి సంప్రదించినాము. వెల్లూరునుంచి రిప్పాము, వెంటనే అంతాతిప్పాను. అవకాశములు ఉన్నవని తలచాము. వారి ఉద్దేశం కృష్ణా-గోదావరి బెల్టులో వేయవలెనని. శ్రీ వెంకట కృష్ణయ్యగారి అభిప్రాయం రాష్ట్రం అంతటా వేయవచ్చునని ఉన్నది. వారు 15 బావులు వేశారు. నీరు దివ్యముగా పడింది. నూజివీడువద్ద 580 అడుగుల లోతున ఒక బావిలోనుంచి 260 ఎకరాలు పారుదలకు సరిపోయే నీరు వచ్చింది. పశ్చిమగోదావరి జిల్లాలో గూడెంలో ఒక బావి వేశారు. అక్కడ 200 ఎకరాలు పారుదలకు నీరు వచ్చింది. రాష్ట్రం అంతటా వేసే అవకాశం ఉన్నది. కాని బోరింగ్ ఎక్విప్‌మెంట్ లేదు. వారివద్ద ఉన్నది యివ్వమంటే వచ్చే సంవత్సరములో పనిచేస్తుంది. కాబట్టి యివ్వలేమని అన్నారు. కొంచామంటే దొరకలేదు. Foreign exchange యిబ్బంది ఉన్నది. భారతప్రభుత్వము డీప్ బోరింగ్ పెట్టి introduce చేయాలనే అభిప్రాయం ఉన్నది. ఆ ఉద్దేశంతోనే మన ప్రయత్నం ఉన్నది. కాని యిది exploratory

tubewells ను కాలోయే రాంలమీలో ప్రోత్సహించుటకు సిద్ధముగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ చిన్నపరెడ్డిగారు, యింకా మిర్చిపంట, వైతులకు సబ్సిడీలు యివ్వాలన్నారు. కాని యిప్పటి పరిస్థితులలో వైతులకు ఏవిధమైన న్యాయమో నిర్ణయించే పరిస్థితిలో లేము. Agriculture Department కు సంబంధించి కొన్ని పథకాలు ఉన్నవి. అవి యింకొంచెం exact గా ఉండేట్లు చూచి — ఆంధ్రదేశంలో ప్రభుత్వ యంత్రానికి సంబంధించి cost of production ఎంత ఉంటుందో సమగ్రసమాచారం బడ్జెట్‌లో submit చేస్తానని మనవి చేస్తున్నాను.

Crop or cattle insurance గురించి చెప్పారు. కొన్ని రాష్ట్రాలలో చాలా రాష్ట్రాలలో crop insurance పథకాన్ని మినిష్టర్లుగారు దీనిని గురించి ముద్దాం చెప్పిచ్చారు. దానికి సంబంధించిన స్కీమ్‌ను మనవద్ద లేవు. Experts ను అడిగాము. మిగతా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా యోచన చేస్తున్నాయి. వీలుగా ఆ స్కీమ్‌ను పెట్టేందుకు ప్రయత్నం చేయాలి.

Export quotas రాష్ట్రంలో నిర్ణయించాలన్నారు. 1954లో పరిస్థితులు ప్రభుత్వం ఉన్నప్పటినుంచి [illegible] సంబంధించి నవంబరు, డిసెంబరు నెలలో forecast announce చేయాలని కేంద్రాన్ని కోరినాము. ఢిల్లీలోకూడ యిబ్బందులు ఉన్నవి. పోయిన నెలలో ఢిల్లీలో [illegible] జరిగిన పోయిన చెప్పాను — సర్దుబాటు చేస్తామన్నారు.

శ్రీ రామారెడ్డిగారు మాట్లాడుతూ ప్రమాదాలలో ఇండ్లు పోయినవారికి వానాలు, గుంజలు సప్లై చేయుటలో ఆలస్యం అవుతున్నదన్నారు — ఆలస్యం అవడంలేదు. సెప్టెంబరులో వరదలు వచ్చినప్పుడు, ఆదిలాబాదులో వరదలు వచ్చినప్పుడు ఆ వార్త అందిన వెంటనే ప్రభుత్వమునుంచి సహాయము సబ్సిడీ రూపముగా, గుంజలరూపముగా అందజేశాము. ఆదిలాబాదులో ఇండ్లు low-lying area లో ఉన్నవని, ప్రక్కన reserve forest ఉంటే అక్కడ ఇండ్లు వేసుకొనుటకు వసతి కల్పించుకొనుటకు రూల్సులో నిమిత్తం లేకుండ ముందు వారు గుడిసెలు వేసుకొనుటకు అవకాశం యివ్వమని ఆర్డరు యిచ్చినాము. సమయానికి గుంజ, వాసము, తెచ్చుకునే యిబ్బంది ఉంటే, ఏ విధముగా చేస్తే బాగుంటుందో సలహా యిస్తే ప్రయత్నంచేస్తామని మనవి చేస్తున్నాము.

శ్రీ రామారెడ్డిగారు వైతులమీద పన్నులు ఎక్కువ వేయుతున్నారన్నారు. ఇంకొకరు వైతులమీద పడుటలేదు, తదితరులమీద పడుతున్నారని అంటున్నారు. ఇది ప్రకృతిలో ఉండే బాలెన్సింగ్. ఎద్దు దున్నుతూ ఉంటుంది,

[illegible] "The incidence of taxation has gone very high on certain classes" [illegible] "certain classes" [illegible] Well preserved water, treated for health [illegible] filter [illegible] tap [illegible] for your health, for your comfort (interruption from opposition benches, [illegible] [illegible] [illegible]

పర్యాల. శ్రీ వి. రామిరెడ్డిగారు ఒక ప్రశ్నని సలహా ఇచ్చినారు. "ఏమయ్యా! ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నాను, చెరువులు, కుంటలు, కాలువలు త్రవ్వుతున్నారు. పీపాడిలో ఎంతో రాళ్ళు ఉంది, రెండెకరాలుంది. మీ ఇరిగేషన్ వేలిచ్చిన భూములున్నాయి. రేపు land reforms పల్లె ఎగ్గిన భూములు రాబోతాయి. అనంతపురంజిల్లా ఆరులడుల ఎకరాల రంగారు భూమి ఉంది. భూమి బంగారమే! కాని, నీళ్ల లేవు కాబట్టి అది మట్టి అయింది. ఎకరాకు, రెండెకరాలకు బావులు త్రవ్వి, జబ్బాపులద్వారా నీళ్లిస్తే బాగుండదా?"— అన్నారు. అది ప్రశస్తమైన సలహా అని నేను మనవిచేస్తున్నాను. ఒక్కొక్క బావి త్రవ్వాలంటే పాయి, రెండువేల రూపాయలు అవుతాయి. ఈనాడు చెరువులు రిపేరుచేయించుటకు దాలా డబ్బు ఖర్చుపెట్టవలసి వచ్చింది. ఒక్కరు చేయించటానికి డబ్బు చాలటంలేదు. శ్రీ ఎన్. గోవర్ధన్‌రెడ్డిగారు మైనర్ ఇరిగేషన్‌కు పథకం వేసినానన్నారు. "షార్ట్ ఫాల్" పదన్నా ఉంటే, అది మైనర్ ఇరిగేషన్‌కు చాలుటకు ఉపయోగిస్తే బాగుండదా అని అన్నారు. ఆపని ఇప్పుడు చేసినాము. "షార్ట్ ఫాల్" గా ఉన్న ప్రతికానీ, మీడియం ఎక్స్‌పేన్షన్‌కు, బావుల త్రవ్వకానికి డబ్బు పెడుతున్నాము. ఎక్కడ షార్ట్ ఫాల్ ఉన్నారో, అక్కడనుండి లేని, ఎలక్ట్రిసిటీ సిరి యారిల్ ఎక్స్‌పేన్షన్‌కు, మైనర్ ఇరిగేషన్‌కు డబ్బు పెడుతున్నాము. రెండవ పంచవర్ష ప్రణాళికలో బావులకొరకు ఆర్థికి డబ్బు కేటాయించలేదు. ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలని ఢిల్లీప్రభుత్వంవారిని కోరినాము. వారు మన బాధలు గమనించి మనకు డబ్బు ఇస్తున్నారు. బావులకొరకు సంవత్సరానికి 17, 18 లక్షలు రూపాయలు ఇస్తున్నాము. మొన్ననే 10 రోజులక్రితం తెలంగాణాలో బావులకొరకు 2 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చినాము. ఎక్కడైనా డబ్బు మిగిలినచోట ఆడబ్బుతోడా ఇస్తున్నాము. ఎక్కడ నీడబ్బు దొరికినా- కానిదొరికినా చానిని రైతులకు నీళ్లు ఇచ్చుటకు, ఎలక్ట్రిసిటీ ఇచ్చుటకు ఖర్చుపెడుతున్నాము. కాబట్టి చానినిగురించి బాధపడవలసిన అవసరము లేదు. బావులుత్రవ్వించే కాలం వస్తుంది. రేపు నాగార్జునసాగర్ రిజర్వాయర్ ప్రకారము కో-ఆపరేటివ్ సొసైటీమీద, సర్వీసు కో-ఆపరేటివ్ సొసైటీస్‌లాంటివి వచ్చేటట్లుగా ఉంటే, అక్కడ నీటిసదుపాయాలు కలిగించటానికి ప్రభుత్వమే పెద్దబావులు త్రవ్వించి, ఒకచోట త్రవ్వించిన బావితో 10 మంది రైతులకు నీటి సౌకర్యము కలిగించే ఏర్పాటు చేసుకోటానికి అవకాశం ఉండవచ్చు. దానిని గౌరవసభ్యులు యోచనచేయమని మనవిచేస్తున్నాను.

పంటల ధరలు తగ్గటానికి ఎందుకు యోచనచేయలేదని శ్రీ ఆర్. రంగారెడ్డిగారు అన్నారు. పంటధర, ధాన్యంధర, cost of production తగ్గాలంటే, రైతు కొనేవస్తువుల ధరలుకూడా తగ్గాలి. అది చాలా సులభమైన సమస్య.

సల్ఫేట్ ఆఫ్ అమోనియా ధర 560 రు. ఉంటోంది దానిని 150 రూ లకు తగ్గిస్తే, యూనాడు కంట్రోలు ప్రయిసు 350 ఉన్న లయిరన్ మెటిరియల్ తక్కువ ధరకు దొరికేటట్లుగా చేస్తే, పైపులకు వాడే బట్ట తక్కువ ధరలకు దొరికేటట్లుగా చేస్తే, పైపులు అయ్యే వలసినవి కూడా తక్కువ ధరకు అమ్మే వానికి అభ్యంతరము ఉండదు.

రైతుకు ఋణము ఇస్తున్న loans చాలవని, ఇంకా పెంచ్చము త్వరలో ఇవ్వాలని వారు చెప్పారు. అది ఢిల్లీ ప్రభుత్వానికి వ్రాస్తాము. ఢిల్లీ గవర్న మెంటు హైదరాబాదులో ఎగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కొరకు రిసెర్చ్ స్టేషన్ కాండక్ట్ చేసినారు 3 సం. లలో లక్ష, 60 వేల రూపాయలు ఖర్చు పెట్టేదానికి, ఢిల్లీ గవర్న మెంటు మనకు ఈ స్టేషన్ ఒక్కడ కాండక్ట్ చేసింది ఎగ్రాప్ పిం (The king of the grapes) ప్రూ చిలోర్ల్లో ప్రైవేట్ సమ్మిశ్రముగా కనుపిస్తున్నది. పైజులో, లీపిలో, ప్రూనర్వేషన్లో, అన్నింటిలో అది చాలా మెరుగ్గా కనుపిస్తోంది. దీనిని develop చేయటానికి ఢిల్లీ ప్రభుత్వము సహాయము చేస్తానంది. ఇపుడుకూడా సహాయము చేస్తున్నది. వాళ్ళను ఇంకా ఎక్కువడబ్బు అడుగుదాము ఇదివరకు అడిగాము. వాడు ఇచ్చేటట్లుగా ఉంటే, ఎంతో grape yards కు ఎక్కువ సహాయము చేయటానికి సిద్ధముగా ఉన్నాము. Grape Vine కు పందిళ్లు కట్టుకోటానికి కావలసిన కలపను forest నుండి సరసమైన ధరకు ఇవ్వటానికి ప్రయత్నము చేసినాము. ఇన్నేళ్ళుగా, హైదరాబాదు సిటీలో grape vine 100 ఎకరాలు ఉన్నది. ఈ గడచిన ఒక్క సంవత్సరము 20 ఎకరాలు అదనంగా పెంచేదానికి ఏర్పాటు చేసినాము. అందుకు కావలసిన ప్రోత్సాహము ఇస్తున్నాము. ఎవరైనా సిటీలో "మేము grape vine పెట్టుకొంటాము" అని అంటే, వారింటికి తీసుకుపోయి మొలక ఇచ్చేదానికి ఏర్పాటు చేస్తున్నాము. తను, ఎంతలోతు గొయ్యి త్రవ్వాలి? దానిలో ఏ రకంగా ఎరువు వేయాలి?—అన్నది చెబుతున్నాము. ఆ రకమైన ఏర్పాట్లు చేసినాము. ఎక్కువ లోన్ కావాలంటే, ఢిల్లీప్రభుత్వము సహాయ పడేటట్లుగా ఉంటే, ఇచ్చేదానికి ప్రయత్నము చేస్తాము. పట్టణాలలో వచ్చిన అభివృద్ధి యూ 10 పళ్ళలో పల్లెటూళ్ళలో రాలేదన్నారు. ఆ వివాదములోకి దిగటానికి నాకు ఇష్టంలేదు. పట్టణంలో ఉండే మనుష్యులుకూడా ప్రభుత్వం మనుష్యులే. కాని కొంతమంది చేసే అపవాదుల వల్లనో, నిందలవల్లనో, ప్రోత్సాహము వల్లనో, రుట్రలవల్లనో, పల్లెప్రజలకు, పట్టణప్రజలకు మధ్య గోడలు కడుతున్నారు. ఈ గోడలకు అవకాశము లేదని మనవిచేస్తున్నాము. కాని వ్యత్తిలో ఉంది. ఆ పరిస్థితి! నీవు ఇంద్రుడవని, చంద్రుడవని, నాలుగు భట్రాజులమోటలు చెబితే "నిజంగా నేను అంతటివాణ్ణి" అని కొంతమంది

అనంతపురం 'ల్లాలో cattle farms పెట్టాలి అన్నారు ఆంధ్రదేశానికి cattle farms చాలా అవసరం. క్రింటటి ఎలలో నేను ఢిల్లీకిపోయినప్పుడు పంజాబులోని రోతక్ area కు వెళ్ళాను. ఒక్క రోతక్ జిల్లాలో murra buffaloes మీద సంవత్సరానికి 12 కోట్లు రూపాయల ఆదాయం వస్తుంది. 12 crores is the income on murra baffaloes for Rotak district in Punjab అనగా యిలాంటి అవకాశాలు ఉన్నాయి. మన Ongole breed ని చూచినట్లయితే ఎవరికైనాసరే కడుపునిండేరకంగా ఉంటుంది. Murra buffalo ని ఆంధ్రదేశంలో ఎవరైనా మేపి All India Prize సంపాదించాడు. ఒంగోలు breed కు All India Prize వచ్చినది. బాగానే ఉన్నది. చాని హొన్ని యిబ్బందులున్నాయి. రామాచారిగారు చెప్పినట్లు అనంతపురం జిల్లాలో ఎవరైనా cattle farms పెంచాం అంటే ఆ రకంగా పెడదాం.

ఆంధ్రదేశంలో నీటిసౌకర్యం లేదు అని చెప్పడానికి అవకాశం లేకుండా సీడిసం తుంగభద్ర high level channel వచ్చింది. దానివల్ల అనంతపురం జిల్లాలో చాలభాగం cover up అవుతున్నది. Tube wells పెట్టి, ఎక్కువ చెరువులు కట్టి పరంగా అయినాసరే ఆంధ్రదేశంలో నీటిసౌకర్యం లేదని చెప్పేదానికి అవకాశం లేకుండాచేయాలని, భగీరథునిలాగ Chief Minister ప్రయత్నం చేస్తున్నప్పుడు బీళ్ళుఅనేవి ఉండేదానికి అవకాశంలేదని మనవి చేస్తున్నాను. అనాడు ఎక్కువగడ్డి పెంచడానికి అవకాశం ఉంటుంది. పైరులు బాగా పెంచేదానికి అవకాశం ఉంటుంది. అనంతపురంజిల్లాలో దాదాపు 60, 70 లక్షల రూపాయలు మైసూరు Stateకు ఫ్రిజ్ కార్ bulls క్రింద పోతున్నాయి. అది నిలిపేదానికి అవకాశాలు ఉన్నాయి. నిలుపుతామని మనవిచేస్తున్నాను. వెంకటరమణప్ప గారు 'విద్యుచ్ఛక్తిని వ్యాపారసరళిలో extend చేస్తున్నారన్నారు. కొంతకాలం ఆరకంగా చేయకతప్పదు. 10 పరసెంటో, 11 పరసెంటో గిట్టాలి అంటున్నాం. ధరను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం. Forest నుంచి timber poles పెట్టించి దానిమీద electricity extension ఏర్పాటుచేస్తున్నాం. సరఫరాచేదానికి అవకాశం ఉంటుంది. Chief Minister గారు చెప్పారు:

'Backward areas must be given first preference. In backward areas agricultural needs must be given the top most importance' అని ఆయన చెప్పారు. ఆ రకంగానే J. V. Narasingarao గారు ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే, శీలేరు శ్రీశైలం ప్రాజెక్టువస్తే మన అవసరాలకు అవసరమైనంత electricity తయారైనవాడు పెంచు గ్రామాల కది యివ్వడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. మీర్ అలీఖాన్‌గారు మీరు

యిచ్చే సహాయం రైతు door దగ్గర యివ్వమంటున్నారు అది నిజమే. కాని యిప్పటి పరిస్థితులలో సాధ్యంకాదు. రైతుకు అవసరమైన దానిలో 5% సహాయంకూడ మనం యివ్వలేకుండా పోతున్నాం. It may be credit, it may be plant protection, it may be seed or it may be any thing. ఇలాంటప్పుడు వాళ్ళకు పూర్తి సహాయం చేయాలన్నట్లయితే యింకా కొంచెం కాలంపడుతుంది

గోపాలరెడ్డిగారు proper publicity for grants and aids రైతులకు తెలియచేయమంటున్నారు. పాడిపంటలలో ప్రకటిస్తున్నాం, పత్రికలలో ప్రకటిస్తున్నాం ఇంకా ఏరకంగాచేస్తే ప్రకటన బాగా జరుగుతుందో గోపాలరెడ్డిగారు సలహాయిస్తే ఆరకంగా చేయడానికి నాకేమి అభ్యంతరంలేదు.

Ware housing లో cent percent loan యివ్వాలి అన్నారు అది సాధ్యంకాదు. ఎందుకంటే— యిది ప్రభుత్వం యిచ్చేది కాదు. Reserve Bank నుంచి డబ్బు యిస్తున్నాం. ఆ సహాయం చేయడమే Reserve Bank చాల సహాయం చేసినట్లు ఉన్నది. Godowns కట్టి అక్కడ చుననరుకు తీసుకు పోయి అక్కడపెడితే 75% of the value యిస్తున్నారు. తక్కువ రేటుతో యిస్తున్నారు. అంతకంటె ఎక్కువ సహాయం చేయడానికి వీలుకాదని మనవి చేస్తున్నాను ఈ ware housing godowns ఎక్కువచోట్ల పెట్టేదానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను.

పీసెట్టి అప్పారావుగారు చెప్పినదానికి ఒకాబు చెప్పకుండా ఉంటేనే బాగుంటుందనిపిస్తుంది. తుంపాల ఫ్యాక్టరీకి సంబంధించి చెప్పినారు. 52-53, 53-54 లో Sysma formula ప్రకారం యిచ్చినాము. ఇది లోకానికి తెలిసిన విషయమే. శాసనసభలోనే అనేకధఫాలు చెప్పాను. Sysma formula అనేది voluntary గా factory వాళ్ళు యిస్తే తీసుకోవలసిందే గాని Statutary గా ప్రభుత్వానికి హక్కులేదని మనవిచేశాను. ఆజే మరీమరీ మాట్లాడేటట్లయితే ప్రయోజనం లేదనికూడా మనవిచేస్తున్నాను. ఒకటిమటుకు చాలనొప్పిగా ఉన్నది. నన్ను, Chief Minister ను, యిద్దరిని, capitalists కు agents గా చేశారు. అలవాట్లో పొరపాటు అంటారు. ఎన్నిమధాన్నే యితరులకు వర్తింపచేశారెమో ననిపిస్తుంది. ఏ basis మీద ఏ ఆధారంతో ఈ రకంగా మాట్లాడుతున్నారు? ఈ రెండేళ్ళల్లో ఏమిజరిగింది? సాహుకార్లకు, చెట్టుబడిదార్లకు, capitalist లకు ఎన్నోరకాల యిబ్బందులు కన బడుతున్నాయి. అవి చూసిన తరువాతకూడ నీకు, నీ Chief Minister యిద్దరు capitalist లకు agent లు అంటే దీనికి ఏమిజవాబుచెప్పేది? అయన నన్ను అభిమన్యుడిక్రింద వర్ణించారు.

మిస్టర్ స్పీకర్ : అది వదిలిపెయండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి : ఒక్కటి నా మనవి. అభిమన్యుడు ఎక్కడ? నాబోటి ముద్రమానవుడు ఎక్కడ? అభిమన్యుడికి నారు ఎక్కడ పోలిక? ఈ దినమే కనుక భారతయుద్ధం జరిగేటట్లుగాఉంటే, అ భారతయుద్ధంలో నేనే అభిమన్యుణ్ణి అయ్యేటట్లుగాఉంటే, నేను సమసిపోవడంద్వారా దేశానికి మోక్షం వచ్చేటట్లుగాఉంటే, నేను సమసిపోయేదానికి సంతోషంగా ముందుకు వచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను.

జమిందారీ అడవులలో దోవలులేకుండా పశువులు మేపుకోడానికి అవకాశం లేకుండా చేసినారన్నారు. ఇది మామూలు కంప్లైంటే చిత్తూరు జిల్లాలో, కర్నూలుజిల్లాలో ప్రారంభం చేసినాము. మిగతా జిల్లాలలోకూడ స్థానికంగాడుండే M. L. A. లతో సంప్రతించి, అక్కడ జమిందారీ భూములను Government వీసుకుంటే స్థానికంగా ఏమైన యిబ్బందులు ఉన్నాయేమో పరిశీలనచేసి వీలైనంత liberal గా ఉండండి, ఏమీ వీలుకాకపోతే ప్రభుత్వానికి తెలియచేస్తే ఏదైన చేయడానికి వీలు ఉంటే చేస్తామని చెప్పాను.

కాశిరెడ్డిగారు 'పోయిన సంవత్సరానికంటె ఈ సంవత్సరం 4 లక్షల టన్నులు అదనంగా పండించినారని తృప్తిపడవలదు' అన్నారు. నాకు తృప్తి లేదు. నాకు ఒక ఆలోచన ఉన్నది. ఒక ఆశ ఉన్నది. మానవునిఆశలన్నీతీరుతాయని ఎక్కడాలేదు. కావలసిన నీళ్ళు, కావలసినంత electricity, కావలసినంత land reclamation equipment, కావలసినంత fertilizer అన్ని ఉంటే ఒక్క ఆంధ్రదేశమే భారతదేశంయొక్క తిండి గింజల లోటును తీర్చగలదనే ఆశ నాకు ఉన్నది కాని ఆ పరిస్థితులే లేకుండా ఉన్నాయి. మొన్న నేను బెజవాడ వడివే రాజగోపాలరావు నాతో వాదించాడు. 'చైనాలో ఏంట నుప్పు ఒప్పుకుంటావా, లేదా' అన్నాడు. నేను 'సైద్ధాంతికంగా యింకా ముదరలేదు. ఒప్పుకోను' అన్నాను. 'చూడు, చైనానుంచి ఫోటోలు వచ్చినాయి. అక్కడ వరిపైరు నిలబడి ఉంటే కంకులమీద మనిషిపోతేకూడ పడకుండా ఉన్నాడు' అన్నాడు. 'అయ్యో ఖర్మ, నేను వీ delirium జబ్బులోనో 105 డిగ్రీలలో ఉంటే వరిపైరుమీద మనిషి నడిస్తే పడకుండా ఉన్నాడు అనుకొంటిను' అన్నాను. 'ఫోటోలు చూడలేదా' అన్నాడు. 'ఫోటోలు చూచినంతమాత్రాన ఎట్లా నమ్మేది? వాడు నిజంగా మనిషో లేక మనిషిమాదిరి చేసిన రబ్బరు బెలూనో వాకు తెలియదు' అన్నాను. చెప్పేవాళ్ళు చెబితే వినేవాళ్ళు ఎట్లా వింటారు? మేల్కొని వింటున్నామా లేక నిద్రలోవింటున్నామా! అంతవక్కువగా చైనాలోపండితే, ఒక ఎకరంలో 3810టన్నులు ధాన్యంపండితే, పోయిన సంవత్సరంకంటె ఈసంవత్సరం చైనాలో ఎన్నిలక్షల టన్నులధాన్యం అదనంగా

పండింది? లక్కడక్కడ కొంతమంది పత్రికలలో ప్రచారం చేస్తున్నారు. 'మాచైనాలో అక్కడ ఎంతగాపండిందో చూడండి'అని. ఎవరిచైనా అయినా సరే చైనా చైనాయేగాని మనదికాదు. వాళ్ళబాధలు వాళ్ళకు ఉన్నాయి.

ఆరు అడుగులు, ఎనిమిది అడుగులలోతు దుక్కిచెయవలెనంటే, నమ్మేది ఎట్లా? పరిపైరు వేరంతా 6 అంగుళాలు ఉంటుంది. 8 అంగుళాలు ఉంటుంది. చచ్చి బ్రతికి అడుగు ఉంటుంది. ఆరు అడుగుల దుక్కి చేయాల్సిన అగత్యం ఏమివచ్చింది? ఆరకంగా దుక్కిచేసి ఎరువు వేసేటట్లయితే—చైనాలో వాళ్ళు అనేకరకాల ఎరువులు ముందునుంచే జాగ్రత్తచేస్తారు—అంత ఎరువుకూడా ఒక్క రాష్ట్రానికికూడా చాలదేమో అనిపిస్తుంది. అంతపంటకు అవకాశంలేదు. ఈరాష్ట్రంలో పోయిన సంవత్సరంకంటే ఈ సంవత్సరం చూపిన అభివృద్ధి మటుకు చాల అభినందించవలసిన విషయం. అభినందించ వలసింది రస్తు కాదు. దిక్కులేని అమాయిక రైతులు పత్రికలలో ఉన్నారు. ప్రపంచంలో ఎమి జరుగుతోందో తెలియకుండా వాళ్ళ వ్యవసాయం వాళ్ళుచేస్తున్నారు. వాళ్ళను అభినందించండి. వాళ్ళు సంతోషపడుతారు. ఇంకా పెచ్చుగా పండించడానికి ప్రయత్నం చేస్తారు.

కాశిరెడ్డిగారు నెల్లూరులో బియ్యం సంగతి చెప్పారు. ప్రొద్దునలేస్తే ఏదో ఒకటి ఉండాలి. నారదనక్షత్రంలో ఉండేవారు కొంతమంది ఉంటారు. ఇదివరకు ఒకరొకరే ఉండేవారు. ఇప్పుడు గుంపులు గుంపులుగా తయారైనారు. వాళ్ళకు పొద్దున్నే లేవగానే ఒకటే సమస్య. What is the struggle we can start ? ఒక ఆయన ఒకటి చెపుతారు. ఇంకో ఆయన యింకొకటి చెబుతాడు. ఏదీ కాకపోతే students దొరుకుతారు. ఎవరినో ఒకరిని పట్టుకొని ఏదో ఒకటి జరుపుతూ ఉండాలి. Struggle లేకపోతే కర్రకి పదునులేక మొద్దుబారిపోతుంది. మనుష్యులను పలకరించదు. నెల్లూరులో బియ్యం agitation ఉన్నదన్నారు. బహుశః అది Sub-judice కాదు అనుకుంటాను.

మిస్టర్ స్పీకర్ : సబ్-జుడీసే.

శ్రీ పి. తిమ్మారెడ్డి: కాని ఒక విషయంమాత్రం నువి చేగుజ్ఞాపకము. నెల్లూరు సంబావులు — వాటిని కావెరి దెల్లాచారు తింటారు. అవి మనకు అరగవు. ఆ దినం నెల్లూరు సంబావులు అక్కడ సేరు 0-11-6 అమ్ముతున్నప్పు. ఆ దినమే తెనాలినుండి వచ్చిన పాత బియ్యం రు. 0-9-0 లు, కొత్త బియ్యం 0-8-0 లు అమ్ముతున్నది. మామూలు జనం తినే సేరు 8, 9 అణాలు బియ్యమునకు సంబంధించిన agitation కాదిది. నెల్లూరు పాతబియ్యానికి సంబంధించిన agitation యిది. అంతకంటే పెచ్చుగా నేను దీనిని గురించి చెప్పదలచుకోలేదు.

పండిన పంటకు సరియైన ధర రైతుకు దొరికే ఏర్పాటు ప్రభుత్వ మేదైనా చేయవలయునని శ్రీ కాశిరెడ్డిగారు సూచించినారు ఈ సూచన ప్రభుత్వ లలోచనలో ఉన్నది. ఇంతకుముందు ఎగువసభనుండి కూడా ఈ సలహా వచ్చినది. దీనిని గురించి ప్రయత్నిస్తున్నాం. State Trading వస్తేనో, warehousing వలనినో లేక co-operative institutes పెచ్చు అయినకొద్దో ఈ సౌకర్యం సన్నకారు రైతుకు కలుగుతుంది. అదే ప్రభుత్వోద్దేశంకూడా. తరువాత వారే కేటాయించిన డబ్బు ఖర్చు కాలేదు అన్నారు. అది యిబ్బందిగానే వుంది. దానిని నేను ఎప్పుగొంటున్నాను. Land acquisition ఆలస్యము, తరువాత భూమి reclamation ఆలస్యం కొంత దీనికి కారణం. కాగా మనకు అవసరానికి తగినంతమంది technicians దొరకడం లేదు ఏదైనా ఒక station start చేయవలయునంటే---అందుకు technical people కావాలి. ఇదకూడా దీనికి ఒక కారణం. ఖర్చుమాత్రం చెట్టవలసినంత పెడుతున్నాం. Seed stores కు గాను buildings కడుతున్నాం. దానికి iron material కావలసివస్తున్నది. గోడలదాకా వచ్చి నిలిచిపోతున్నవి. ఆ విధముగా నిలిచిపోతే కూడా వెంటనే యిప్పుడు వాటిని పూర్తిచేయడానికి అవకాశమిందని మనవిచేస్తున్నాను. తరువాత బిల్డింగ్‌లు వున్నవి. ఇది foreign exchange కు సంబంధించినది. పీటికి కేటాయించిన డబ్బు ఖర్చుచెట్టలేకుండా పోయినాము. కాని అది ఆగిపోవడం కాదు. దానిని ఇరిగేషన్ డిపార్టుమెంటుకు యిచ్చి, ప్రాజెక్టులు, చెరువుల మరమ్మతులకు వినియోగించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారు మాట్లాడినారు, 'Forest లో లంచాలు పుచ్చుకుంటున్నారు' అన్నారాయన. దానిని గురించి చర్యలు తీసుకుంటున్నాము. Forest ను control చేసేపని కొంచెం కష్టంగా వున్నది. ఈ మధ్య చిన్న officers ను కూడ దూరప్రాంతాలకు transfer చేసేదానికి ప్రయత్నిస్తున్నాం. దీనికి సంబంధించి స్థానికంగా ఎటువంటి అవినీతులున్నా ఎవరు వ్రాసినాసరే ప్రభుత్వం శీఘ్రమైన చర్యలు తీసుకొనడానికి సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను.

తరువాత బెరూన్ ఏరియాస్‌లో వుండే కలప వాళ్ళు, వీళ్ళు పట్టుకు పోతున్నారు అన్నారు. ఆ విషయం ప్రభుత్వ నోటీసుకు వచ్చింది. శ్రీ కళా వెంకట్రావుగారు, నేను దానివిగురించి చర్చ చేసినాము. ఒక్కొక్కప్పుడు గ్రామానికి grazing land లేదనో, బెరూన్‌లాండు లేదనో, రిజర్వు ఫారెస్టు నుండి కొంత తీస్తూవుండడం వలన దానిలోవుండే కలప Forest Department కు సంబంధం లేకుండా పోయింది. రెవిన్యూ డిపార్టుమెంటుక్రింద అక్కడకు వెళ్ళి చెట్లను protect చేసుకొనడానికి అవసరమైన సిబ్బందికూడా

లేకపోయింది. చివరకు దాని విషయమై ఒక నిర్ణయమునకు వచ్చాము. దానిని త్వరలోనే ఆచరణలో పెడతామని మనవి చేస్తున్నాను.

పికారు చేసేవారికి తుపాకులున్నవి. రైతులకు తుపాకులు లేకుండా పోయినవి అని చెప్పారు. అయితే ఆంధ్రదేశంలో రైతులకు దండిగానే వున్నవి. తెలంగాణాలో లేవేమో నాకు తెలియదు. అందుకు కారణమేమిటో కూడా మీకు బాగా తెలుసు. ఒకవేళ రైతులకు తుపాకులు సప్లయిచేసినా అవి వారివద్ద సక్రమంగా వుంటాయా? అనే అనుమానం వుంది. (Interruption) కాదు. ఎప్పుడో సేకరించి దాచిపెట్టుకున్న తుపాకులు వారివద్ద యింకా వున్నాయి. అవి disclose చేసి ఎవరికైనా యివ్వమంటే యివ్వడానికి ప్రయత్నం చేస్తాం. రైతులు తమ పంటలను రక్షించుకొనడానికి తుపాకులు చాలా అవసరమైతే వారికి తప్పక అందచేయుటకు రెవిన్యూ మంత్రిగారితో మాట్లాడి ఏర్పాటు చేస్తాను. ఎందుకంటే—మిగతా రాజకీయాలు ఎట్లావున్నా రైతు పండిన పంటను రక్షించుకొనడానికి తగు సాధనోపాయాలు వుండాలనే విషయమితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

తరువాత శ్రీ రామస్వామి నాయుడుగారు వ్యవసాయపద్దుకు సంబంధించిన allotment చాలదు అన్నారు. సూతన పరిశోధనాఫలితాలు రైతులకు అందజేయాలి అన్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలో మన seed areas లో మటుకు semi-research stations ఏర్పరిచి శాస్త్రీయమైన వ్యవసాయ విధానం రైతుల బిడ్డలు, అందిరూ తెలుసుకొనడానికి ఏర్పాట్లు చేస్తామని మనవిచేస్తున్నాను

తరువాత వెటర్నరీ హాస్పిటల్సు ఎక్కువగా కావాలి అన్నారు. ఈమధ్య కాలములో చాలా వెటర్నరీ హాస్పిటల్సు పెట్టామని మనవి చేస్తున్నాను. కాని వెటర్నరీ డాక్టర్సు చాలమంది బ్లాకు సెక్షన్సుకు పోవలసివస్తున్నది. ఆ విషయమై నిన్ననే ఉద్యోగస్థులతో మాట్లాడినాను. తాలూకాలో యిద్దరు వెటర్నరీ డాక్టర్లు ఉన్నట్లయితే వారిలో ఒకరిని మరొక తాలూకాలో డాక్టరు లేనిచోటకు పంపించవలసిందిగా ప్లానింగు డిపార్టుమెంటుకు ఆదేశ మివ్వడం జరిగింది. వెంటనే అది అమలు జరుగుతుందని అనుకొంటున్నాను.

శ్రీ పి. ఎన్. అప్పారావుగారు ప్రశ్నలవర్షం కురిపించినారు ఎరువుల ధరలు ఎందుకు తగ్గించలేదు అన్నారు. కనీస ధరల స్థిరీకరణ ఎందుకు జరగలేదన్నారు. పన్నులు ఎందుకు పెంచుతున్నారు అన్నారు. రైతు కొనే వస్తువుల ధరలకు ఎందుకు తగ్గించకూడదన్నారు. ఈ ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పలేని పరిస్థితిలో వున్నాను నేను. కాని ఈ ప్రశ్నలకు జవాబు కావాలి. అయితే వీటికి జవాబు చెప్పవలసింది నే నొక్కడినే కాదు. ప్రతి ఒక్క సభ్యుడు

ఎవాబు చెప్పవలసిన అగత్యముంది. ప్రశ్నలు వేయడం సులభం. ప్రతి ఒక్కరు మూడ్రాబు మన్నింటినేపు ప్రశ్నలు విరిపిస్తారు. ప్రశ్నలకు జవాబు చెప్పడం మటుకు సులభమైన పని కాదు. దానికి చాలా సాధనసంపత్తి కావాలి. ఈ దినం నాగపూర్ తీర్మానం ప్రకారంగా Service Co-operatives ఎక్కువ పెట్టాలి అంటున్నాం. వాటికి అగత్యమైన పెట్టుబడి సంపాదించుకుని, సరియైన మనుషులను ఆ సంస్థలపైన నియోగించి, పనిచేసేటప్పుడే ఈ questions అన్నీ solve అవుతవని నా అభిప్రాయం.

పన్నులు incidence of taxation ఎటువెళ్ళుంది. ఏ వర్గంపైన ఏ పన్ను భారం ఎంత ఉన్నది? యింతవరకు లెక్కలు లేవు. ఎవరూ చూడడంలేదు. ఎవరిష్టం వచ్చినట్లు వారు పన్నులు వేస్తున్నారు. పేదవాడి పన్నును సోరు తెరవకుండా రైతు తెల్లిస్తున్నాడు. "ఇది మాకు బదులుగా ఉంది" అని చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే—చెప్పడానికి వారికి గొంతే లేదు. అందువలన ఏ వర్గంపైన incidence of taxation ఎంతవుందనేది నిరూపణ అయ్యేటట్లు యోగించవలసి ఉన్నది. పన్నులంగో మాడిరే ఎవరెవరు మీ వద్దనున్న బాధ్యతలు వారు మోయవలెను. ఎవరెవరు చేయవలసిన పట్టం వారు చేయవలెను. ఎ రైతులనైతే "మీరు పట్టపడి పండ్లన్ని పండించండి" అంటున్నామో ఆ రైతులు కూడా సంతోషంగా వుత్పత్తి చేయవలసి వున్నది. ఏడుస్తూ చేయకుండా సంతోషంగా అనిపిచ్చే యిచ్చే పూరగాయలు, ఎండ్లు, పిడికెడు గింజలు 'యిదిగో నా చేతిగట్టపుతో నీవు, నీ బిడ్డలు సుఖంగా బ్రతకండి' అని రైతు consumer కు యిచ్చేట్లు చేయవలసిన అవసరమున్నది అప్పారావుగారు చెప్పిన విషయాలు చాలా అవసరమైనట్టివి. కాని అవి కొంచెంకష్టముతో కూడినవికూడా. అవి మీరు, నేను, అందరం కలిసి చేయవలసిన పనులు.

Jute cess విషయం చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో ఒకేరకమైన cess వుండాలని అన్నారు. బహుశా orders issue అయినవి అనుకుంటాను. కాని జరిగిపోయిన దానినిగురించి ఏమి చెయ్యాలనే విషయంపైన యింకా ఏమీ నిర్ణయం తీసుకోలేదు. త్వరలో నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

హనుమంతరావుగారు గత పదకొండు సంవత్సరాలుగా కాంగ్రెసు నడిపిన కార్యక్రమాలు అసంతృప్తిగా వున్నవి అన్నారు. ఆయనకు నిన్నటి నుండో మొన్నటినుండో కాంగ్రెసుతో పరిచయంలేదు. ఆయన కాంగ్రెసువాది. కాంగ్రెసుకు సంబంధించిన మనిషి. ఏవైనా అసంతృప్తికరంగా వుంటే, అందుకు కారణాలు నాకంటే ఆయనకే బాగా తెలుసు. కాంగ్రెసు ప్రజలను, దేశాన్ని

దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను నడుపుతున్నది. అయితే అవి మీరు ఆశించినంతగా నడవలేదంటే దానికి మీరే జవాబు చెప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

తరువాత టర్కాపీ అప్పులు మొదలైనవి యివ్వడంలో పాజిటివ్ దృక్పథం అవలంబిస్తున్నారు అన్నారు. ఆమాట నాకు చాలా సొంపైని కలుగజేసినది నాకు తెలిసి అటువంటి వేమీ జరగడంలేదని గట్టిగాచెబుతున్నాను. ఇంకా ఎక్కడైనా అటువంటి పాజిటివ్ దృక్పథము అవలంబిస్తూవుంటే నేను చెప్పలేను. నాకు ఉద్యోగస్థులను గురించికూడా తెలియ జేయబడుతున్నది. కొంతమందికే యిస్తున్నారు అని నేను నమ్మలేకుండా వున్నాను. ఎక్కడైనా ఆ రకంగా జరుగుతూ వుంటే నా notice కు తెస్తే విచారణ చేస్తానని మనవిచేస్తున్నాను కాని యింతనిండు శాసనసభలో loans అన్నీ రాజకీయప్రయోజనాలకు యిస్తున్నారని చెప్పడం పొరబాటేమోనని అనుకుంటున్నాను.

తెలంగాణా లో forest maps లేవు అన్నారు. తయారు చేయవలసిన అగత్యముంది. చేయిస్తామని మనవిచేస్తున్నాను. బెరూన్స్ అన్నీ reserve forests లో చేర్చాలి అన్నారు. బెరూన్స్‌అన్నీ యీమధ్య నాలుగైదు ఏళ్ళలో ఏర్పాటు చేసినారు. అవసరమైతే అలాగే చేర్చుకోవచ్చును.

జనార్దనరెడ్డిగారు చాలా విషయాలుచెప్పారు. N. G. O. ల మాదిరిగా రైతులుకూడా strike చేస్తే ఏమవుతుంది అన్నారు. ఆ విషయం ఎల్లుకుంటేనే చాలా భయోత్పాతముగా వుంటుంది. నేను పోయిన సంవత్సరం ఒకసారి చెప్పాను. 1934 వ సంవత్సరములో అమెరికా దేశములోని రైతులు strike చేశారు. చిటగాంగలోని రైతాంగమంతా పితికినపాలను తమకు అవసరమైనంత వుంచుకుని మిగిలింది మళ్ళీ పశువులకే పోశారు. కూరగాయలను తాము తిననన్ని తిని, మిగతావి దిబ్బలోవేసి లొక్కారు గోధుమలు పశువుల తిండిక్రింద మార్చారు ఈవిధంగా నాలుగురోజులు జరిగింది. మనకు రామాయణంలోవుంది. వాయుదేవుడు స్తంభించి కూర్చుంటే ప్రపంచమంతా తలక్రిందులై పోయింది. సృష్టిఅంతా తలక్రిందులైపోయింది. ఆరకంగానే అవుతుంది రైతులు strike చేస్తే. మామూలు దేశంలోకాదు—అమెరికావంటి కాపిటలిస్టు దేశంలోనే రైతులు strike చేయవలసివచ్చింది. అప్పుడు రూజ్వెల్టు 'New Deal' అనే పద్ధతిని ప్రవేశపెట్టి రైతులకు, consumer కు సహాయం చేసినాడు. అలాంటివరిస్థితులు మనదేశంలో రావని నేనుమకొంటున్నాను.

ఇంతమంది రైతువర్గాలనుండి శాసనసభలకు, పార్లమెంటుకు సభ్యులు వచ్చి గ్రామవాసులయొక్క అభివృద్ధినే ఆదర్శముగా పెట్టుకుని కాంగ్రెసు సంస్థతో పనిచేస్తున్నప్పుడు రైతులు strike చేయవలసిన పరిస్థితి ఏర్పడదని నేను అనుకొంటున్నాను.

ఎంతలు విషయంలో [illegible] తీసుకోవాలి అని శ్రీ నాగిరెడ్డి గారు చెప్పారు. Equipment [illegible] 60% subsidy [illegible] ఇవ్వడానికి ఏర్పాటు చేశాము. రైతులు మేము పంటలను [illegible] చేస్తామంటే తగినటువంటి సహాయం చేయడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

[illegible] ఎంతమంది సభ్యులు సలహాలు విషయం చెప్పారు. దానివిషయంలో [illegible] మనం ఏమి చేయడానికి [illegible] లేదు. నిన్న, మొన్న, దీని గురించి రావి నారాయణరెడ్డిగారు, నాగిరెడ్డిగారు మాట్లాడారు. ఇటు ప్రక్కనుంచి నాగేశ్వర రావుగారు మాట్లాడారు. [illegible] ఎంతవరకు రాజుగారు ప్రతిపాదించడం చెబుతూనే వున్నారు. I. L. T. D [illegible] Tobacco Marketing [illegible] మనకు చెమలని సమస్యగా ఉన్నది. దీనినిగురించి ఢిల్లీప్రభుత్వం [illegible] చాలా తీవ్రంగా యోచన చేస్తున్నది. [illegible] State Trading Corporation పెట్టినారు. Low grades లో export చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారమార్గం వారికికూడా తెలియకుండా ఉన్నది. కనుక, రాబోయే కాలంలో ఎట్టిదంగా చేయాలో ఏదో ఇప్పుడు చెప్పలేను. నేను లేవు గుంటూరు వెడుతున్నాను, అక్కడి వ్యాపారస్థులను, రైతులను సంప్రదించబోతున్నాను. ఈ రెండేళ్ళనుంచి యీ విధంగానే జరుగుతున్నది. ధరలు పడిపోయాయని అక్కడి రైతులు ఆందోళన చేయడం. నేను సమయానికి అక్కడకు వెళ్ళడం, ఏదో కొంత సుముఖంగా ఉన్నట్లు కనబడడం జరుగుతున్నది. నేను యీసారి కూడా ప్రయత్నలోపం లేకుండా చేస్తానని మనవి చేస్తున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మగారు soil erosion గురించి, కాంటూర్ బండింగ్ గురించి చక్కగా చెప్పినారు. ఆమె forests తో సంబంధం ఎక్కువ కనుక అడవుల గురించి హెచ్చుగా చెప్పారు. ఆమె ఇచ్చిన సలహాలన్నింటినీ పాటిస్తానని చెబుతున్నాను. ఆమెకు advance information ఉండడంవల్ల ఎక్కువ విషయాలు చెప్పినారనుకొంటాను. అడవులలో పెప్పర్, జీడిపప్పు మొదలైనవన్నీ పెంచాలనికూడా ఆమె చెప్పినారు. మేము అందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఇతరదేశాలకు ఆఫీసర్సును పంపరు అని ఆమె అన్నారు. ఈమధ్య ఒక ఆఫీసరును training కోసం జపాను పంపినాము. ఆయన training అయివచ్చారు. నేను ఒక విషయమునుమాత్రం సంతోషంగా చెబుతున్నాను. I want to convert all our forests into gardens. అవి forests గా ఉండడమంటే వాళ్ళు ఇష్టంలేదు. వాటిని gardens గా మార్చుకొనే అవకాశం వచ్చింది.

ఇం, అఖరున మాట్లాడిన రామునాయ్డుగారు Hill Tribes గురించి చెప్పారు. Hill Tribes విషయం తలపెడితే ఎవ్వడికైనా జాలి, బాధకలుగుతుంది మానము భారతప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలుకలిసి Hill Tribes Corporation పెట్టి 60, 70 లక్షల రూపాయల ఖర్చుతో వారి బ్రతుకును బాగుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాని మనం అనుకున్నంత అభివృద్ధి త్వరత్వరగా రావడంలేదు. Pine apple gardens ప్రత్యేకం Hill Tribes కోసం పెంచడానికి ప్రయత్నం చేశాము. శివాజీరాపు అనే ఒక ఆఫీసరు 20,000 చొప్పు మొక్కలను పెంచి Hill Tribes కు distribute చేశారు. Hill Tribes నుంచి grazing fees వసూలు చేయకూడదు. వద్దు అని orders పంపించాము. కొండలమీద ఉండే ప్రజలు చలిమంట వేసుకోడానికి చెక్కుకొన్న పుల్లలమీద కూడ పన్నులు వేసి, వసూలు చేస్తున్నారని మా నోటీసుకు వచ్చింది. అట్లా చేయకూడదని చెప్పినాము. ఇక వారు ఇండ్లు వేసుకోడానికి కావలసిన కర్ర ఉచితంగా ఇవ్వడానికి ఏర్పాటు చేస్తున్నాము. రామునాయుడుగారు చెప్పినట్లు వారి నీటి సౌకర్యాలకోసం జల్లలు ఉంటాయి. కాలవలను అడ్డుకట్టి, diversion ఏర్పాటు చేసి సహాయపడవలసిన అవసరం ఉంటే—Forest Department ద్వారా గాని, Social Welfare Department ద్వారాగాని ప్రత్యేకంగా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. ఈ డిమాండుపై మాట్లాడిన సోదర సోదరీలను మీ ద్వారా అభినందిస్తున్నాను. వారి ఉపన్యాసాలలో పెద్ద విసురులు ఏమీలేవు. ఏమీ అనకుండాబోతే బాగుండదని ఒకరిద్దరు ఏదో అంటూ ఉంటారు. దానికి నేను బాధపడనక్కరలేదు గాని విమర్శలనుకూడా సలహాలుగానే ఎంచుకొని, యీ డిపార్టుమెంటును అభివృద్ధి చేయడానికి ఎంతవరకు వీలుంటే అంతవరకూ ప్రభుత్వం, ముఖ్యంగా యీ శాఖ కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను. ఈ శాఖ యింకా జయప్రదంగా పనిచేయాలంటే సభ్యులందరి సహకారం కావాలి. Sulphate distributionలో గాని, iron material distributionలోగాని seeds distributionలోగాని పొలాలకు సంబంధించిన disease ను control చేయడంలోగాని, వారికి అవసరమైన equipment చేకూర్చడంలోగాని గౌరవసభ్యుల సలహాలు మాకు ప్రత్యేకంగా అవసరం. అందువల్ల ఇతరత్రా కాకుండ యీ డిమాండును సభ్యులందరుకూడ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (వెంకటగిరి - జనరల్): అగ్రికల్చర్ డిపార్టుమెంటులో పనిచేసే కార్మికులకు 6 రూపాయలు ఎక్కువ చేస్తామని ఆర్థికమంత్రిగారు చెల్లడించారు.

మిస్టర్ స్పీకర్. ఐ ఆబ్జెక్ట్ టు మీ. మీరు కూర్చోండి. కార్మికుల సంగతి ఎప్పుడూ ఉండనే ఉన్నది.

(Sri D. Kondaiah Chowdary was seen standing.)

Mr. Speaker : I do not allow Mr Kondaiah Chowdari ! దయచేసి కూర్చోండి.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(కేం ఫిల్లా, బాప్టి స్థాయిలలో ఫారెస్టు సలహాసంఘాలు యేర్పరచ నందుకు నిరసన తెలియచేయుటకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Re. 1

(For not allowing poor persons to take fire-wood freely from forests.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Re. 1

(For not allowing the people to take wood for agricultural purposes from forests)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(For not supplying of wooden poles for postal department since 2 years which has resulted in stoppage of telephone and telegraph work in Jogipet.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Re. 1

(For not replying to the public applications by the Forest Department.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Re. 1

(For not stopping the hunting of birds by Tahsildar, Andole Tahasil.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Re. 1

(For not replying to my letters by the Forest Department since two years.)

To reduce the allotment of Rs. 1.08,36000 for, Forest Department by Rs. 100

(For not allowing the sheep for free grazing in forests.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(అప్పర్ గోదావరి డివిజన్‌లోని ఫారెస్టు డిపార్టుమెంటు ఎనులకు, ప్రభుత్వమిచ్చే రేట్లను సక్రమంగా ఇవ్వని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలసొమ్మును అపహరిస్తున్నప్పటికి ప్రభుత్వము సక్రమంగా రైతులకు అందునట్లు చేయక పోవుటనుగురించి)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(ఫారెస్టు డిపార్టుమెంటువారు కూపులు లైసులు కోయించుట, విత్తి వాలు ఎరించుట, ప్లాన్‌టేషన్ వగైరా పనులకుయిచ్చే తక్కువ రేట్లను చయితం ప్రజలకు ముట్టచెప్పక వెట్టిచాకిరి చేయించుటయేగాక, వ్యవసాయ పనుల తరుణంలో నిర్బంధముగా పనులు చేయించుచున్న ప్రభుత్వఉద్యోగుల అవినితిని, నిరంకుశ విధానాన్ని అరికట్టలేకపోయినందుకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(అప్పర్ గోదావరి డివిజన్‌లో క్రిందితరగతి ఉద్యోగులలో స్థానికులకు అవకాశము కల్పించక వెల్లడి ప్రాంతాలవారిని నియమిస్తూ స్థానికులను నిరుద్యోగులుగా చేస్తున్నందుకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(రిజర్వు అడవులను విపరీతంగా నరుకుట అరికట్టవలెనని)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(ఏళ్ళ నుండి సంపన్నరములనుండి సాగుచేసుకుంటున్న రైతులను భూముల నుండి వెళ్ళగొట్టుచున్నందులకు, సాగుకు లాయిలైన ఫారెస్టు బంజర్లను వేద ప్రజలకు పెంచుటకు చేయనందులకు, రాయితీలు చెందుట మొదలగు కొండ జాతులవారు అడివి ఫలసాయమును రహితంగా తెచ్చుకొని వీలించు అవకాశములు కల్పించనందులకు, గ్రామ అవసరాలదృష్ట్యా ఫారెస్టు పద్దులను చూప వలెనుకు.

ఫారెస్టు ప్రాంతాలలో కూలిలు నెత్తిమోపులద్వారా ఎండుపుల్లలు ఉచితంగా తెచ్చుకొని జీవించుటకు అవకాశం కల్పించనందులకు, లోగడ పంచాయతీ అనువుగా వున్నవాటిని లిక్కి పంచాయతీలకు అప్పగించనందులకు, ఏజెన్సీ ప్రాంతాలలో కొత్తగా అడివి సరిహద్దులను నిర్ణయించే ప్పుడు స్థానిక పంచాయతీలకు, ఎం ఎల్. ఏ. లను సంప్రదించనందులకు.

ఫారెస్టు డిపార్టుమెంటులోని అంచగొండితనమును నివ్వాలించనందులకు, ప్రాంతీయ శాసనసభ్యులతో ఫారెస్టు కమిటీలను ఏర్పాటు చేయనందులకు, వాగ్దానసాగర్ ప్రాజెక్టులోని మునిగిపోయే గ్రామ ప్రజలకు ఫారెస్టు బంజరులో పునరావాసం కల్పించనందుకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs 100

(కూపుల కంట్రాక్టరు వేలంపాడి పెక్కు కంట్రాక్టర్లకు యిచ్చేబదులు కోఆపరేటివ్ సొసైటీలకే ఆమని అప్పగించనందులకు)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(ఫారెస్టు సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించి తగు సలహా లిచ్చేందుకు రాష్ట్ర, కేంద్ర, జిల్లా, రేంజి కమిటీలను శాసనసభ్యులు అధికార అనధికార సభ్యులతో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం పూనుకొననందులకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(పశువుల పుల్లరి రేటును తగ్గించుటకు ప్రభుత్వం చొనుకొనునందులకు)

The motion was negatived.

Sri M. Nagi Reddy : Sir, I press for a divison.

The House divided.

Ayes : 39, Noes : 126

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(వాస్తవంగా చెట్లు లేకుండా ఉండి లక్షలలోమాత్రం అడవులుగా పరిగణించబడుతూన్న ఫారెస్టు ప్రాంతంలో నాంకు రాయ్యకైన భూమి అన్నింటిని భూమిలేని పరిసర్గాంమాల నిరుపేదలకు సాగుకు లోటులు వేయుటకు మంజూరు చేయుటకు చొనుకొనునందులకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(అడవి ప్రాంతంలోని కైటులు ఏమ వ్యవసాయ పనిముట్లకు ఆవశర మయ్యే కర్రను ఇచితంగా తెచ్చుకొనుటకు అవకాశం కల్పించనందులకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(Criticising the policy of the Government in allowing the forest contractors to tease the public on political grounds in Gajapathinagaram constituency.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

[1. To discuss about the general policy of the Government in regard to the administration of the Forest Department.

2. To discuss about the indiscriminate action of the Government in taking over the forest land situated

in Narayanapuram village of Eluru taluk and reclaimed and cultivated by the landless poor persons of M. Nagulapalli village of Eluru taluq (West Godavari District) while leaving similar land reclaimed by rich landed people of the same village.

3. To impress upon the Government about the necessity to encourage KUMU cultivation on Co-operative basis, if necessary, so as to create work to the thousands of landless agriculturists in rural areas.]

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(To discuss the failure of the Government to abolish the grazing fee that is being levied upon the cattle that graze in forest areas.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(పాగులాయకు నామమాత్రపు అడ్డులను మహాసూరాండి మినహాయించి భూమిలేని పేదప్రజలకు పాగుకు ఇవ్వ నిరాకరించుటనుగూరించి.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(సుపాసూరా సరిహద్దులు గ్రామకంఠములవరకు పెంచి గ్రామపశువులు నిలుచునే అవకాశాలు లేకుండాచేసి ప్రజలకు ఇబ్బంది కలిగించుచున్న విషయం గురించి.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(అడవినుండి ఎండుకట్టెలు నెత్తిమోపులతోతెచ్చి అమ్ముకొని జీవించే వృత్తిగలవారికి అవకాశం లేకుండాచేస్తున్న విషయమును చర్చించుటకు)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(రైతులు వ్యవసాయ అవసరపనిముట్లకొరకు అడవులనుండి ఉచితంగా కట్టె తెచ్చుకొనే అవకాశం లేకపోవడంను చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(అధికారపోషపత్తికి ఉపయోగపడే పచ్చిరొట్ట లడవులనుండి హైతులు ఉచితంగా తెచ్చుకునేందుకు అనేకఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నందున)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా కాక్రవాడు గ్రామానికి ఫారెస్టు హద్దులు ఎత్తివేయవలసినదిగా కోరుతూ ఆ గ్రామప్రజలు, శాసనసభ్యుడు శ్రీ ఎం నాగిరెడ్డి 28-10-57 తేదీగల నెం. 76-57 లెటరు ద్వారా ప్రభుత్వానికి తెలియపర్చుకున్నా యింతవరకు ఫారెస్టు సరిహద్దులు ఎత్తివేయనందులకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా మాదినపాడు ఫారెస్టులో లోగడ సాగుచేసుకున్న ఫారెస్టు బంజర్లను తిరిగి సాగుకివ్వవలసినదిగా కోరుతూ శ్రీయుతులు ఆచంటి వెంకటేశ్వర్లు వగైరాలు పంపుకున్న పిటీషన్లు, శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి 2-12-58 తేదీ నెం. 52-58 ను ద్వారానెలెటరును ప్రభుత్వానికి పంపుకున్నా యింతవరకు తగుచర్యలు తీసుకొననందులకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా భద్రుపాలెంఫారెస్టులో లోగడ చేసుకున్న ఫారెస్టు బంజర్లను తిరిగి సాగుకివ్వాలని కోరుతూ శ్రీ పుచ్చా అదెయ్యవగైరా వారులు పంపుకున్న పిటీషను, శాసనసభ్యుడు శ్రీఎం.నాగిరెడ్డి 5-12-58 తేదీతో నెం. 54-58 ద్వారాన లెటరు ప్రభుత్వానికి పంపుకున్నా ఇంతవరకు మంజూరు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా మాదినపాడు ఫారెస్టులోని నెం. 289 చాకలా భూములను లోగడ సాగుకు చేసిన బొమ్మిరెడ్డి రామయ్యకు తిరిగి సాగుకిచ్చుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు చాలూకా మాదినపాడు ఫారెస్టులో లోగడ పంచాయితీ ఫారెస్టువాచర్లుగా పనిచేస్తూ సాగుచేసిన పరాను ఆదాయాను వగైరాలకు వీరి ఫారెస్టు బంజర్లను సాగుకిచ్చుటకు ప్రభుత్వం పూనుకొనక నందులకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(To discuss the failure of Government to take up the afforestation works and development of existing forests by plantation works in Telangana area.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

(ఫారెస్టులలో, ఫారెస్టులకు ఉపయోగపడని భూములను వ్యవసాయము చేయుటకుగాను కేటాయించకపోవుటకుగాను, అటవీసంపద సరిగా ఉపయోగ పర్చుకొనక పోవుచున్నందులకు.)

The motion was negatived.

DEMAND No. XX—AGRICULTURE—Rs. 3,03,56,700

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 1,08,36,000 for Forest Department by Rs. 100

